14-11Pg1fB 1 GNT_14-11Pg1fB.qxd 13/Nov/25 10:51 PM Page 1

Companies driven by speed *Choose AP.*
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM


గుంటూరు

: fb.com/vaartha Digital

Companies driven by speed *Choose AP.*
ANDHRA PRADESH GOVERNMENT
WARMLY WELCOMES ALL GLOBAL DELEGATES
Summit of Ideas, Impact, and International Partnerships.
For Registration, Visit www.partnershipsummit.com
For Queries, Contact partnership.summit@cii.in

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

14-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 283 పేజీలు: 12 వెల: 6.50



14-11pg2exHMNWJQEPKT 2_14-11pg2exHMNWJQEPKT.qxd 14/Nov/25 12:36 AM Page 1






గురువారం విశాఖలో సిఐఐ సమ్మిట్‌కు భారీగా ఏర్పాట్లు చేసిన దృశ్యం

# విశాఖలో పెట్టుబడుల పండుగ నేడే

>> సందర్భంగా సుమంత్ సిన్హా కొనియాడారు. గూగుల్ డేటా సెంటర్ విశాఖకు వస్తున్న నేపధ్యంలో భాగంగా తలెత్తే విద్యుత్ డిమాండ్ తీర్చేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సుమంత్ వెల్లడించారు.

**ముందే ప్రకటించిన మంత్రి లోకేష్**

మంత్రి లోకేష్ బుధవారం ఎక్స్‌లో ప్రకటించినట్టుగానే ఇంధన రంగంలో గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన రెన్యూపవర్ సంస్థ తిరిగి కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెడుతోంది. రూ.60వేల కోట్ల విలువైన నాలుగు ఎంఓయులు కుదుర్చుకుంది. గతంలోనే రూ.22వేల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూపవర్ మొత్తంగా రూ.82000కోట్లు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టనుంది. ఒప్పందంలో భాగంగా 6గిగావాట్ల ఇంగాట్-వేఫర్ ప్లాంట్, 2గిగావాట్ల పంప్డ్ హైడ్రో ప్రాజెక్టు, 300కెటిపిఎ గ్రీన్ అమ్మోనియా సామర్థ్యం, 5గిగావాట్ల విండ్ సోలార్, బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ హైబ్రిడ్ ప్రాజెక్టుల ఏర్పాటు చేయనుంది. తాజా ఎంఓయుల ద్వారా 10వేలకు పైగా ఉద్యోగాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాష్ట్రంలోని యువతకు దక్కనున్నాయి. రెన్యూపవర్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో భారతదేశంలోనే అతిపెద్ద హైబ్రిడ్ రెన్యూవబుల్ ఎనర్జీ ప్రాజెక్టుల్లో ఒకటైన 2.8గిగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయడాన్ని నిర్వహించింది. ఇందులో 1.8గిగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్ ఉంది. అలాగే 2గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తుంది.

# మరో 32 ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర?

>> అవకాశంలో లభించింది. వీటిలో ఎకోస్పోర్ట్ వాహనం డిఎల్10 సికె 0458 రిజిస్ట్రేషన్‌తో ఉంది. హర్యానాలోనే ఈ కారుకూడా లభించింది. వీటిని పేలుడు సామగ్రి రవాణాకోసం వినియోగించాలని అంచనా. ఇప్పటికే డిజైర్‌ను రికవరీచేశారు. అలాగే కారులో ఉన్న అస్సాల్ట్ రైఫిల్; పేలుడు సామగ్రినికూడా స్వాధీనంచేసుకున్నారు. ఈ పేలుడులో ఇప్పటివరకూ 13 మందికిపైగా చనిపోయిన సంగతి తెలిసిందే. ఐ20కి ఉపయోగించిన కారును పేల్చేసారు. ఆత్మాహుతిదాడిగా ఉమర్ మహ్మద్ ఘాతుకమేనని ఆతడి డిఎన్ఎ శాంపిల్స్ సరిపోయినట్లు పోలీసులుతెలిపారు. బదార్పూర్ సరిహద్దునుంచి ఐ20 ఢిల్లీలోకి ప్రవేశించి కొన్ని గంటలపాటు చక్కర్లు కొట్టింది. లాల్‌కిలా పార్కింగ్‌ప్రాంతంలో పేల్చారని నిర్ధారించారు. అయితే ముందు దీపావళి రోజు అనుకున్నారు. కానీ కేలవు కావడంతో వాయిదావేసారు. మొత్తంగా మూడు వేల కిలోల పేలుడు సామగ్రితో వీరంతా కార్లను సిద్దంచేసుకున్నట్లు దర్యాప్తులో తేలింది. వీటన్నింటిని అల్‌ఫలా ఆసుపత్రిలోను, జమ్ము కాశ్మీర్ అనంతనాగ్‌లోని ప్రభుత్వ వైద్యకళాశాలలోని భద్రపరిచినట్లు నిందితులు అంగీకరించారు. ఈ ఉగ్రసెల్ మొత్తం పాకిస్తాన్‌కేంద్రంగా ఉన్న జైషే మహ్మద్ కనుసన్నల్లోనే నడుస్తోంది. మరో సంచలన విషయం ఏంటంటే ఈసారి ఉన్నత విద్యావంతులు ఉగ్రవాదులుగా మారారు. వీరంతా వృత్తినిపుణులు, వైద్యులుకావడం గమనార్హం. జమ్ముకాశ్మీర్‌లోని నౌగామ్‌లో జైష్ సంస్థను ప్రశంసిస్తూ పోస్టర్లు కూడా అతికించిన వాటితో వీరి ప్రమేయం ఉంది.

# సమ్మిట్‌కు అంతా రెడీ

>> రెండు రోజుల సిఐఐ సమ్మిట్లో భాగంగా 14వ తేది శుక్రవారం ఉ.8.30 గం.ల నుండి ఉ.10.30 గం.ల వరకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈకార్యక్రమంలో భారత ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ ముఖ్య అతిధిగా పాల్గొనుండగా రాష్ట్ర గవర్నర్ జస్టిస్ సయ్యద్ అబ్దుల్ నజీర్ గౌరవ అతిథిగా పాల్గొనున్నారు. అదే విధంగా కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలకోపన్యాసం చేయనున్నారు. ఇంకా ఈప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, భూపతిరాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్, టిజి భరత్, సిఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జి, పలువురు పరిశ్రమల ప్రతినిధులు, రాష్ట్ర మంత్రులు తదితరులు పాల్గొనున్నారు. అనంతరం 10.30 గం.ల నుండి 11.45 గం.ల వరకు ఓపెనింగ్ ప్లీనరీ కార్యక్రమం జరుగుతుంది. గౌరవ అతిధులుగా కేంద్ర మంత్రి పియుష్ గోయల్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొంటారు. అలాగే పలువురు పరిశ్రమల ప్రతినిధులు పాల్గొంటారు. అదే సమయంలో వివిధ కాన్ఫరెన్స్ హాల్లో వివిధ ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. సా.8 గం.ల వరకు జరగనున్నాయి. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా 15వతేది ఉదయం 9.30 గం.ల నుండి సాయంత్రం వరకూ వివిధ ప్లీనరీ హాల్లో పలు ప్లీనరీ సెషన్లు జరగనున్నాయి. అనంతరం సాయంత్రం 5 గం.ల నుండి 5.45.గంల వరకు ఈ రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు వేడుక ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ 5లో జరగనుంది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గౌరవ అతిథులుగా పాల్గొనున్నారు. అదే విధంగా సిఐఐ ఉపాధ్యక్షులు సుచిత్రా కె.యల్ల, సిఐఐ ఇంటర్నేషనల్ కౌన్సిల్ ఛైర్మన్ ఆర్.దినేష్ తదితరులు పాల్గొనున్నారు. అనంతరం సా.5.45 గం.లకు ఈరెండు రోజుల సదస్సు ముగియనుంది.

**పెట్టుబడుల భాగస్వామ్య సదస్సుకు విస్తృత ఏర్పాట్లు**

కాగా రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సుకు సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భారీ ఏర్పాట్లు చేయడం జరిగింది. ప్రధాన వేదికైన ఆంధ్రప్రదేశ్ పెవిలియన్‌లో సభావేదికతో పాటు ముఖ్య అతిథులు, ఇతర అతిథులు, మీడియా తదితరులు కూర్చుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేశారు. అలాగే మిగతా ప్లీనరీ హాల్స్ వద్ద కూడా తగిన ఏర్పాట్లు చేశారు. అదే విధంగా సభావేదికకు వెలుపల ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో వివిధ వాహనాల పార్కింగ్ కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. రెండు రోజుల సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా ఎపి బ్రాండ్ ఇమేజ్‌ను ప్రపంచానికి చాటి చెప్పే ప్రక్రియలో భాగంగా దేశ రాజధాని ఢిల్లీ సహా ముంబై, హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, విశాఖపట్నం, విజయవాడ నగరాల్లోని ప్రధాన కూడళ్లు, విమానాశ్రయాల్లో పలు హోర్డింగులు, డిజిటల్ డిస్‌ప్లే చేయడం జరిగింది. అలాగే రాష్ట్రంలోని ఇతర ముఖ్య నగరాలు, పట్టణాల్లో కూడా పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా విశాఖ నగరాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. నగరమంతా సిఐఐ సదస్సుకు సంబంధించి పెద్ద ఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేయడం జరిగింది. పారిశ్రామిక వేత్తలను ఆకట్టుకునే రీతిలో ఎపి బ్రాండింగ్ జరిగింది. అంతేగాక వివిధ ప్రసార మాధ్యమాలు ద్వారా సిఐఐ సమ్మిట్ పై విస్తృతమైన ప్రచారం చేయడం జరిగింది. సిఐఐ సమ్మిట్లో పెద్ద ఎత్తున అవగాహనా ఒప్పందాలు (ఎంఒయు).. విశాఖపట్నంలో జరుగుతున్న సిఐఐ సమ్మిట్లో వివిధ సంస్థలతో రాష్ట్ర ప్రభుత్వం పలు అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకోనుంది. ఇప్పటికే 13వ తేదీన పరిశ్రమల శాఖ 9 ఎంఒయులు, ఐఅండ్ఐ 3, ఆహారశుద్ధి శాఖ 4, ఇంధన శాఖ 6, సిఆర్డిఏ 8 ఎంఒయులు కుదుర్చుకోవడం జరిగింది.

# రైతును హతమార్చిన ఒంటరి ఏనుగు

**కుప్పం, నవంబరు13 ప్రభాతవార్త :** పంట పొలాల వద్ద నిద్రిస్తున్న ఓ రైతును ఒంటరి ఏనుగు హతమార్చిన సంఘటన చిత్తూరు జిల్లా కుప్పం మండలం కూర్మానిపల్లి పంచాయతీ మల్లకుంట ప్రాంతంలో చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి స్థానికులు తెలిపిన మేరకు వివరాలిలా..గ్రామానికి చెందిన కిట్టప్ప బుధవారం రాత్రి గ్రామ సమీప ంలో ఉన్న వ్యవసాయ పొలాల వద్దకు వెళ్లి అక్కడే నిద్రించాడు. అయితే తమిళనాడు నుంచి వచ్చిన ఓ ఒంటరి ఏనుగు పొలాల వద్ద నిద్రిస్తున్న కిట్టప్పపై ఒక్కసారిగా దాడి చేయడంతో కిట్టప్ప అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా మృతుడి కుటుంబానికి ప్రభుత్వం తరపున తక్షణ సాయంగా ఐదు లక్షల రూపాయల చెక్కును ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్, డిఎఫ్ఒ శ్రీనివాసులు, పలమనేరు సబ్ డిఎఫ్ఒ వేణుగోపాల్, కుప్పం ఎఫ్ఆర్వో జయశంకర్ అందజేశారు. మరోమారు ఇంకో ఐదు లక్షల సాయాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటామని ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల పేర్కొన్నారు. కాగా ఒంటరి ఏనుగు సరిహద్దు అటవీ ప్రాంతంలో తిష్ట వేసినట్లు గుర్తించామని ఎఫ్ఆర్వో జయశ ంకర్ తెలిపారు. ట్రాకర్లతో ఏనుగు జాడ కనుగొంటున్నామని శుక్రవారం డ్రోన్ సాయంతో అటవీ ప్రాంతాన్ని పరిశీలించి ఏనుగును తమిళనాడు అటవీ ప్రాంతంలో తరిమేలా చర్యలు చేపడతామని చెప్పారు.



గురువారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన ఈస్టర్న్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా

# ఉత్తమ టూరిజం కేంద్రంగా విశాఖ అభివృద్ధి

## నౌకాదళం వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లాతో సిఎం చంద్రబాబు

**విశాఖ, నవంబరు13,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఈస్టర్న్ నావల్ కమాండ్ కమాండింగ్ ఇన్ చీఫ్ వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా భేటీ అయ్యారు. విశాఖలో సిఐఐ పార్టనర్షిప్ సమ్మిట్‌లో పాల్గొనేందుకు వచ్చిన ముఖ్యమంత్రిని సంజయ్ భల్లా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నౌకాదళ కార్యకలాపాలపై వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా ముఖ్యమంత్రికి వివరించారు. రక్షణ వ్యవస్థలో కీలకమైన భారత నౌకాదళానికి సేవలు అందించే కంపెనీలు, స్టార్టప్‌లను రాష్ట్రానికి ఆహ్వానించే అంశంపై ఇరువురు మధ్య చర్చ జరిగింది. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా స్వదేశీ నౌకా నిర్మాణం, నౌకా సాంకేతికతకు తోడ్పాటును అందించేలా ప్రయత్నం చేస్తున్నట్లు సిఎం తెలిపారు. తూర్పు నావికా దళం నిర్వహించే ఫ్లీట్ రివ్యూలకు ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందనపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... విశాఖ అనేక అవకాశాలకు, ప్రతిష్టాత్మక సంస్థలకు కేంద్రం కాబోతుందని అన్నారు. విశాఖ భవిష్యత్ నగరంగా మారుతోందని.. దానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం, నావీ కలసి పనిచేయాలని అన్నారు. విశాఖ నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా కానుందని.. ఇదే సమయంలో విశాఖను అత్యుత్తమ టూరిజం సెంటర్‌గా కూడా తీర్చిదిద్దేలా ప్రణాళికలు అమలు చేస్తున్నామని సిఎం తెలిపారు. దీనికి తూర్పు నావికాదళం సహకారాన్ని అందించాలని సిఎం కోరారు. నావీ అంటే కేవలం ఫైటింగ్ ఫోర్స్ మాత్రమే కాదని... నావికాదళ విజ్ఞానాన్ని ప్రజలకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. నావీ మ్యూజియం వంటివి ఏర్పాటు చేయడం ద్వారా యువతకు రక్షణ రంగంపై అవగాహన కల్పించాలని చెప్పారు. ఎపిలో రక్షణ రంగంలో చేరేందుకు యువత చూపుతున్న ఆసక్తి ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నావీ చేపట్టే వివిధ ప్రాజెక్టులకు, కార్యకలాపాలకు అవసరమైన భూమిని ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని సిఎం చంద్రబాబు వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లాకు తెలిపారు.

# ఇటలీ రాయబారితో సిఎం చంద్రబాబు భేటీ

## ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ఏర్పాటుపై చర్చ

**విశాఖపట్నం, నవంబరు 13:** ఎపిలో ఇటాలియన్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ రాయబారి ఆంటోనియో ఎన్రికో బార్టోలీని కోరారు. విశాఖపట్నంలోని సిఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ దేశాల రాయబారులతో సీఎం చంద్రబాబు భేటీ అవుతున్నారు. ఈ భేటీల్లో భాగంగా గురువారం భారతదేశంలోని ఇటలీ రాయబారితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏయే రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయనే విషయాన్ని ముఖ్యమంత్రి బార్టోలీకి వివరించారు. కీలక రంగాలైన ఆటోమోటివ్, ఆటో విడిభాగాలు, యంత్రాల తయారీ, ఇంధన, ఫ్యాషన్, ఆహార శుద్ధి వంటి రంగాల్లో పెట్టుబడులపై ముఖ్యమంత్రిఇటలీ రాయబారి మధ్య చర్చలు జరిగాయి. ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ యంత్రాలు, పునరుత్పాదక విద్యుత్ రంగం, నౌకానిర్మాణ రంగాలలో భాగస్వాములు కావాలని ఇటాలియన్ కంపెనీలను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఏపీఇటలీ మధ్య దీర్ఘకాలిక వాణిజ్యం, పెట్టుబడి సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఇటాలియన్ ఇండస్ట్రియల్ క్లస్టర్ ను ఏర్పాటు చేసే అంశంపై సీఎం చంద్రబాబుఇటలీ రాయబారి బార్టోలీ మధ్య చర్చలు జరిగాయి.

# గ్లోబల్ కంపెనీల చూపు ఎపి వైపు

>> ప్రతినిధులు తొలిసారి విశాఖకు వచ్చాక వారితో వరుస చర్చలు జరిపి 13నెలల్లో రాష్ట్రానికి రప్పించాం, ఈనెలాఖరుకు గూగుల్ ఎఐ హబ్‌కు శంకుస్థాపన చేస్తాం. ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌ను కేవలం జూమ్‌కాల్‌తో రాష్ట్రానికి రప్పించాం. వారితో చర్చలు జరిపినపుడు 3 సమస్యలు చెప్పారు, ఎన్ ఎండిసి నుంచి స్లరీ పైప్ లైన్ కోరగా, ముఖ్యమంత్రి గారు వెంటనే ప్రధానితో మాట్లాడి ఆ సమస్యను పరిష్కరించాం. విశాఖకు మరికొన్ని ఐటి జెయింట్స్ రాబోతున్నాయి. టిసిఎస్, కాగ్నిజెంట్ త్వరలో విశాఖకు వస్తున్నాయి. మరికొందరు ఐటి జెయింట్స్ రాష్ట్రానికి రాబోతున్నారు. అభివృద్ధి వికేంద్రీకరణకు మేం కట్టుబడిఉన్నాం. క్లస్టరైజేషన్ ద్వారా రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కృషిచేస్తున్నాం. కర్నూలు, అనంతపురంలో రెన్యువబుల్ ఎనర్జీ, కడప,చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశంలో సిబిజి, కృష్ణా, గుంటూరులో రాజధానిని అభివృద్ధి చేస్తున్నాం. ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ త్వరలో అమరావతికి రాబోతోంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా పరిశ్రమను అభివృద్ధి చేస్తున్నాం. ఉత్తరాంధ్ర ఫార్మా హబ్, కెమికల్ హబ్, డేటా సిటీ, స్టీల్ సిటీగా అభివృద్ధి చెందుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 20 క్లస్టర్ల ద్వారా వర్టికల్, హారిజంటల్ విధానంలో అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నాం. మా మనసులో ఎల్లప్పుడూ విశాఖకు స్థానం. విశాఖపట్నం మా మనసుకు దగ్గరగానే ఉంటుంది. 2019లో రాష్ట్రవ్యాప్తంగా మాకు ఎదురుగాలి వీచినా విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు. గతఎన్నికల్లో నాకు 91వేలమెజారిటీ వచ్చినా సంతృప్తి లేదు. పల్లా శ్రీనివాసరావు మొదటిస్థానం, గంటా శ్రీనివాస రావు రెండోస్థానాన్ని కైవసం చేసుకున్నారు. రాష్ట్రంలో విశాఖ ఎంపి భరత్ అత్యధిక మెజారిటీతో గెలిచారు. విశాపట్నం భవిష్యత్తు నగరంగా అభివృద్ధి చెందబోతోంది. విశాఖపట్నం ఎకనమిక్ కారిడార్ 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతోంది. ప్రస్తుత ఎమ్మెల్యలలో 50శాతం మంది తొలిసారి గెలిచినవారు. మంత్రివర్గంలో 75శాతం మంత్రులు కొత్తవారు. అన్నిరంగాల్లో ఎపిని నెం.1గా చేయాలనే లక్ష్యంతో మేమంతా పనిచేస్తున్నాం. పారిశ్రామికవేత్తలు ఎపిలో పెట్టుబడులు పెట్టడానికి మూడు కారణాలు ఉన్నాయి. 1 స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, 2. నిరూపితమైన నాయకత్వం, చంద్రబాబుగారు గతంలో సైబరాబాద్ నిర్మించారు. ఇప్పుడు సైబరాబాద్ కంటే బెటర్ సిటీని నిర్మించబోతున్నారు. 3వది డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు ఎపిలోఉంది. నరేంద్రమోడీ ఆలోచనలకు అనుగుణంగా సంస్కరణల అమలులో ఎపి ముందువరసలోఉంది. 3లక్షలమందితో యోగాంధ్ర నిర్వహించి మోడీజీతో అభినందనలు పొందాం. నేడు నమోఅంటే నరేంద్రమోడీ కాదు... నాయుడు, మోడీ. భారత్‌కు ఇప్పుడు అత్యుత్తమనాయకత్వంఉంది. ఇండియా ప్రపంచంలో నెం.1 ఎకానమీగా అభివృద్ధి చెందుతుందనడంలో ఎటువంటి సందేహం లేదు.

**2026 జూన్ నాటికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభం**

విశాఖపట్నంలో ఎకోసిస్టమ్ అభివృద్ధి చెందుతుంది. ఐటి పరిశ్రమలో ఎన్నో మార్పులు వచ్చాయి. రాబోయే మూడేళ్లలో ఐటి సెక్టార్‌లో 5లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి. 15లక్షల ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలు పైప్ లైన్‌లో ఉన్నాయి. 2026 జూన్ నాటకి భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తయి... అంతర్జాతీయ కనెక్టివిటీతో ప్రారంభం కాబోతోంది. ఉత్తరాంధ్ర పెట్టుబడులకు గేట్ వేగా మారబోతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గత 16నెలల్లో 120 బిలియన్ డాలర్ల పెట్టుబడులు సాధించాం. ఇది గత పదేళ్లలో వచ్చిన పెట్టుబడుల కంటే అధికం. ఎపికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే మాలక్ష్యం. ఈరోజు మన ప్రభుత్వ ప్రయాణంలో ఐటి, ఎలక్ట్రా నిక్స్, కమ్యూనికేషన్స్ మంత్రిగా అత్యంత మధురమైన క్షణాలు ఆస్వాదిస్తున్నాను. విశాఖపట్నంలో పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఎంతో గర్వంగా, సంతృప్తిగా ఉంది ఇవి ఆంధ్రప్రదేశ్ డిజిటల్, ఆర్థిక మార్పును సూచిస్తున్నాయి. ఈ శంకుస్థాపన కార్యక్రమాల్లో పాల్గొన్న సైల్స్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, ఐ స్పేస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, టెక్ తమ్మిన, ఫీనోమ్ పీపుల్, కే రహేజా కార్ప్, వరల్డ్ ట్రేడ్ సెంటర్ (కపిల్ గ్రూప్) సంస్థల ప్రతినిధులు ఆంధ్రప్రదేశ్ మీద ఉంచిన విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ కలిపి రూ. 3,800 కోట్లకు పైగా పెట్టుబడి పెట్టనున్నాయి. వీటిద్వారా విశాఖపట్నంలో 30వేలకు పైగా ప్రత్యక్ష ఉద్యోగాలను లభిస్తాయి. ఈ సంస్థల ద్వారా మన యువతకు కొత్త అవకాశాలను కల్పించడమేగాక, ఐటి, ఎలక్ట్రానిక్స్ రంగ అభివృద్ధిలో వేగం పుంజుకుంటుంది. 20లక్షల ఉద్యోగాలు కేవలం సంఖ్య కాదుమన ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ఇది కేవలం సంఖ్య కాదు, మనం పూర్తిగా అంకితభావంతో, వేగంగా కొనసాగిస్తున్న లక్ష్యం. అందుకే నేను పరిశ్రమదారులకు ఒక మాట చెప్పాను. మీరు ఆంధ్రప్రదేశ్‌ను ఎంచుకున్న తర్వాత, అది మీ ప్రాజెక్ట్ కాదు, మన ప్రాజెక్ట్ అని. ప్రపంచ ప్రఖ్యాత ఐటి, ఎలక్ట్రానిక్స్, ఇన్నోవేషన్ పెట్టుబడుల కోసం ఆంధ్రప్రదేశ్ ను అత్యంత అనువైన ప్రాంతంగా తయారు చేయడానికి మేము అహర్నిశలు శ్రమిస్తున్నాం. ఈరోజు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా మార్చింది మన భాగస్వామ్య సంస్థల తత్వం. మేం భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాంప్రస్తుతం మనది సరికొత్త ఆంధ్రప్రదేశ్ - చురుకైన, అద్భుతమైన, వేగంగా ముందుకెళ్తున్న రాష్ట్రం. విశాఖపట్నాన్ని ఎఐ క్యాపిటల్, డేటా సెంటర్ క్యాపిటల్, ఐటి హబ్‌గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మేము కేవలం టెక్నాలజీ పార్కులు, ఆఫీస్ స్పేస్ నిర్మించడమే కాదు, భవిష్యత్తు నగరాన్ని నిర్మిస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దూరదృష్టి, క్రమశిక్షణ, టెక్నాలజీ ఆధారిత అభివృద్ధిపై ఆయనకున్న పట్టు మనందరికి ప్రేరణగా నిలుస్తున్నాయి. రేపు, ఎల్లుండి విశాఖపట్నంలో 30వ సిఐఐ పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ జరగబోతోంది. ఇది ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులు, ఇన్నోవేటర్లు పాల్గొనే అంతర్జాతీయ వేదిక. మాపై నమ్మకంతో వచ్చిన ప్రతి కంపెనీకి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ పై విశ్వాసంతో ఈ చారిత్రాత్మక మార్పులో భాగస్వాములు అవుతున్న ప్రతిఒక్కరికీ పేరుపేరునా అభినందనలు. మనం కలిసికట్టుగా అవకాశాలు, ఆవిష్కరణలు, లక్షలాది యువతకి నమ్మకాన్ని కల్పిస్తున్నాం.ఇది ఇంతటితో ఆగకుండా దినదిన ప్రవర్ధమానమై మరింత ముందుకు సాగాలి. మనందరం కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని వేగవంతమైన, విజ్ఞానవంతమైన, బలమైన శక్తిగా తయారు చేద్దామని మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఎంపి ముతుకుమిల్లి శ్రీభరత్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, లోకం మాధవి, ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్, సిఐఐ ఎపి ఛైర్మన్ మురళీకృష్ణ, ఎపి ఐటి అసోసియేషన్ అధ్యక్షుడు కొసరాజు శ్రీధర్, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

14-11-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరదృతువు, కృష్ణపక్షం
దశమి రా.12.52
పూర్వఫల్గుణి రా.9.23, విశాఖ కార్తె
వర్జ్యం : తె.5.15-7.00
దు.ఉ.8.28-9.14, 2) మ.12.16-1.01
శుభసమయం : ఉ.6.30-7.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** మీ వ్యూహాలు ఫలిస్తాయి. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు. ముఖ్య మైన వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

**వృషభం:** చిన్ననాటి మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. టెంపరరీగా ఉన్న ఉద్యోగం పర్మినెంట్ అవుతుంది.

**మిథునం:** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు ఉంటాయి. వివాదాలకు దూరంగా వుండండి. బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

**కర్కాటకం :** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. వ్యాపారాలు లాభిస్తాయి. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది.

**సింహం:** బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ప్రముఖుల నుండి వచ్చిన ఆహ్వానం ఆశ్చర్యపరుస్తుంది.

**కన్య :** ప్రయాణాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యము పట్ల మెలుకువ అవసరం. దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**తుల:** కుటుంబ సమస్యలు తీరి ఊరట కలిగిస్తాయి. క్రయవిక్రయాలలో ప్రోత్సాహం. జీవిత భాగస్వామితో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:** చిన్ననాటి మిత్రులతో భవిష్య ప్రణాళికల గురించి చర్చిస్తారు. సంతానం, విద్యా,ఉద్యోగావకాశాలు పొందుతారు.

**ధనుస్సు:** బంగారు ఆభరణాల భద్రత పట్ల అప్రమత్తత కలిగి ఉండండి. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండటం మంచిది.

**మకరం:** సెంటిమెంట్ వస్తువుల భద్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచడం చెప్పదగినది. సంతానం నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కుంభం:** ఆర్థిక స్థితిగతులలో చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఉండవు. ఉద్యోగులకు ఎదురైన చికాకులు కొంతవరకు తొలుగుతాయి.

**మీనం :** విలువైన పత్రములు, డాక్యుమెంట్స్ విషయములు జాగ్రత్తలు పాటించండి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# కమిటీయే కీలకం

>> గిన ప్రశ్నలకు మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డి విచారణలో తెలిపినట్లు తెలుస్తోంది. తన పాలనలో శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని మరింతగా చాటిచెప్పడానికి అన్ని నిర్ణయాలు బాధ్యతాయుతంగా తీసుకున్నామని, అన్ని రికార్డులు చట్టబద్ధమేనని,అవన్నీ భద్రంగానే ఉంటాయని ధర్మారెడ్డి వెల్లడించినట్లు తెలిసింది. టెండర్ నియమాల్లో అన్నీ నియమాలను పాటించానని తెలిపారు. అయితే కల్తీనెయ్యి కేసులో ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న గత ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి సిట్ ఎదుట హాజరై నోరువిప్పితే ఎలాంటి పరిణామాలు జరగబోతాయో అనేది కూడా ప్రస్తుతం ఉత్కంఠగా మారింది. కల్తీనెయ్యి విషయంలో 2020-24వరకు ఏం జరిగిందనేది మాజీ ఇఒ సమగ్రంగా ఆధారాలతో సిట్‌కు వాంగ్మూలం ఇచ్చారనేదిసమాచారం. అప్పటి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఒత్తిడి,ప్రోద్బలం వల్లే ఇవన్నీ జరిగినట్లు సిట్‌ముందు వెల్లడించడం హాట్‌టాఫిక్‌గా మారింది. ఇంకా అవసరమైన సమాచారం కూడా అందించినట్లు తెలుస్తోంది. టిటిడికి కల్తీనెయ్యి సరఫరా బాగోతం పూర్తిగా తేల్చేపనిలో సిట్ వేగవంతమైన విచారణ చేస్తున్నారు. అదేగాక ఇదేకేసులో కల్తీనెయ్యి సరఫరాలో కీలక నిందితుడు, బోలే బాబాడెయిరీ మేనేజర్ కరీముల్ల కోసం సిట్ బృందాలు వేట మొదలుపెట్టారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా శ్రీకాళహస్తి, చెన్నైలో సిట్ అధికారులుదర్యాప్తు వేగంగా చేస్తున్నారు. ఈ కేసులో అపూర్వచావడ అల్లుడు ఏ5గా ఉన్నాడు. తిరుమల లడ్డూప్రసాదాల తయారీకి సరఫరా అయిన, వినియోగించిన కల్తీనెయ్యి కుట్రలో కీలకం ఎవరనేది ఇప్పుడు సిట్ అధికారుల విచారణలో వెల్లడికావాల్సిన సమాచారం. ఇదిలా ఉండగా టిటిడిలో జరిగిన తప్పిదాలు, అక్రమాలపై ఓ వైపు సిబిఐ సిట్ అధికారులు మరోవైపు సిఐడి అధికారులు పలుకోణాల్లో రాజకీయాలకతీతంగా దర్యాప్తు చేస్తున్న ఈ సమయంలో రాజకీయ హడావిడి తిరుపతిలోనేగాక రాష్ట్రరాజధానిలో కూడా ఎక్కువైందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బుధవారం తిరుపతిలో టిడిని నేతలు విచారణ కార్యాలయాల వద్దకు వెళ్ళి పలువురి పేర్లను సూచిస్తూ వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేయడం ఎంతవరకు సమంజసమనేది విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**చిన్న అప్పన్న బెయిల్ పిటిషన్ వాయిదా:**

కల్తీనెయ్యి సరఫరా కేసులో అత్యంత కీలకమైన సూత్రదారిలో భాగస్వామిగా సిట్ గుర్తించిన మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఎ చిన్నఅప్పన్న బెయిల్ పిటిషన్ ఈనెల 17వతేదీకి వాయిదా పడింది. నెల్లూరు ఏసిబి కోర్టులో విచారణ చేపట్టిన న్యాయమూర్తి ఎదుట అసిస్టెంట్‌పబ్లిక్ ప్రాసిక్యూటర్ జయశేఖర్ వాదనలు వినిపించారు. నిందితుడికి బెయిల్‌ఇస్తే సాక్ష్యాలు తారుమారయ్యే అవకాశం ఉందన్నారు. చిన్నఅప్పన్నను తమ కస్టడీకి ఇవ్వాలని సిబిఐ అధికారులు కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. అయితే 17వతేదీకి వాయిదా వేయడంతో కస్టడీకి ఇస్తారా లేక బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం వెలువడిస్తారా అనేది చూడాల్సిందే.

# కన్ను పడితే ఖబడ్దార్

>> ఆక్రమణ విషయాన్ని వెల్లడిస్తామన్నారు.

ఈనెల 9న ముసలిమడుగు కుంకీ ఏనుగుల శిక్షణ శిబిరాన్ని సందర్శించిన అనంతరం హెలికాప్టర్ ద్వారా మంగళంపేట అటవీ ఆక్రమణలను పవన్ పరిశీలించారు. ఈ క్రమంలో అటవీ భూములు, ఆస్తుల పరిరక్షణ అంశంపై ఆ శాఖ ఉన్నతాధికారులతో తాజాగా సమీక్షి ంచారు. అటవీ భూముల్లో భారీ భవంతులు, ఎస్టేట్స్ నిర్మించినవాళ్లు ఎంతటి వారినైనా ఉపేక్షి ంచకుండా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. అటవీ భూములను రక్షి ంచి రాబోయే తరాలకు అందజేసేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఎవరికీ భయపడాల్సిన పని లేదని మనో ధైర్యంతో ముందుకు వెళ్దామని భరోసా ఇచ్చారు. మంగళంపేట అటవీ భూముల అంశాన్ని అధికారులకు పవన్ వివరించారు. అటవీ చట్టం ప్రకారం ప్రిలిమినరీ అఫెన్స్ రిపోర్ట్ పీఓఆర్, ఛార్జ్ షీట్ దాఖలు చేశామని తెలిపారు. ఆక్రమణలు తొలగించి స్వాధీనం చేసుకున్నామని కోర్టుకు కేసుల వివరాలు అందచేశామన్నారు. పీఓఆర్, విజిలెన్స్ నివేదిక వివరాలపై చర్చించిన పవన్ అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలు వెబ్ సైట్‌లో పెట్టాలని ఆదేశించారు. ఎవరి ఆక్రమణలో ఎంత అటవీ ఆస్తి ఉంది? వారిపై నమోదైన కేసుల వివరాలు, ప్రస్తుతం సదరు కేసులు ఏ స్థితిలో ఉన్నాయి. వంటి వివరాలు ప్రజలకి తెలియాలని అభిప్రాయపడ్డారు.

అటవీ భూముల పరిరక్షణకు ఉద్దేశించిన చట్టం కఠినంగా ఉందని ఆ ప్రకారం ముందుకు వెళ్లాల్సిన బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ స్పష్టం చేశారు. చట్టం అమలు చేయనందునే మంగళంపేటలో భూములు ఆక్రమణకు గురయ్యాయని వ్యాఖ్యానించారు. సర్వే నంబరు 295, 296లో ఉన్న అసలు భూమి విస్తీర్ణం ఎం? అది కాలానుగుణంగా ఎలా పెరిగిందో విచారణ చేయాలన్నారు. సర్వే నంబర్లను సబ్ డివిజన్ చేసి అటవీ భూములను ఓ ప్రణాళిక ప్రకారం కలిపేసుకున్నట్లు నివేదిక ఉందన్నారు.

వెబ్ ల్యాండ్ మార్పులు ఎలా జరిగాయి ఎవరి ప్రమేయం ఉందనే అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. భూమి రిజిస్ట్రేషన్ రికార్డుల ప్రకారం 45.80 ఎకరాలు వాళ్ల అధీనంలో ఉంటే వెబ్ ల్యాండ్ లోకి వచ్చేసరికి ఆ భూమి 77.54 ఎకరాలుగా చూపారన్నారు. ఒకేసారి ఎందుకు ఇంత పెరిగిందన్నది పరిశీలించాలన్నారు. పెద్దిరెడ్డి కుటుంబానికి అడవి మధ్యలో వారసత్వ భూమి ఎలా వచ్చిందని ఈ భూమి ఎప్పుడు చేతులు మారిందనేది తెలుసుకుని నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

పెద్దిరెడ్డితో పాటు ఆయన కుమారుడు మిథున్ రెడ్డి 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అటవీ భూముల గురించి వారి అఫిడవిట్ లో తప్పుడు సమాచారం అందించారనే అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. న్యాయ నిపుణుల సలహాతో ముందుకెళ్లాలని ఆదేశించారు. పెద్దిరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులపై విచారణ జరిపిన విజిలెన్స్ కమిటీ రిపోర్టులో భూ ఆక్రమణల వివరాలు పొందుపరిచిందని తెలిపారు. ఈ నివేదిక ప్రాతిపదికగా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రకృతి వనరులను దోపిడీ చేసేవారు, ఆక్రమించుకునే వారిపై రాజకీయాలకు అతీతంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**ఏనుగుల సంచారంపై ముందస్తు హెచ్చరికలు మరింత పెంచాలి**

అటవీ ప్రాంతాలను ఆనుకొని ఉన్న గ్రామాలలోకి ఏనుగులు ప్రవేశించే పరిస్థితులు ఉత్పన్నమయ్యే అవకాశాలు ఉన్నప్పుడు ముందస్తు హెచ్చరికలు చేసే ప్రక్రియను మరింత పెంచాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. కుప్పం మండలంలోని వెంకటేశ్వరపురం గ్రామంలో కిట్టయ్య అనే వ్యక్తి ఏనుగు దాడిలో మరణించిన ఘటన ఉప ముఖ్యమంత్రివర్యుల దృష్టికి వచ్చింది. పి.సి.సి.ఎఫ్., సంబంధిత అధికారులతో గురువారం ఉదయం ఈ ఘటనపై చర్చించారు. కిట్టయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఆ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయాన్ని సత్వరమే అందించాలని స్పష్టం చేశారు.

తమిళనాడు అటవీ ప్రాంతం వైపు నుంచి వచ్చిన ఏనుగు మూలంగా ఈ ఘటన చోటు చేసుకొందని, అక్కడ కూడా సదరు ఏనుగు మూలంగా మరణాలు సంభవించాయని అటవీ శాఖ అధికారులు వివరించారు. మన రాష్ట్ర అటవీ ప్రాంతంలోకి వస్తోందని ట్రాక్ చేసిన వెంటనే సమీప గ్రామాల వారికి ముందుగానే తెలియచేశామన్నారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ ముందస్తు హెచ్చరికలను మరింత విస్తృతం చేయండి. గ్రామాలవారీగానూ, రైతులతోనూ సోషల్ మీడియా గ్రూప్స్ ఏర్పాటు చేసి వాటికి టెక్స్ట్ మెసేజిలతోపాటు, వాయిస్ మెసేజిలు కూడా పంపిస్తే సమాచారం తొందరగా చేరుతుంది అన్నారు.

# జీవిత ఖైదీ గుండెపోటుతో మృతి

>> దుత్తల నరసింహారెడ్డి హత్య గావించబడ్డారు అహత్యకేసులు చిన్నసుంకిరెడ్డి ముద్దాయి కావడముతో 18.10.2021లో ముద్దాయిలకు జీవిత ఖైదీ విధిస్తు కోర్టు తీర్పు చెప్పింది. ఈయనతో పాటు అరికట్ల సురేంద్రరెడ్డి, సురేష్‌రెడ్డి బాలస్వామి మాదిగ సుబ్మరాయుడుకు శిక్షపడగా కడప సెంట్రల్‌జైలుకు తరలించారు. అక్కడ శిక్ష పొందుతూ గురువారము ఉదయం చిన్నసుంకిరెడ్డి గుండె పోటుతో మృతి చెందారు. భీమునిపాడు గ్రామానికి చెందిన అరికట్ల చిన్న సుంకిరెడ్డి గుండె పోటుతో మృతి చెందడముతో రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి ప్రగాడ సంతాపం ప్రకటించారు. వీరి కుటుంబ సభ్యులకు ఎప్పటిలాగే తాను అండగా ఉంటానని చెప్పారు.

సాహితీ వారంలోను సరికొత్త వెలుగు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 283 పేజీలు: 12 వెల: 6.50

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

# విశాఖలో పెట్టుబడుల పండుగ నేడే



## బీహార్ కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

నేటి ఉదయం 8 గం. నుంచి ఓట్ల లెక్కింపు ఆరంభం

జూబ్లీహిల్స్ సహా 8 ఉప ఎన్నికల ఫలితాలూ నేడే

9లో

## మొంథా తుఫాన్‌తో ఆస్పత్రులకు రూ. 13 కోట్లు నష్టం


ఉండవల్లి వరద పంపింగ్ స్టేషన్-2కు రూ. 595 కోట్లు మంజూరు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మొంథా తుఫాను ప్రభావంతో 40 ప్రభుత్వ ఆస్పత్రుల భవనాలు, పైకప్పులు, ప్రహరీలు దెబ్బతిన్నాయని, వీటి తక్షణ మరమ్మత్తులకు రూ.13.13 కోట్లు అవసరమని వైద్యారోగ్య శాఖ తాత్కాలిక ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపింది. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 14 ఆస్పత్రి భవనాల మరమ్మత్తులకు రూ.9.54 కోట్లు,విశాఖలో 13 భవనాలకు రూ.1.64 కోట్లు,చిత్తూరు జిల్లాలో ఆరు భవనాలకు రూ.88.25 లక్షలు,విజయనగరం జిల్లాలో మూడు భవనాలకు రూ.77 లక్షలు అవసరమని అధికారులు పేర్కొన్నారు.ఇక ఉండవల్లి వరద పంపింగ్ స్టేషన్-2(8,400 క్యూసెక్కుల సామర్థ్యం)నిర్మాణానికి కూ.595.01 కోట్లు విడుదల చేసేందుకు ప్రభుత్వం పరిపాలనా అనుమతులనిచ్చింది. ప్యాకేజీ 50 కింద సర్వే విచారణ రూపకల్పన, నిర్మాణం, పరీక్షకు గాను ఈ మొత్తాన్ని వినియోగించ నుంది. 15 ఏళ్ళపాటు నిర్వహణ,ఇతర కార్యకలాపాలు చేపట్టేలా టెండర్లు ఆహ్వానించేందుకు అనుమతించింది. ఈ నిధులు ప్రపంచ బ్యా ంకు,ఏడీబీ సహకారంతో సీఆర్‌డీఏకు సమకూరుతాయని ప్రభుత్వం తెలిపింది.

## జోగి రమేష్‌కు 25 దాకా రిమాండ్ పొడిగింపు

**విజయవాడ, నవంబరు 13, ప్రభాతవార్త ప్రతినిధి:** నకిలీ మద్యం తయారీ, సరఫరా విషయంలో నమోదైన కేసులో మాజీమంత్రి జోగి రమేష్ రిమాండ్‌ను ఈ నెల 25 వరకూ పొడిగించారు. ఆయనతో పాటు ఈ కేసులో మరోనిందితుడైన అద్దేపల్లి జనార్దన్ రావుకు కూడా ఈ నిబంధన వర్తిస్తుందని ఎక్సైజ్ కోర్టు తెలిపింది. ఈ మేరకు గురువారం వర్చువల్‌గా న్యాయమూర్తి ఎదుట వీరిరువురినీ అధికారులు హాజరుపరిచారు. అయితే పోలీస్ కస్టడీ పిటిషన్ల విచారణను మాత్రం ఈనెల 17కి వాయిదా వేస్తున్నట్టు ఎక్సైజ్ న్యాయస్థానం స్పష్టం చేసింది. ఈ కేసులో నిందితుల బెయిల్ పిటిషన్లను కూడా ఈ నెల 20కి వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. లిక్కర్ స్కామ్‌లో నిందితులు చెవిరెడ్డి, వెంకటేశ్ నాయుడుల బెయిల్ పిటిషన్ మీద ఎసిబి కోర్టులో విచారణ జరిగింది. అయితే.. ఈకేసుపై ఈనెల 17న మరోసారి విచారణ చేపట్టనున్నట్టు న్యాయ స్థానం తీర్పు వెలువరించింది.

## కడప సెంట్రల్ జైల్లో జీవిత ఖైదీ గుండెపోటుతో మృతి



చిన్నసుంకిరెడ్డి(ఫైలు)

**కోవెలకుంట్ల, నవంబరు 13,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా కోవెలకుంట్ల మండలం భీమునిపాడు గ్రామానికి చెందిన మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, కడప సెంట్రల్ జైలులోజీవిత ఖైదిగా శిక్ష అనుభవిస్తున్న అరికట్ల చిన్నసుంకిరెడ్డి(70) గుండెపోటుతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. కుర్చిలో కూర్చొనే మృతి చెందాడని జైలు వర్గాలు అంటున్నాయి. అయితే ఈయనను వెంటనే నిమ్సుకు తీసుకునివెళ్లగా అక్కడ మృతి చెందాడని ఆసుపత్రి వర్గాలు ధృవీకరించాయి. అయిన దుత్త నరసింహారెడ్డి హత్య కేసులో ముద్దాయి10.5.2013వ తేదిరేవనూరు పోలీసు స్టేషన్ పరిదిలో కలుగొట్ల వద్ద >>2

## రూ. 82 వేల కోట్లతో రాష్ట్రంలో రెన్యూ పవర్ ప్రాజెక్టులు



గురువారం విశాఖలో రెన్యూ పవర్ సంస్థ ప్రతినిధులతో ఒప్పందం కుదుర్చుకున్న సిఎం చంద్రబాబు, చిత్రంలో మంత్రి లోకేష్ ఉన్నారు

సంస్థ చైర్మన్ సుమంత్ సిన్హాతో సిఎం చంద్రబాబు భేటీ

మంత్రి లోకేష్ సమక్షంలో ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాలు

**విశాఖపట్నం, నవంబరు 13,ప్రభాతవార్త :** గత ప్రభుత్వంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయిన పరిశ్రమలు భారీ పెట్టుబడులతో తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయి. విశాఖలో 14,15తేదీల్లో జరిగే 30వ సిఐఐ పార్టనర్‌షిఫ్ సమ్మిట్ సమావేశాలకు ముందుగానే రాష్ట్ర ప్రభుత్వంతో ఎంఒయులు కుదుర్చుకున్నాయి. పునరుత్పాదక విద్యుత్ రంగంలో దేశంలోనే ప్రముఖ సంస్థ రెన్యూపవర్ రాష్ట్రంలో రూ.82,000 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచి ్చంది. ఈ మేరకు విశాఖలో సిఎం చంద్రబాబు,మంత్రి నారా లోకేష్ సమక్షంలో రెన్యూపవర్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.గురువారం రెన్యూ పవర్ చైర్మన్, సిఇఒ సుమంత్ సినా ్హతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు. పునరుత్పాదక ఇంధన రంగంలో ఎపి ముందుంజలో ఉందని,పర్యావరణ పరిరక్షణతోపాటు వినియోగదారులకు విద్యుత్‌ను తక్కువ ధరకు అందించడమే తమ లక్ష్యమని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడుల విషయంలో అత్యుత్తమ విధానాలు అనుసరి స్తోందని, వేగవంతమైన అనుమతులు ఇస్తూ ప్రోత్సహిస్తుందని ఈ >>2



సిఐఐ సమ్మిట్‌కు ఏర్పాట్లు పూర్తయిన దృశ్యం

## సమ్మిట్‌కు అంతా రెడీ

ప్రారంభించనున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

హాజరుకానున్న సిఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని, పలువురు రాష్ట్ర మంత్రులు

30వ సిఐఐ పార్టనర్‌షిప్ సమ్మిట్‌కు విస్తృత ఏర్పాట్లు

**విశాఖపట్నం, నవంబరు 13 ప్రభాతవార్త:** విశాఖ పట్నంలో ఈనెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు జరుగనున్న 30వ సిఐఐ(భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సు2025 నిర్వహణకు విస్తృతమైన ఏర్పాట్లు పూర్తయ్యాయి. రెండు రోజుల పాటు జరిగే ఈసదస్సుకు ఆంధ్రప్రదేశ్ పెవీలియన్ ప్లీనరీ హాల్ ప్రధాన వేదికగాఉండగా దానికి అనుబంధంగా వివిధ హాళ్లను ఏర్పాటు చేశారు. అక్కడ వివిధ ప్లినరీ సెషన్లు జరగనున్నాయి. >>2



గురువారం విశాఖలో పలు కంపెనీలకు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేష్

## 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్'వల్లే గ్లోబల్ కంపెనీల చూపు ఎపి వైపు

ఈ నెలాఖరుకే విశాఖలో ఎఐ హబ్‌కు శంకుస్థాపన

30 వేల ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు భూమి పూజ చేసిన మంత్రి లోకేష్

**విశాఖపట్నం, నవంబరు 13, ప్రభాతవార్త:** కేవలం ఈజ్ ఆఫ్ డూయింగ్ మాత్రమేగాక, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తుండటం వల్లే గ్లోబల్ సంస్థలన్నీ ఎపి వైపు చూస్తున్నాయి. ఈ నమ్మకంతోనే ప్రపంచంలో ప్రముఖ సంస్థలను ఆంధ్రప్రదేశ్ ఆకర్షించ గలిగిందని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖలో సుమారు 30వేల ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించే 5 సంస్థలకు మంత్రి లోకేష్ గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా యండాడలో ఏర్పాటుచేసిన సభలో లోకేష్ మాట్లాడుతూ... గూగుల్ తమ యుఎస్‌డి 15 బిలియన్ పెట్టుబడిని ప్రకటించడం, ఆర్సెలర్ మిట్టల్ రూ. 1.35లక్షల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ముందుకురావడం మా పాలన పారదర్శకత, విశ్వాసానికి అద్దం పడుతోంది. గూగుల్ >>2

## మరో 32 ప్రాంతాల్లో పేలుళ్లకు కుట్ర?

బాబ్రి మసీదు కూల్చివేత రోజు డిసెంబరు 6న ఆరు రాష్ట్రాల్లో ఏకకాలంలో పేల్చేందుకు 'ఉగ్ర' ప్రణాళిక

మారుతి స్విఫ్ట్, ఫోర్డ్ ఐకాన్ వంటి పాత కార్లు వాడకం!

ఎన్ఐఎ, ఢిల్లీ పోలీసుల విచారణలో నిందితులు వెల్లడి

మసూద్ అజర్ సోదరి మహిళా వింగ్‌తో షహీన్ నిత్యం సంప్రదింపులు



గురువారం హైదరాబాద్‌లో తనిఖీలు జరుపుతున్న దృశ్యం

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఎర్రకోట వద్ద కారుబాంబు పేలుడు కేసులో మరిన్ని విస్తుపోయే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. బాబ్రీ మసీదు కూల్చివేత దినం డిసెంబరు ఆరవ తేదీదేశవ్యాప్తంగా 32 ప్రాంతాల్లో కారుబాంబు పేలుళ్లకు ఉగ్రవాదులు పన్నాగం పన్నారు. ఎన్ఐఎ, ఢిల్లీపోలీసుల విచారణలో అరెస్టు అయిన నిందితులు వివరించిన వివరాలనుచూస్తుంటే దేశంలో భయోత్పాతం సృష్టించాలన్న కుట్రలతోనే ఉన్నట్లు తేలింది. బాబ్రీమసీదును డిసెంబరు ఆరవ తేదీనే కూల్చివేసినందున అందుకు ప్రతీకారంగా ఈ పేలుళ్ల చేయాలని నిర్ణయించినట్లు ఉగ్రవాదులు విచారణలో వెల్లడించారు. దశలవారీగా ఆరుదశల్లో ఈ పేలుళ్ల చేయాలని,ముందుగా ఢిల్లీలో ఆరు ప్రాంతాల్లో ఈపేలుళ్లనిర్వహించేందుకు సిద్ధంచేసారు. ఇందుకోసం హుండై ఐ20, మారుతిసుజుకి బ్రెజ్జా, స్విఫ్ట్ డిజైర్, ఫోర్డ్ ఎకోస్పోర్ట్ వంటి వాహనాలు కూడా సిద్ధంచేసి వాటిని బాంబులు,పేలుడు సామగ్రి రవాణాకు లేదా వాటిని అమర్చి పేల్చేందుకు సిద్ధంచేసారు. వీటిలోభాగంగానే ముందు ఎర్రకోటవద్ద సోమవారం పేల్చాలని భావించారు. అయితే ఆరోజు మూసివేయడంతో మరుసటిరోజు పార్కింగ్ ప్రాంతంలో వీటిని పేల్చారని సమాచారం. ఇందుకోసం పాతకార్లుకొన్ని, అనేకసార్లు విక్రయించిన డబ్బాకార్లనే వీరు ఎంచుకున్నారు. వీటివల్ల పోలీసులు వాటినిగుర్తించడం కూడా కష్టమన్నది వారిభావన. బ్రెజ్జా హెచ్‌ఆర్ 87 యు 9988 కారు ఫరీదాబాద్‌లోని అలఫలా విద్యాసంస్థ >>2

## అటవీ భూములపై కన్ను పడితే ఖబడ్దార్

ఎంతటి వారినైనా ఉపేక్షించం

పెద్దిరెడ్డి ఆక్రమిత భూములపై విడియో విడుదల చేసిన డిసిఎం పవన్

ఏనుగు దాడిలో మరణించిన కట్టయ్య కుటుంబానికి రూ. 10 లక్షలు



**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** అటవీ భూముల జోలికి వెళ్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి అటవీ భూముల ఆక్రమణపై న్యాయ నిపుణుల సలహాతో చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజిలెన్స్ నివేదికలో ఆక్రమణల విషయం వెల్లడైందన్న పవన్ చర్యలకు వెనకాడవద్దని స్పష్టం చేశారు. వన్య ప్రాణి రక్షిత ప్రాంతాలను కబ్జా చేసిన వారిని కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని తేల్చిచెప్పారు. చిత్తూరు జిల్లా మంగళంపేటలో మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, అతని కుటుంబ సభ్యులు ఆక్రమించిన అటవీభూముల వివరాలను డిప్యూటీ సిఎం పవన్ తన ఎక్స్ ఖాతాలో అప్‌లోడ్ చేశారు. అటవీ భూములు ఆక్రమించిన వారి వివరాలను ఆ శాఖ వెబ్ సైట్‌లో వెల్లడించాలంటూ ఇప్పటికే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎవరి ఆక్రమణలో ఎంత ఉంది వారిపై నమోదైన కేసుల వివరాలు ప్రజలకి తెలియాలని సూచించారు. అటవీ ఆస్తులను కబ్జా చేస్తే కఠినచర్యలకి ఉపక్రమించాలని స్పష్టం చేశారు. మంగళంపేట అటవీ భూముల ఆక్రమణలపై విజిలెన్స్ నివేదికల ప్రాతిపదికగా ముందుకు వెళ్లాలని అధికారులకు తేల్చిచెప్పారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబానికి అడవుల్లో వారసత్వ భూములెలా వచ్చాయని నిలదీశారు. అటవీ భూములు ప్రకృతి సంపద జాతి ఆస్తి అన్న పవన్ వాటిని ఆక్రమించి చట్టాన్ని ఉల్లంఘిస్తే కచ్చితంగా శిక్షార్హులవుతారని పేర్కొన్నారు. అటవీ ఆస్తులు కబ్జా చేసి భారీ భవంతులు, ఎస్టేట్స్ నిర్మించినవాళ్లు ఎంతటి వారినైనా ఉపేక్షించకుండా చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పవన్ ఆదేశించారు. మాజీమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములను కుంకి ఏనుగుల శిక్షణ శిబిరం సందర్శించిన సమయంలో హెలికాప్టర్ ద్వారా పవన్‌కల్యాణ్ పరిశీలించి ఆ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. మరోవైపు మంగళంపేటలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆయన కుటుంబసభ్యుల చేతిలో ఉన్న సుమారు 104 ఎకరాల అటవీ భూములపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులతో బుధవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. అటవీ భూములు ప్రకృతి సంపద జాతి ఆస్తి అని వాటిని ఆక్రమించిన వారు కచ్చితంగా శిక్షార్హులని స్పష్టం చేశారు. అటవీ భూములను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అందుకు సిద్ధంగా ఉందన్నారు. మంత్రివర్గ సమావేశంలో పెద్దిరెడ్డి,ఆయన కుటుంబ సభ్యుల ఆక్రమణలపై తన వద్ద ఉన్న నివేదికలు, వీడియోలు, ఇతర సమాచారాన్ని ఇటీవల సీఎంతో పాటు సహచర మంత్రుల వద్ద పవన్ ప్రస్తావించారు. త్వరలోనే అన్నివివరాలతో >>2

## బోర్డు, కొనుగోళ్ల కమిటీయే కీలకం



● వారు చెప్పిందే చేశానన్న ధర్మారెడ్డి ● కల్తీనెయ్యి కేసులో రెండు రోజులు జరిగిన విచారణ ● భక్తితోనే విధులు నిర్వహించానన్న మాజీ ఇఒ

**తిరుపతి,నవంబరు 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా, దాన్ని వినియోగించారనే ఆరోపణలపై నమోదైన కేసులో సిబిఐ సిట్ అధికారులు చేపట్టిన దర్యాప్తులో రెండురోజులపాటు మాజీ టిటిడి ఇఒ,అదనపు ఇఒ ఎవి ధర్మారెడ్డిని పలుకోణాల్లో విచారణ చేశారు. సిట్ అధికారుల విచారణలో తనకు తెలిసిందే చెప్పానని, 2020నుండి 2024మేనెల వరకు సరఫరా అయిన నెయ్యి ట్యాంకర్ల విషయంపై ఎలాంటి అంశాలు చోటుచేసుకున్నాయనేది తన సరిధిలోఉన్నదే చెప్పానని ధర్మారెడ్డి మీడియాకు వెల్లడించిన విషయం విదితమే. తనకు.తన కుటుంబసభ్యులకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి పట్ల అత్యంత భక్తివిశ్వాసాలున్నాయని, దేవుని చెంత భక్తితో విధులు నిర్వర్తించానని ఆయన తెలిపారు. తన పాలనలో ఎలాంటి తప్పు చేయలేదని, టిటిడి బోర్డు, కొనుగోళ్ల కమిటీ సభ్యులు చేసిన నిర్ణయాలు, ఆమోదించడం చివరగా ఇఒవరకు చేరుతుందన్నారు. అంతేగానీ బోర్డు నిర్ణయాలనుకాదని అధికారులు చేసేదేమీఉండదనేది ఆయన మనసులో మాట సిట్‌కు వివరించినట్లు తెలిసింది. కల్తీనెయ్యి బాగోతంలో విచారణకు రెండురోజులు హాజరైన మాజీ ఇఒ ఎవి ధర్మారెడ్డి కీలక విషయాలను సిట్‌కు వెల్లడించారనేది సమాచారం. సిట్ అధికారుల విచారణ ముగించుకున్న ఆయన ఆ తరువాత కార్యాలయం ముందు మీడియాతో మాట్లాడారు. కల్తీ నెయ్యి విషయంపై సిట్ అధికారులు అడిగిన ప్రశ్నలకు సవివరంగా సమాధానం ఇచ్చానని, విచారణకు సహకరించానని తెలిపారు. గతంలో టిటిడిలో బాధ్యతలు నిర్వహించిన అధికారులను ప్రశ్నించడంలో భాగంగానే తనను కూడా విచారణ చేశారన్నారు.

విచారణకు సంబంధించిన కొన్ని అవాస్తవాలతో భక్తులను పక్కదారి పట్టించవద్దని, భక్తుల మనోభావాలను దెబ్బతీయవద్దనికోరారు. 2020నుండి 2024 వరకు కల్తీనెయ్యి సరఫరా చేయడం, అదేనెయ్యిని పోటులో వినియోగించారనే కేసులో సిబిఐ సిట్ అధికారుల దర్యాప్తులో అడిగిన అన్ని విషయాలకు తన వద్దఉన్న సమాధానాలు తెలిపారనేది తెలుస్తోంది. కల్తీనెయ్యి బాగోతంలో తనప్రమేయం ఏమీ లేదని, ఇఒగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోలేదని సిట్ డిఐజి మురళీరాంభా, తిరుపతి అదనపు ఎస్పీ వెంకట్రావు అడి >>2

## నేరచరితుల కట్టడికే పార్లమెంటు జెపిసి

9లో

వార్త

తక్కువ పదాల్లో ఎక్కువ విషయాలను చెప్పడం మేధావుల లక్షణమైతే, చెప్పేదేమీ లేకపోయినా ఎక్కువ పదాలు వినియోగించడం మూర్ఖుల లక్షణం.


-టిమిలే

# కాలుష్య కాసారంలో నగరాలు!

ఊదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టం వాడు చల్లారుస్తున్నట్లు ఉందికాలుష్య నివారణ విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూట విషంగా మారుతున్న నీటి, వాయుకాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలపై చట్టాలు తెస్తున్నా, ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యం చేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది అమాయకులు బలికాక తప్పదని పర్యావరణవేత్త శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో ఈ కాలుష్యకాసారంలో చిక్కుకున్న అభాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండలిని ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసుకుంటున్నారు. అయినా అవేమీ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నాయి. ముఖ్యంగా నగరాల్లో కాలుష్యం అంతకంతకు పెరిగి ఇప్పుడు నగరాల పరిసర ప్రాంతాలకు విస్తరిస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రస్తుతం సగం నగరాల్లోనే నివసిస్తున్నది. మరో మూడు దశాబ్దాల నాటికి నగర జనాభా అదనంగా మూడువందల కోట్లకుపైగా పెరుగుతుందని అధికారుల అంచనా. భూభాగంపై నగరాల వైశాల్యం రెండు మూడు శాతానికి మించకపోయినా కాలుష్యం మాత్రం అది ప్రపంచ జనాభా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే స్థాయిలో విస్తరిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయోత్పత్తిలో అరవైశాతం కేవలం ఆరువందల పట్టణాల్లో కేంద్రీకృతమై ఉందంటే నగరాల ప్రాధాన్యత ఎంతగా ఉందో వేరే చెప్పనవసరం లేదు. వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేయడంతో నగరాలకు వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామీణ జనాభా తగ్గుతుండగా, పట్టణాల్లో జనాభా యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. మరీ ముఖ్యంగా భారతదేశంలో అయితే పట్టణీకరణ అందుకోలేనంతగా విస్తరిస్తున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా ఇరవైఎనిమిదిన్నర కోట్లు ఉండగా ఇప్పుడు అది దాదాపు యాభై కోట్లకు చేరుకున్నదని చెప్తున్నారు. అయితే పెరిగిన జనాభాకు అనుగుణంగా కనీస వసతులు కల్పించడంలో పాలకులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎమ్) కింద పట్టణ ప్రాంతాలకు మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు కోట్లాది రూపాయల వ్యయంతో ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ పెరుగుతున్న అవసరాలు, జనాభాను అవి అందుకోలేకపోతున్నాయి.

భారత్‌లో ఆరు మెట్రోనగరాల్లో ఒక ప్రైవేట్ సంస్థ చేసిన సర్వేలో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. విస్తరణ అంశాల్లో ఒక నిర్దిష్టమైన ప్రణాళిక లేకుండా చేపట్టడం వల్ల తీవ్రమైన ప్రభావం చూపుతున్నదనే విషయం వెలుగు చూసింది. ముఖ్యంగా నగరాల్లోవాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లుపొడుస్తుందని హెచ్చరించింది. చెన్నై, కోల్‌కతా, ముంబాయిలతోపాటు హైదరాబాద్‌లో కూడా వాయుకాలుష్యం తీవ్రంగా ఉంది. పారిశ్రామిక కాలుష్యంతో బెంగళూరు నగరం అతలాకుతలం అవుతుంది. ఇక వాహనాలు, నీటి కాలుష్యంతో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు సర్వేలు వెలువడుతున్నాయి. నిర్మాణరంగం వల్ల పీల్చే గాలిలో అధికశాతం దుమ్ముధూళి చేరుతుండడం ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతుంది. నగర శివారుల్లోని పరిశ్రమల నుండిగాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకుండాపోతున్నది. మరొకపక్క విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధి చేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగా ఉండడంతో ఆ నది పరివాహక ప్రాంతమంతా కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. ప్రభుత్వ విధానాలు, కొందరు అధికారుల అవినీతి, అసమర్థత, అంతులేని నిర్లక్ష్యం కారణంగా ఈ సమస్య రోజుకు ఇంత పెరిగిపోతున్నది. మూసీతోపాటు ఎన్నోచెరువులు కాలుష్యకాసారాలుగా మారిపోయాయి. ఈ చెరువుల్లో చేపలు జీవించలేని పరిస్థితి ఏర్పడింది. కాలుష్యం విస్తరించే కొద్దీ ముందు జలచరాలు, ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారే పరిస్థితి ఎంతో దూరంలో లేదని పర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒక్క హైదరాబాద్‌లోనే కాదుఆంధ్రప్రదేశ్ లోని విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు తదితర నగరాల్లో పరిస్థితి ఇందుకు భిన్నంగాలేదు. వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయి కన్నా ఐదు రెట్లు అధికంగా ఉండడంతో శ్వాససమస్యల నుంచి కేన్సర్‌దాకా అనేక రోగాల భారిన పడుతున్నారని డాక్టర్లే చెబుతున్నారు. ముఖ్యంగా భావితరానికి ప్రతినిధులైన బాలల బతుకులు ఈ వాయు, నీటి కాలుష్యం చిదిమేస్తుండడం ఆందోళన కలిగించే అంశం. వాయుకాలుష్యం మనిషికే కాదు దేశ సుసంపన్నమైన చరిత్ర, సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్నా వారసత్వ కట్టడాలకు ముప్పు ముంచుకొస్తున్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ప్రభుత్వం నిర్వహించిన పరిశీలనలో ముప్పైతొమ్మిది నగరాల్లో 138 వారసత్వ కట్టడాల పరిస్థితి వాయుకాలుష్యం వల్ల ఆందోళనకరంగా ఉన్నట్లు వెల్లడయింది. మొత్తం మీద కాలుష్యనివారణకు చట్టాలు చేసి చేతులు దులుపుకుంటే సరిపోదు. త్రికరణశుద్ధిగా అమలుకు కృషి చేయాలి. ఈ యుద్ధంలో ప్రజలను కూడా భాగస్వాములను చేయాలి.

చేజారిన ఓ నిమిషాన్ని భూమిపై ఉన్నసిరిసంపద లేవీ తిరిగి చేకూర్చజాలవు.



ఆది శంకరాచార్యులు

నిరాశా నిస్పృహలకు లోనుకాకుండా ప్రయత్నం కొనసాగిస్తే మనం ఏ పనైనా సాధించగలం.



ఎమర్సన్

# ప్రజావాక్కు



## బీసీలు మోసపోవద్దు

మన దేశ ప్రజాస్వామ్యంలో బీసీవర్గాల సంఖ్య గణనీయమైనది. ఈ వర్గం ఓటుశాతం రాజకీయ పార్టీల విజయానికి కీలకంగా మారింది. అందువల్ల ప్రతి ఎన్నికల సీజన్‌లో బీసీలకు హామీలు, పదవుల వాగ్దానాలు వెల్లువెత్తుతాయి. కానీ ఎన్నికలు ముగిసిన వెంటనే ఆ హామీలు గాలిలో కలిసిపోతాయి. బీసీ వర్గాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళికలు, ఆర్థిక పథకాలు ప్రకటించినా, వాటి అమలు స్థాయిలో పెద్ద మార్పు కనపడడం లేదు. పార్టీలకు బీసీలు కేవలం ఓటు బ్యాంకులుగా మారి పోయారు. అసలు నాయకత్వ స్థాయిలో బీసీలకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం చాలా అరుదు. కొద్దిమంది ప్రతీకాత్మక నాయకులను ముందుకు తెచ్చి మొత్తం వర్గాన్ని మోసం చేయడం జరుగుతోంది. ఈపరిస్థితుల్లో బీసీసమాజం రాజకీయ అవగాహన పెంచుకొని, నిజమైన అభివృద్ధి దిశగా ఆలోచించాలి.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## అమలు కాని హామీలు

ఎన్నికల్లో గెలుపొంది అధికారంలోకి రావాలని ముందు వెనుక ఆలోచించకుండా సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా హామీల వర్షం కురిపేస్తుంటారు పార్టీలకు చెందిన నాయకులు. అధికారంలోకి వచ్చాక హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంటారు. అయితే ఒకరు మోసం చేసినా మరొకరు మంచి చేయకపోతారా అనే ఆశతో ప్రభుత్వాలను మారుస్తుంటారు. అలానే సంవత్సరం ముందు ఎపిలో ప్రభుత్వ మార్పిడి చేశారు. వై.యస్ ఆర్‌సిపిని తప్పించి తెలుగుదేశంకి పట్టంగట్టారు. అయితే వీరు ఒరగబెట్టిందేమీ లేదనిటాకి. ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలుకు నోచుకోలేదు. దాని ప్రస్తావనే లేదు.

- ఎమ్. రామారావు, హైదరాబాద్

## నిరుద్యోగులకు భృతి ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం త్వరలో ప్రవేశ పెట్టనున్ననిరుద్యోగ భృతి పథకంలో అర్హులందరికీ నిరుద్యోగ భృతి పంపిణీ చేయాలి. ఉన్నత విద్య చదివిన అరవైఏళ్లలోపు నిరుద్యోగులు ఎందరో ఉన్నారు. కనీసం ఐదు వేల రూపాయల నిరుద్యోగ భృతి ఇస్తే బాగుంటుంది. కాలయాపన చేయకుండా వెంటనే అందివ్వాలి.

- ఎన్. బాషా, నెల్లూరుజిల్లా

## కట్నం వేధింపులను ఆపలేమా?

కట్నం అనే బాధకరమైన సంస్కృతి భారత సమాజానికి ఇంకా సమాజానికి ఒకతీవ్రమైన జాడ్యంగా నిలవడం బాధాకరం. తెలంగాణ బాసరమండలంలోని దొండపూర్‌గ్రామంలో మాధవి ఆత్మహత్య సంఘటన యావత్ సభ సమాజానికి ఒక మరిచిపోలేని ఘటనగా నిలిచింది. వివాహానంతరం భర్త మద్యపు అలవాట్లు, అత్తింటి నిరంతర వేధింపులు ఆమె జీవితాన్ని నరక యాత్రలోకి నెట్టాయి. ఈ సంఘటన మహిళల భవిష్యత్తుకే కాదు, సమాజ మానవతాకే హెచ్చరిక. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కాపాడాల్సిన చట్టాలు అనేకం ఉన్నప్పటికీ, అవి అమలులో విఫలమవుతున్నవి. బాధితుల కోసం వేగవంతమైన, సమర్థవంతమైన రక్షణ అందడం లేదు. ప్రతి జిల్లా, మండలంలో ప్రత్యేక విచారణ కేంద్రాలు ఉండాలి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## పర్యవేక్షణ తప్పనిసరి

ఇప్పటికాలంలో చిన్నపిల్లల చేతుల్లోకూడా మొబైల్ ఫోన్లు కనిపిస్తున్నాయి. చదువుకోడానికి, ఆటల కోసం అని మొదలైన ఈ అలవాటు క్రమంగాహానికరంగా మారుతోంది. ఎక్కువసేపు మొబైల్ వాడడంవల్ల కంటిచూపు తగ్గిపోవడం, నిద్రసరిగా లేకపోవడం, శారీరక చలనం తగ్గిపోవడం జరుగుతోంది. మొబైల్ గేమ్స్ మరియు వీడియోల తో సమయం వృథా అవ్వడంతో చదువుపై దృష్టి తగ్గి పోతోంది. స్నేహితులతో ఆడుకోవడం, మాట్లాడడం తగ్గి పిల్లలు ఒంటరిగా మారుతున్నారు. అందుకే తల్లిదండ్రులు పిల్లల మొబైల్ వాడకాన్ని పరిమితం చేసి, పర్యవేక్షణలో ఉంచాలి. పిల్లలకు ఎప్పుడుపడితే అప్పుడు మొబైల్ ఫోన్లు ఇవ్వకుండా కట్టుదిట్టం చేయాలి.

-పి. రాజేష్, నల్గొండ జిల్లా

## మద్యాన్ని నిషేధించాలి

ఇటీవల ఏపిలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం విక్రయ కేంద్రాలు కొన్ని నగరాలలో జన వాడల మధ్య ఉంటున్నాయి. దీనికి తోడు వివిధ జంక్షన్‌లోకి వచ్చేజనం ఆమార్గం గుండా వస్తారు. మద్యం సేవకులు మోతాదు ఎక్కువై ఇతరులతో ఘర్షణలకు దిగుతున్నారు. కొందరు రహదారి ప్రక్కన అసహ్యంగా పడిపోయి అక్కడే పడుకుంటున్నారు. కుటుంబాల ప్రజలు స్థానిక ప్రజా ప్రతినిధులకు ఫిర్యాదు చేసినా దుకాణ దార్లు ఏమి చేయలేకపోతున్నారు. ఇకపై కొత్త షాప్‌లకు ప్రదేశం కాస్త దూరంగా ఉంటే ఈ సమస్య కొంత తగ్గుతుంది.

-బొల్లోజు మేఘానథం, విశాఖపట్నం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆరోగ్య, శ్రామికశక్తిని హరిస్తున్న మధుమేహం!

**మధుమేహం బారిన పడ్డాకే చాలా మందిలో ఆరోగ్యం విలువ తెలుస్తుంది. నిజానికి ఎంతకాలం బతికామన్నది ముఖ్యంకాదు. ఆరోగ్యంగా ఎంతకాలం బతికామన్నదే ముఖ్యం. అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణ గురించి తెలుసుకునేందుకు, మధుమేహం వంటి జీవితకాల వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు కొంత సమయం కేటాయించాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏది ఏమైనా నేడు మధుమేహం ఒక పెద్ద ప్రజారోగ్య సమస్య అయి కూర్చుంది. దేశ శ్రామిక శక్తిపై అత్యంత ప్రభావం చూపుతోంది. అంతేగాక దేశాన్ని ఆర్థిక పరంగా, బాధితుల కుటుంబాలను ఆరోగ్య, ఆర్థికపరంగా కృంగదీస్తోంది. దేశ ప్రజలందరూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మధుమేహ నిరోధక చర్యలపై తీవ్రంగా దృష్టి సారించాల్సిన పరిస్థితులు అత్యవసరమయ్యాయి. ఎంత త్వరగా స్పందిస్తే అంత మంచిది.**



డాక్టర్ టి. సేవకుమార్

మధుమేహ బాధితుల పరంగా భారత దేశం ప్రపంచానికే రాజధాని అయితే ,దక్షిణాది రాష్ట్రాలు భారతదేశానికి రాజధానులుగా మారాయని గణాంక వివరాలు తెలుపుతున్నాయి. ఇప్పటికే మన దేశంలో 20 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సుగల వారిలో11.5 మధుమేహ బాధితులే . మధుమేహ బాధితుల సంఖ్య ఇప్పుడు 101 మిలియన్‌లకు చేరింది. ఇంకా గుర్తించకుండా దేశంలో నిద్రాణంగా ఉన్న వారి సంఖ్య 38.6 మిలియన్ లని ఒక అంచనా. అంతేకాక అతి త్వరలో మధుమేహ బాధితులలో చేరబోతున్న 'ప్రీ డయాబెటిక్స్' సంఖ్య ప్రతి వంద మందిలో 16 మంది ఉన్నారంటే మధుమేహ వ్యాప్తి పరిస్థితిని మనం అర్థం చేసుకోవచ్చును. పేద, ధనిక, స్త్రీ ,పురుష వయోభేదం లేకుండా నేడు దేశంలో మధుమేహం విజృంభిస్తోందదానికి నిదర్శనం పై సంఖ్యలే. మనదేశంలోనూ దక్షిణాది రాష్ట్రాల్లోనే అత్యధిక సంఖ్యలో మధుమేహ బాధితులున్నారు. గోవా, పుదుచ్చేరి రాష్ట్రాలలో ప్రతి వందమందిలో 26మంది ఉంటే, కేరళలో 25మంది ఉన్నారని సర్వేలు తెలుపుతున్నాయి. మనరెండు తెలుగు రాష్ట్రాలలో సరైన గణాంకాలు, సర్వేలు లేవు కానీ, గోవా, కేరళ రాష్ట్రాల్లో కంటే కాస్త ఎక్కువగానే మధుమేహ బాధితులున్నారని, ప్రతిరోజు ఆసుపత్రులను, డయాగ్నొస్టిక్ సెంటర్లను ఆశ్రయిస్తున్న వారిని బట్టి తెలుస్తోంది. భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో మధుమేహం క్రమంగా వేగాన్ని పుంజుకొంటుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తుంది. ఈ నేపథ్యంలోనే మధుమేహం నియంత్రణ, నిరోధమే లక్ష్యంగా ప్రతి సంవత్సరం మధుమేహ కారక ఇన్సులిన్‌ను, కనుగొన్న సర్ ఫెడరిక్ బ్యాంటింగ్ పుట్టినరోజైన నవంబర్ 14 వ తేదీని "ప్రపంచ మధుమేహ నిరోధక దినం'గా జరుపుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. అంతేకాక ప్రతి సంవత్సరం ఒక నినాదం కూడా ఇవ్వడం జరుగుతోంది .ఈ సంవత్సరం 2025కు మధుమేహం వెల్ బీయింగ్ లక్ష్యంగా వివిధ వయసులలో గల మధుమేహ బాధితులలో వ్యాయామాన్ని ప్రోత్సహించడం ,ఆహార నియమాలను పాటించేలా చేయడం ,పోషకాహారం తీసుకోవడంలో సహకరించడం, ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడం, మానసిక ఒత్తిడి, ఆందోళనలను తొలగించడం వంటి విషయాలలో చేయూత అందించి ,మనలానే మధుమేహ బాధితులకు సైతం మెరుగైన జీవన పరిస్థితులకు సహకరించాలన్నది ఈ నినాదంముఖ్యఉద్దేశం. ఈ నినాద లక్షసాధనలో మనందరం భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేడు మనిషి జీవన విధానం, ఆహారంలో వచ్చిన విప్లవాత్మక మార్పులు మధుమేహం వంటి జీవితకాల దీర్ఘవ్యాధులకు ఆజ్యంపోస్తున్నాయి. కారణాలు ఏవైనా అతి చిన్న వయసు నుండే ఏమాత్రం శారీరక శ్రమ లేకపోవడం, ఆహారంలో చోటు చేసుకున్న మార్పులు, కల్తీలు, పంట పొలాల్లో వేసే రసాయనక ఎరువులు, క్రిమిసంహారక మందులు, విచ్చలవిడి ప్లాస్టిక్ వినియోగం, పర్యావరణ మార్పులు, కొత్త కొత్త వైరల్ వ్యాధులు ,వృత్తిపర మానసిక ఒత్తిడి, ఆందోళనలు, జన్యువులలో ఉత్పరివర్తనలు ఇలా ఎన్నో కారణాలు, రక్తములో షుగర్‌ను నియంత్రించే ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేసే ప్యాంక్రియాస్ (క్లోమగ్రంది)ను అసాధారణ రీతిలో ప్రభావితం చేయడం జరుగుతోంది. శరీర అవసరాలకు సరిపడా ఇన్సులిన్ ఉత్పత్తి కాకపోవటం, ఇన్సులిన్ పనితీరులోని లోపాలు( రెసిస్టెన్స్) శరీర కణాలు ఇన్సులిన్‌ని వినియోగించుకోలేకపోవడం...వెరసి రక్తంలో అసాధారణ స్థాయిలో షుగర్ శాతాన్ని పెంచేస్తున్నాయి. ఈ అధిక స్థాయిలో రక్తంలో గల షుగర్



అన్ని శరీర అవయవాలలో రక్తంతోపాటే చేరి, తీవ్ర ప్రభావం చూపుతోంది. అందుకే షుగర్‌ను 'వైట్ పాయిజన్'గా పేర్కొనడం జరిగింది. నేడు మనం ఆహారం రుచిగా ఉండాలి, కంటికి ఇంపుగా ఉండాలి అనే చూస్తున్నాం కానీ, వాటిలో గల పోషక విలువల గురించి గానీ, ఆ రుచికి వాడుతున్న వివిధ రకాల రసాయనాలను గురించి గానీ, కంటికి ఇంపుగా కనిపించేందుకు వాడుతున్న రంగుల గురించి గానీ ఆలోచించటం లేదు. తగరపు కాగితాలు, ప్లాస్టిక్ కవర్‌లు పాలు, కాఫీ, టి, కర్రీ, బిర్యాని వంటి వాటి ప్యాకింగ్ వాడుతున్నాం .ఆ వేడి పదార్థాలలో ప్లాస్టిక్ కరిగిపోయి ఆహారంలో కలుస్తుందన్న విషయం గుర్తించడం లేదు. కాఫీ కప్పులు, గ్లాసులు కాగితాలతో చేసినా, వాటి లోపల ద్రవపదార్థాలను పీల్చకుండా ఉండేందుకు రసాయనాల పూత ఉంటుందన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఫంక్షన్‌లలో పింగాణీ కప్పులు ,స్టీల్ గ్లాసులు వాడడం ఎప్పుడో పూర్తిగా మానేశాం. అంతేకాక మోదుగు, బాదం చెట్ల ఆకులతో చేసిన ప్లేట్లు లేదా విస్తరాకులు తగ్గిపోయి, పేపర్‌తో రసాయనాల పూతతో తయారుచేసిన అందమైన ప్లేట్లను వాడుతున్నాం. ఈ రసాయనాలన్నీ తేలికగా నీటిలో కరిగి, తినే ద్రవరూప, ఘనరూప పదార్థాలతో కలిసి జీర్ణాశయంలోకి పోతున్నాయి. చివరకు రక్తంలో చేరి ప్రతి అవయవానికి సరఫరా అవుతున్నాయి. ఇవి శరీరంలోని అన్ని హార్మోన్లపై, అవయవాలపై ప్రభావం చూపుతున్నాయి. చివరకు గోళ్లు, వెంట్రుకలను కూడా వదలడం లేదు. శరీరం అంతా విషమయం అవుతుంది. అందులో ముఖ్యంగా అతి సున్నిత అవయవం అయిన ప్యాంక్రియాస్ పై ఆ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అది సహజ సిద్ధంగా ఉత్పత్తి చేసే ఇన్సులిన్ ,శరీర అవసరాలకు సరిపడా ఉత్పత్తి చేయకపోవడం, లేదాఉత్పత్తి చేసిన శరీర కణజాలాలలో రెసిస్టెన్స్ వచ్చి వినియోగపడకపోవడం వల్ల చివరికి రక్తంలో షుగర్ స్థాయి అసాధారణ రీతిలో పెరిగిపోవడం జరుగుతోంది. అదే ఇప్పుడు మన వేధిస్తున్న సమస్య మధుమేహం. శరీరంలో శక్తిని జ్వలింపచేసే సహజ ఇన్సులిన్ కు అస్వస్థత చేస్తే ,ఇన్సులిన్‌తోపని చేయించుకోవడం లేదా ఎక్కువగా ఉత్పత్తి చేయడం కోసం ప్రతి రోజు శ్రమ పడక, మందులు వాడక తప్పని పరిస్థితులు వచ్చేసాయి. ఒకసారి మధుమేహం వచ్చిందని నిర్ధారించాక ఇక జీవితాంతం దాని గురించి ఆలోచించక తప్పదు. ప్రతినెల రక్త పరీక్షలు ,వైద్యుని సంప్రదింపులు ,మందుల వాడకం ,ఆహార నియమాలు పాటించటం, క్రమం తప్పక వ్యాయామం చేయడం, మళ్లీ రక్త పరీక్షలు, వైద్యులు, మందులు, ఇలా ఒక విష వలయంలో చిక్కుకుపోతున్నారు. మధుమేహ బాధితులు, వైద్యులు కాగితాలపై ప్రింట్ చేసి ఇచ్చే నియమాలు ప్రాక్టికల్‌గా పాటించటం అంత తేలిక కాదు. అలానే వ్యాయామంకు సమయం దొరకపోవడం, స్థలం దొరకపోవడం కూడా చాలామంది ఎదుర్కొనే సమస్య .ఇక రక్త పరీక్షలు, వైద్యుల సలహా, మందులు నేడు చాలా ఖరీదైపోతున్నాయి. ఇక కాంప్లికేషన్లు గురైన వారికి అయితేఇంకా ఖర్చు ఎక్కువవుతుంది. సంపాదనలో కొంత భాగం తప్పక మధుమేహ నియంత్రణకు ఖర్చు పెట్టక తప్పని పరిస్థితులు వచ్చేసాయి. ఇంట్లో మధుమేహ బాధితులు ఇద్దరు ముగ్గురు ఉంటే ఆ ఖర్చు మరింత పెరుగుతుంది. ఆనందంగా ఏ ఆహారం తీసుకోలేరు. రుచిగా ఉందని ఏ ఆహారం ముట్టుకున్న లోపల ఉన్న మధుమేహం భయపెడుతూనే ఉంటుంది. ప్రశాంతంగా ,స్వేచ్ఛగా ఆహారం తీసుకునే పరిస్థితి లేదు. మధుమేహ బాధితులు తమ శత్రువులకు కూడా ఈ కష్టాలు రాకూడదని అనుకుంటారు. కానీ వీరు షుగర్ రాకముందు జాగ్రత్తలలో ఎంతో అజాగ్రత్తగా ఉంటారు. మధుమేహం బారిన పడ్డాకే చాలామందిలో ఆరోగ్యం విలువ తెలుస్తుంది. నిజానికి ఎంతకాలం బతికామన్నది ముఖ్యంకాదు. ఆరోగ్యంగా ఎంతకాలం బతికామన్నదే ముఖ్యం. అందుకే ప్రతి ఒక్కరు ఆరోగ్య పరిరక్షణ గురించి తెలుసుకునేందుకు, మధుమేహం వంటి జీవితకాల వ్యాధుల బారిన పడకుండా ఉండేం దుకు కొంత సమయం కేటాయించాలి. కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఏది ఏమైనా నేడు మధుమేహం ఒక పెద్ద ప్రజా రోగ్యసమస్య అయి కూర్చుంది. దేశ శ్రామిక శక్తిపై అత్యంత ప్రభావం చూపుతోంది. అంతేగాక దేశాన్ని ఆర్థిక పరంగా, బాధితుల కుటుంబాలను ఆరోగ్య, ఆర్థికపరంగా కృంగదీస్తోంది. దేశ ప్రజలందరూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు మధుమేహ నిరోధక చర్యలపై తీవ్రంగా దృష్టి సారించాల్సిన పరిస్థితులు అత్యవసరమయ్యాయి. ఎంత త్వరగా స్పందిస్తే అంత మంచిది. •

# మన పొదుపే ఆరోగ్యానికి మదుపు


డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

రెక్కాడితేనే డొక్క నిండని అత్యాధునిక అకాలాలు. నిరుద్యోగుల బతుకు బహు వెతలు. నిరుపేదల అనంత ఆకలి పోరాటాలు. నైపుణ్య చేతులకే పరిమితమైన పనులు, ఆదాయాలు. దినసరి కూలీ రేట్ల పతనాలు. ఆదాయం బహు పలుచన, కోరికలు ఆకాశాన. చుట్టూ సమస్యల విషవలయాలు. రేపటికి లేదు భరోసా. నేడు పని దొరుకుతుందన్న ఆశలు కరువు. ఇన్ని సంక్షోభాల నడుమ డిజిటల్ యువత తమ కుటుంబ స్థాయిని మరిచి, విచ్చలవిడిగా, అనాలోచితంగా, విచక్షణారహితంగా ధనాన్ని నీళ్ల వలె ఖర్చు చేయడం చూస్తున్నాం. ఆదాయానికి, ఖర్చుకు సంబంధం లేకుండా పోతున్నది. నేటి ఆదాయం రేపటి విపత్తుల్లో ఆదుకుంటుందన్న ఇంగితం మరిచారు యువజనులు. ఆర్థిక క్రమశిక్షణ లోపించి కుటుంబాలు విచ్ఛిన్నం అవుతూ, అశాంతి నిలయాలుగా దర్శనమిస్తున్నాయి. రాబడి కన్న ఖర్చులు అధికం అవుతున్నాయి. ఎంత సంపాదిస్తున్నామనేది ముఖ్యం కాదని, ఎంత ఆదా లేదా పొదుపు చేస్తున్నామనేది ప్రధానమని తెలుసుకోని యువత నేడు ఆర్థిక నిరక్షరాస్యులుగా మిగిలిపోతున్నారు. రేపటి ఆపదలు చెప్పిరావు. ఆపద వచ్చినపుడు బ్యాంకు బ్యాలెన్స్ ఖాళీగా ఉంటుంది. ఇలాంటి ఆర్థిక సంకట స్థితికి కారణం నేటి ప్రజల్లో, ముఖ్యంగా యువతలో పొదుపు ప్రాధాన్యం తెలియకపోవడమే అని నిర్ధారించాల్సిన సమయం ఆసన్నమైంది. నేటి విద్యా వ్యవస్థలో ఆర్థిక క్రమశిక్షణ, పొదుపు పాఠాలు చెప్పడానికి అవకాశం లేకుండా పోయింది. ఎంత ఖర్చు పెడితే అంత గౌరవం పెరుగుతుందనే దురభిప్రాయంలో యువత కొట్టుమిట్టాడుతోంది. చిన్నప్పటి నుంచేపిల్లల్లో పొదుపు పట్ల అవగాహన కల్పించాలి. పొదుపుకు, పిసినారితనానికి వ్యత్యాసం నేర్పాలి. సంపాదించిన నెలసరి వేతనంతో కొంతమేరకు పొదుపు చేయడం కనీస కర్తవ్యమని నేర్చుకోవాలి. మొక్కై వంగనిదే, మానై వంగదు కదా. లేత మనసుల్లో ఆర్థిక అక్షరాస్యత బీజాలు నాటాలి. చిన్నతనంలో పొదుపు పాఠాలు నేర్చిన పిల్లలు రేపటి కుటుంబానికి సుఖ సంతోషాలను అందించగలదని తెలుసుకోవాలి. కనీస అవసరాలకు, విలాసాలకు వ్యత్యాసం నేర్పాలి. నేటి డిజిటల్ యువత ఉద్యోగాలు చేస్తూ పరిమిత వేతనాలను పొందుతున్నారు. తాము పొందిన వేతనాలతో కుటుంబాలను సజావుగా నడపడం లేదు. ప్రాధాన్యాలు మరిచిపోతున్నారు. విలాసాలు కూడా కనీస అవసరాలు అనుకుంటున్నారు. డబ్బు చేతిలో ఉన్నపుడు చేతులకు ఎముకలు లేవన్నట్లు అనాలోచితంగా ఖర్చు చేస్తున్నారు. ధనం ఉన్నపుడు ఎగిరి పడడంతో పాటు లేనప్పుడు అప్పులు చేయడానికి కూడా వెనకాడడం లేదు. విలాసాలకు, కనీస అవసరాలకు వ్యత్యాసాలు మరిచి పోతున్నారు. ఎంత సంపాదించిన నెలలోని తొలి వారంలోనే ఖర్చు పెడుతున్నారు. రేపటి అనుకోని ఆపదలను తట్టుకోవడానికి పొదుపు ధనం వినియోగపడుతుందనే కనీస అవగాహన కోల్పోతున్నారు. నేటి విద్యాలయాలు మార్కులు, ర్యాంకుల పాఠాలు నేర్పుతున్నారు. ఉద్యోగాలు పొందడానికి అవసర విద్యను బోధిస్తున్నారు. సంపాదించిన ధనాన్ని పొదుపుగా వాడుకోవడాన్ని నేర్పేవిద్య కరువైయ్యింది. చాప ఉన్నంత వరకే కాళ్లు చాపుకోవడం నేర్పాలి. దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవడంబోధించాలి. ప్రమాదాలు చెప్పి రావని, అనారోగ్యాలు అడిగి రావని తెలుసుకోవాలి. అనుకోని విపత్తుల్లో ఆదా చేసిన డబ్బు ఆదుకుంటుందనే ఇంగితం మరిచాం. చిన్నతనం నుంచే పాకెట మనీని దాచుకోవడం నేర్పించాలి. పిల్లలతో పాటు యువతకు డబ్బు ప్రాధాన్యాన్ని, ఖర్చు చేసే పద్ధతులను, పొదుపు చేయవలసిన అవసరాన్ని బోధించాలి. తమ బ్యాంక్‌లో పొదుపు ధనాన్ని దాచుకోవడం బోధించాలి. ప్రతి నెల వేతనంలో కొంత శాతాన్ని విధిగా పొదుపు చేయడం నేర్చుకోవాలి. మన అలవాట్లకు, వ్యయానికి సమీప సంబంధం ఉందని తెలపాలి. నేటి పొదుపు రేపటి భరోసా కావాలి. నేటి బాలలే రేపటి పౌరులు. నేటి ఆదాయమే రేపటి ప్రమాదాలకు చికిత్స. నేటి పొదుపు చేసిన ధనమే రేపటి కుటుంబ సంతోషాలకు పునాది. •

# నిరుద్యోగులకు ఏదీ ఉపాధి గ్యారంటీ?

ఆర్.భాస్కర్ రెడ్డి

ఎన్నో దశబ్దాలుగా ఈ ప్రాంత నిరుద్యోగుల ఆశలు అడి యాశలు అయ్యాయి. చేసిన బలిదానాలకు అర్థం లేకుండా పోయింది. ప్రారంభించిన ఉద్యమాలు, ఆత్మర్పనాలు అన్ని వృధా ప్రయాసే అనే నిరాశలో, నిరుత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో వున్న నిరుద్యోగులు ఒక రకమైన మానసిక సంఘర్షణ చేస్తున్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నో దశాబ్దాలుగా ఉద్యోగాలకోసం ఈ ప్రాంత నిరుద్యోగులు తమకు జరుగుతున్న అన్యాయాలను ఎలిగెత్తి చాటారు. ఇక విసుగు చెంది స్వరాష్ట్రంలోనే తమ ఆకాంక్షలు నెరవేరుతాయని 1969లో తొలి తెలంగాణ ఉద్యమం నడిపి విద్యార్థులు అమరులు అయ్యారు. ఆ తర్వాత కూడా ఈ ప్రాంత విద్యార్థి, నిరుద్యోగులకు నష్టం జరగడాన్ని తట్టుకోలేక మలిదశ తెలంగాణ ఉద్యమంలో 1200మంది ఆత్మార్పణ చేసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్షను దేశానికి అర్థం అయ్యేలా చేశారు. ఇది చరిత్ర. కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు 2014 అయ్యాక కూడా నిరుద్యోగుల, విద్యార్థుల ఆకాంక్షలు ఆవిరై ఒక తరం భవిష్యత్తు నాశనం అయింది. వేసిన ఉద్యోగ ప్రకటనలు అయితే కోర్టు మెట్లు ఎక్కడంతోనే మొదటి దఫా ప్రభుత్వం పనితనం అయింది. రెండో దఫా ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు లీకేజీలతో గడిచింది. దీనితో విసుగు చెందిన నిరుద్యోగ, విద్యార్థి యువకులు మొన్న జరిగిన ఎన్నికలలో నూతన ప్రభుత్వం కోసం గత ప్రభుత్వాన్ని తిరస్కరించారు. ఇప్పటి ప్రభుత్వం గతంలో జరిగిన పొరబాట్లు జరగకుండా మొదటగా టిఎస్‌పిఎస్‌సి బోర్డ్‌ను ప్రక్షాళన చేశారు. ఇంకా టిఎస్‌పిఎస్‌లో ఖాళీగా వున్న ఉద్యోగాలను మొదటగా భర్తీ చేసిన తర్వాతే ఉద్యోగ ప్రకటనలు జారీచేయాలని అనుకున్నారు. వేసే ఉద్యోగ ప్రకటనలు కోర్టు మెట్లు ఎక్కకుండా జాగ్రత్త తీసుకోవాలి అని, ఉద్యోగ క్యాలెండర్ మానిఫెస్టోలో చేర్చారు. నోటిఫికేషన్ వచ్చాక మాత్రం ఒక సంవత్సరంలో పూర్తి అయ్యేలా జవాబుదారీ తనంతో, పారదర్శకతతో చేస్తారని ఎదురుచూస్తున్నారు. వివిధ ఉద్యోగ ప్రకటనలకు అర్హత వున్న అందరూ ఎగ్జామ్ రాసేలా సమయాన్ని ఇచ్చేలా ప్రణాళికతో నిర్వహించాలి. కానీ జరిగింది, జరుతుంది చూస్తుంటే నిరుద్యోగులకు అన్యాయం ఇప్పటికీ జరుగుతుంది అని తెలుస్తుంది. ఎందుకంటే గ్రూప్ 2ఎగ్జామ్‌ను పోస్టులు పెంచకుండా పరీక్ష నిర్వహించి వేశారు. గ్రూప్ 3 పోస్టులను కూడా పెంచలేదు. గ్రూప్ 1పరీక్షపై అనేక నీలి నీడలు వున్నాయి. దాదాపు 20 రకాల కేసులు హై కోర్టులో పెండింగ్‌లో వున్నాయి. కానీ కోర్టుకి అఫిడవిట్ వేయడం టీజీపిఎస్‌కి రాలేదు. అసలు సమస్య జి.ఓ. నెంబర్ 55ను తీసి వేసి జి.ఒ.నంబర్ 29ను తీసుకొచ్చి రిజర్వేషన్ సూత్రానికి విరుద్ధంగా ప్రిలిమ్స్‌లో పాస్ అయిన అభ్యర్థులను మెయిన్స్‌కి ఎంపిక చేశారు. ప్రిలిమ్స్ పరీక్షలో క్వశ్చన్‌లకు జవాబులు తప్పుగా ఇచ్చారని అభ్యర్థులు కమిషన్ దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా కూడా పట్టించుకోకుండా పబ్లిక్ సర్వీస్ కమిషన్ వ్యవహరించింది. ఇలా చేసే అప్పటి ఆంధ్రప్రదేశ్‌లో ఎపిపిఎస్‌సి 2011లో ఇచ్చిన గ్రూప్ 1 రెండు సార్లు మెయిన్స్ ఎగ్జామ్స్ నిర్వహించాల్సి వచ్చింది. ఇప్పుడు కూడా మెయిన్స్ ఎగ్జామ్స్‌పై పలు రకాల కేసులు వేయడం వలన వాటిని విచారణ చేసిన గౌరవ హైకోర్టు తీర్పును వెలువరిస్తూ మెయిన్స్ మూల్యాంకనం మళ్లీచేయాలని అది సాధ్యం కాకపోతే మళ్లీ మెయిన్స్‌ను నిర్వహించాలని తీర్పులో తెలియజేసింది. గత ప్రభుత్వంలో రెండు సార్లు ప్రిలిమ్స్‌ను రద్దు చేశారు. ఇప్పుడు ప్రిలిమ్స్ నిర్వహించిన అనేక అపోహలు, అనుమానాలు, అపార్థాలు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు తీరని మానసిక వేదన, ఆవేదనతో ఇబ్బంది పడ్డారు. కేస్‌లో అన్ని కోర్టు పరిధిలో పరిష్కరించాకే మెయిన్స్ ఎగ్జామ్ నిర్వహించాలని తమ బాధను, మూగ వేదనను ఎవరికి చెప్పాలో తెలియక మానసిక క్షోభను అనుభవిస్తూ మెయిన్స్ ఎగ్జామ్స్ రాశారు. ప్రభుత్వం ఒకరకంగా యుద్ధ ప్రాతిపదికన గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లను పరీక్షలు నిర్వహించి, రిజల్ట్స్ ప్రకటించి అపాయింట్మెంట్ ఆర్డర్లు ఇచ్చింది. కానీ గ్రూప్ 1 విషయంలో కూడా ఎగ్జామ్ నిర్వహించాలి అనుకుందే కానీ నిరుద్యోగుల అపోహలను గుర్తించలేకపోయింది. ప్రభుత్వ తప్పు ఇక్కడ లేకున్నా టీజిపిఎస్ ఏం చేస్తున్నట్టు?ఎన్ని ప్రభుత్వాలు మారిన ఎందరు చైర్మన్‌లు మారిన కూడా ఈ అవకతవకలకు ముగింపు పలకలేరా?గత ప్రభుత్వం లాగే ప్రతిదీ కోర్టు మెట్లు ఎక్కితే జాబ్ క్యాలెండర్ వేసి ఉద్యోగాలను ఎలా భర్తీ చేస్తారు. వీటి అని అన్నిటికీ పబ్లిక్ సర్వీస్‌కమిషన్ బాధ్యత వహించాలి. అనుమానాలు, అపోహలను తొలగించాల్సిన బాధ్యత రాజ్యాంగ సంస్థ అయిన పబ్లిక్ సర్వీస్ కమిషన్‌పై వుంది. ప్రభుత్వం కూడా తగిన చొరవ తీసుకోవాలి. గత ప్రభుత్వ తప్పులను ఈ ప్రభుత్వం కూడా చేస్తే ఇక నిరుద్యోగుల ఆకాంక్షలు ఎవరు తీర్చాలి? ఇంకా ఎన్ని శతాబ్దాలు ఈ అన్యాయం చూస్తూ వుండాలి?ఇప్పటికే ఒక తరానికి అన్యాయం జరిగింది. ఇంకో తరానికి అదే జరుగుతుంది. నిరుద్యోగుల జీవితాలు గత 12 సంవత్సరాలలో తల కిందులు అయ్యాయి. నిరుద్యోగులు గ్రామ గ్రామం తిరిగి ప్రజలలో చైతన్యం కలిగించి ఈ ప్రభుత్వ ఏర్పాటులో తగు కృషి చేసిన ఈ రాష్ట్ర నిరుద్యోగులకు కొత్తగా ఏర్పాటు అయిన ప్రభుత్వంలో కూడా తగిన న్యాయం ఇప్పటికీ జరగట్లేదు. ఇప్పటికి అయిన ప్రభుత్వం, మేధావులు మౌనం వీడి జరుగుతున్న పొరపాట్లను సరిచేయాల్సిన తక్షణఅవసరంవుంది. అవసరం అయితే నిరుద్యోగులతో మీటింగ్ ఏర్పాటు చేసి వారి అభిప్రాయాలు ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. ఇవి అన్నీ జరిగేలా నిరుద్యోగుల జీవితాలలో మార్పు వచ్చేలా చేస్తారు అని యావత్తు తెలంగాణ విద్యార్థి, నిరుద్యోగ యువకులు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే ఆరు గ్యారంటీల లో నిరుద్యోగ భృతి అమలు చేయకున్నా, ప్రభుత్వ ఉద్యోగాల గ్యారంటీ ఇస్తే చాలు. •



# తౌసిఫ్ అహ్మద్‌కు ఇన్నోవేటర్ పురస్కారం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు13, ప్రభాతవార్త: వర్సిటీలోని డాక్టర్ వైఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్లేస్‌మెంట్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం.డి తౌసిఫ్ అహ్మద్‌కు ఇన్నోవేటర్ రివార్డు లభించింది. హైద్రాబాద్‌లోని టి-హబ్‌లో జరిగిన ఫస్ట్ జెన్ ఇన్నోవేషన్ సమ్మిట్ -2025లో తౌసిఫ్ అహ్మద్‌కు ఇంటెలెక్చువల్ ప్రాపర్టీ అండ్ ఇన్నోవేటివ్ ప్రాజెక్ట్ అండర్100 కింద 1000యూరోలు రివార్డుగా అందుకున్నారు. యూకెకి చెందిన ఫస్ట్ జెన్ యెనైటెడ్ కింగ్‌డమ్



ఫౌండర్, సిఇఓ ఫిలిప్ అస్యూమ్స్, ఐఇస్ మేనేజింగ్ డైరెక్టర్ రాజ్ వంగపండుల చేతుల మీదుగా రివార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఏఎన్‌యు తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జ్ రెక్టర్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.లింగరాజులు తౌసిఫ్ అహ్మద్‌ను అభినదించారు. భవిష్యత్‌లో మరిన్ని రివార్డులు, అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంలో కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపీకృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి, మెకానికల్ విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ బి.పూర్ణచంద్రరావు, డాక్టర్ వి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి ప్రీ-ఆర్‌డిసి శిబిరానికి ఇంజనీరింగ్ విద్యార్థిని ఎంపిక

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు13, ప్రభాతవార్త: వర్సిటీ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల సిఎస్ఇ విభాగానికి చెందిన 3వ ఏడాది విద్యార్థిని ఎస్.హర్షిత శివాని ఎంపికయ్యారు. సికింద్రాబాద్‌లో జరిగే ఈ శిభిరానికి ఎంపికవ్వడం పట్ల ఏఎన్‌యు తాత్కాలిక వీసి ఆచార్య కె.గంగాధరరావు, ఇన్‌చార్జ్ రెక్టర్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్, ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.హెచ్.లింగరాజులు అభినందించారు. ఈ సందర్భంలో కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ ఎం.గోపీకృష్ణ, డాక్టర్ డి.చంద్రమౌళి, సిఎస్ఇ



విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ కె. చైతన్య, ఎన్‌సిసి ఆఫీసర్ డాక్టర్ వి.బాలాజీ, ఏఐయంఎల్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.సతీష్‌కుమార్, డాక్టర్ .పూర్ణచంద్రరావు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా హర్షిత మాట్లాడుతఊూ ఎన్‌సిసి ద్వారా క్రమశిక్షణ, నాయకత్వం, జట్టుగా పనిచేయడం వంటి విలువులు నా ఎదుగుదలకు మార్గాలుగా ఉన్నాయన్నారు. 25(ఎ) బిఎన్, ఎఆన్ఎ కెప్టెన్ డా.వి.బాలాజీ ఎంతో ప్రోత్సహించారని అందుకు ప్రతీ ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## నేటి నుంచి గ్రంథాలయ వారోత్సవాలు

తుళ్ళూరు,నవంబర్ 13,ప్రభాతవార్త : తుళ్ళూరు శాఖా గ్రంధాలయంలో ఈనెల 14నుంచి 20వ తేది వరకు జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంధాలయాధికారి పాలడుగు భాగ్యలత గురువారం తెలిపారు.14న జవహర్‌లాల్ నెహ్రు జయంతి-బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన,పుస్తక పఠనం ప్రాముఖ్యత,16న గ్రంధాలయోద్యమంలో పాల్గొన్న డాక్టర్ ఎస్ఆర్ రంగనాధన్,అయ్యంకి వెంకటరమణయ్య,పాతూరి నాగభూషణం తదితరుల సంస్మరణ,17న పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలు,అమరావతి రాజధాని ఉద్యోగ అవకాశాలపై చర్చ,18న రహదారి భద్రత,పర్యావరణ పరిరక్షణపై వ్యాసరచన పోటీ,డ్రాయింగ్ పోటీలు,19న మహిళా దినోత్సవం సందర్భంగా ఇందిరాగాంధీ సంస్మరణ కార్యక్రమం అనంతరం బాలికలకు రంగవల్లి,మెహందీ పోటీలు,20న అక్షరాశ్యత దినోత్సవం,గ్రంధాలయ వారోత్సవాలు ముగింపు,బహుమతి ప్రదానం ఉంటుందని భాగ్యలత తెలిపారు.విద్యార్థులు గ్రంధాలయ వారోత్సవాల్లో పాల్గొనాలని కోరారు.

## 16నుంచి ప్రతి ఆదివారం భరతమాత పూజాదినోత్సవ వేడుకలు

గుంటూరు కల్చరల్,నవంబర్ 13,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీపద్మావతి కళ్యాణ మండపం వేదికగా సంస్కార భారతి అధ్యక్షులు ఇంద్ర శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో భరతమాత పూజాదినోత్సవ వేడుకలు నవంబర్ 16నుంచి జనవరి 25వ తేది వరకు ప్రతి ఆదివారం పాఠశాల విద్యార్థులకు,కళాశాల విద్యార్థులకు,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులకు వివిధ రంగాల్లో పోటీలు నిర్వహించి జనవరి 26వ తేదిన బహుమతి ప్రదానం చేయనున్నట్లు ఇంద్ర శ్రీధర్‌బాబు తెలిపారు.సాంప్రదాయ కళలు చిత్రలేఖనం,చిత్రాలకు రంగులు వేయడం,వేమన,శతకపోటీలు,సూర్య నమస్కారాలు,దేశభక్తిగీతాలు,బృంద నృత్యాలు,సంగీత వాయిద్య పోటీలు,బృంద గీతాల పోటీల్లో ప్రతిఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## చర్చిలో పని చేసే ఫాస్టర్లకు, మసీదుల్లో పని చేసే ఇమామ్‌లకు ప్రభుత్వం గౌరవ వేతనం రాజ్యాంగా స్ఫూర్తికి విరుద్ధం

### శివసేన రాష్ట్ర అధ్యక్షుడు వినోదుల నరసింహారావు

గుంటూరు వెస్ట్, నవంబర్ 13, ప్రభాతవార్త:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శివసేన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారుల సమావేశంలో శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు మాట్లాడుతూ చర్చిలో పని చేసే ఫాస్టర్లకే, మసీదు లలో పని చేసే ఇమాములకు మన రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం ఇవ్వడం రాజ్యాంగా స్ఫూర్తికి విరుద్ధమైన చర్య అని అన్నారు. మన రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత చర్చి ఫాస్టర్లకి, మసీదు లలో నమాజ్ చేసుకొనే ఇమాములకు నెలనెలా జీతాలు ఇవ్వడం చాలా దారుణమయినటువంటి చర్య అని తీవ్రంగా మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే చర్చ్ లను, మసీదు లను కలిపి ఒక ప్రభుత్వ శాఖ ను ఏర్పాటు చేసి వాటి ఆస్తులను ఆ శాఖ లో కలిపేయాలని అదేవిధంగా హిందువులకు కూడా ఒక శాఖ ను ఏర్పాటు చేయాలని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు డిమాండ్ చేశారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఫాస్టర్ల జీతాలను ఇవ్వడం గురించి రాష్ట్రపతి గారి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.ఇప్పటికైనా ఈ చర్యను ఆపని పక్షమున రాష్ట్రంలో ఉన్న హిందు నాయకులతో శివసేన పార్టీ కలిసి భారీ స్థాయిలో ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నామని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్సేన్‌నగర్ లో రూ.1.30 లక్షలతో లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి శంకుస్థాపన

గుంటూరు వెస్ట్, నవంబర్ 13,ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో అభివృద్ధి శకం ఆరంభమైందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. స్థానిక హుస్సేన్ నగర్ లో రూ.1.30 లక్షలతో సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ఐదేళ్లలో ఈ ప్రాంతాలకు రావాలంటే కనీసం ఆటోవాలాలు కూడా భయపడే పరిస్థితి ఉండేదని, రోడ్లు అధ్వానంగా మారాయని పేర్కొన్నారు. గుంతలు కూడా పూడ్చకుండా ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. కేవలం ఏడాది కాలంలోనే అన్ని ప్రాంతాల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రాంతాల వారీగా ప్రాధాన్యతాక్రమంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం ప్రారంభమైందని సీఎం చంద్రబాబు నాయుడు విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో పెట్టుబడులు వరదల ప్రవహిస్తున్నాయని తెలిపారు గత ఎన్నికల్లో చెప్పిన విధంగా రాష్ట్రంలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పన దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో జాబ్ మేళాల ద్వారా ఇప్పటికే వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని వెల్లడించారు. కార్యక్రమంలో మల్లెంపూడి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు సూరె శ్రీనివాస్, పుట్టగంటి వెంకటేశ్వర్లు, ఖాజా గరువప్ప, షాజన్, మీరవలి, అలీ, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అడవి తక్కెళ్ళపాడు 'రాజీవ్ గృహకల్ప' సముదాయంలో కమిషనర్ పర్యటన

గుంటూరు నగరపాలక సంస్థ, నవంబర్ 13, ప్రభాతవార్త: గుంటూరు నగరపాలక సంస్థ అడవితక్కెళ్లపాడులోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో నివాసితులు ఎదుర్కొంటున్న త్రాగునీరు, పారిశుధ్య సమస్యలను వారం రోజుల కాలపరిమితితో శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులకు స్పష్టం చేశారు. గురువారం కమిషనర్ రాజీవ్ గృహకల్ప సముదాయాన్ని, పువ్వులపల్లి సుందరయ్య కాలనీలో అసంపూర్తిగా ఉన్న రోడ్లను, విద్యా నగర్, అంకిరెడ్డిపాలెంల్లో అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించి, తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అడవితక్కెళ్లపాడు రాజీవ్ గృహకల్ప సముదాయంలో త్రాగునీటి ట్యాంక్ కి ఎక్కించి, ఫ్లాట్ లకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఏఈని ఆదేశించారు. ట్యాంక్ కి ఎక్కించేప్పుడు ఎవరైనా నేరుగా పైప్ లైన్ కి అనధికారంగా కనెక్షన్ తీసుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి బ్లాక్ లో నివాసితులకు త్రాగునీటి సరఫరా నిర్వహణపై వివరాలు తెలిపి ఒకరికి బాధ్యత అప్పగించాలన్నారు.

# గుంటూరు వార్త



## ఘనంగా గుంటూరు 'పశ్చిమ' టీడీపీ కమిటీల ప్రమాణ స్వీకారం

గుంటూరు వెస్ట్, నవంబర్ 13, ప్రభాతవార్త: గుంటూరు జిల్లా టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ డివిజన్ కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్వయంగా కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మేయర్ కోవెలమూడి రవీంద్ర, దేగల ప్రభాకర్, మల్లె ఈశ్వర్ రావు, నియోజకవర్గ పరిశీలకులు సింహాద్రి కనకాచారి తదితరులు హాజరయ్యారు.తొలుత తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించి, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి పార్టీ నేతలను ఉద్దేశించి మాట్లాడుతూ అనుకోని అవకాశంతో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో అడుగు పెట్టాను. అడుగుపెట్టినప్పటి నుంచి ప్రజల నమ్మకం, తెలుగుదేశం పార్టీ గొప్పతనం కలిసినప్పుడే నేను ఏదైనా చేయగలను అనే ధైర్యం వచ్చింది. 50 సంవత్సరాల రాజకీయ అనుభవం లేకున్నా, తల్లిదండ్రులు లేదా తాతలు ఎమ్మెల్యేలు కాకపోయినా కేవలం ఒకటిన్నర సంవత్సరంలోనే గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో విశేష అభివృద్ధి చూపించగలిగాం. ఇది ప్రజల నమ్మకం, కార్యకర్తల కృషి ఫలితం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ప్రజలతో మమేకమవ్వడం, కార్యకర్తలతో నిరంతరం కలసి ఉండటం తన ధ్యేయమని, ఇందుకోసం ప్రతి మంగళవారం మహిళల గ్రీవెన్స్ డే, బుధవారం కార్యకర్తలతో ముఖాముఖి, గురువారం ఫీల్డ్ విజిట్స్, శుక్రవారం గ్రీవెన్స్ డే కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరిస్తున్నాను. ప్రజలతో ఎప్పుడూ మమేకమయ్యే నాయకుడికి ఎప్పటికీ ఓటమి రాదు" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. కార్యకర్తలతో నేరుగా మమేకమయ్యే వేదికగా ప్రతి బుధవారం "కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "మీరు ఎప్పుడైనా నాతో నేరుగా మాట్లాడవచ్చు, మూడో వ్యక్తికి ఆస్కారం ఇవ్వకండి. విభేదాలు వస్తే మనం మనం





కూర్చొని మాట్లాడుకోవాలి. ఒకరి మీద ఒకరికి ఉన్న అభిప్రాయ భేదాలను సయోధ్యతో పరిష్కరించుకోవాలి" అని పిలుపునిచ్చారు.ఒక్క వ్యక్తి ఓటమికి కారణం అవ్వొచ్చు కానీ గెలుపుకి ఎప్పుడూ టీమ్ వర్క్‌నే కారణం అవుతుంది. పార్టీ బలంగా ఉండాలంటే మనమంతా కలసి ఐక్యంగా ఉండాలి" అన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కంచుకోట అని, అయితే ఇక్కడ ఒక సవాలు ఉందని -"ఇప్పటి వరకు ఒకసారి గెలిచిన ఎమ్మెల్యే మళ్లీ గెలవలేకపోయారు, ఈ చరిత్రను మనం మార్చాలి. గతంలో సాధించిన 55 వేల మెజారిటీని మళ్లీ ఫిక్స్ చేద్దాం, మన కృషితో, మన ఐక్యతతో తిరిగి అదే రికార్డు సృష్టిద్దాం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ పదవి అంటే పెత్తనం కాదు బాధ్యత, నాయకత్వం అంటే అహంకారం కాదు ఆశయం" అని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ఆశయాలు, విలువలు, ప్రజాసేవకు కట్టుబడి పనిచేసే పార్టీ అని తెలిపారు. పార్టీ దిశానిర్దేశం మేరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేసి, కొత్త నాయకత్వాన్ని తీసుకురావడం జరిగిందని ఆమె చెప్పారు. డివిజన్ అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జు, బూత్ ఇంచార్జు, యూనిట్ ఇంచార్జుకు ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించామని వివరించారు. ఈ కమిటీలను ఏర్పాటుచేయడంలో గత నాలుగు నెలలుగా విస్తృతమైన కసరత్తు జరిపి, సీనియర్ నాయకుల సలహాలు, సూచనలు తీసుకున్నామని తెలిపారు. కష్టకాలంలో పార్టీతో నిలిచిన నాని గారు వంటి పెద్దల మార్గదర్శకత్వంతో పాత నాయకత్వం, కొత్త తరాన్ని సమన్వయంగా మేళవించి ఎటువంటి అసంతృప్తి లేకుండా కమిటీలను ఏర్పాటు చేశామని చెప్పారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు గారు కొత్త తరానికి అవకాశాలు ఇస్తూ కొత్త నాయకత్వాన్ని తయారు చేస్తున్నట్లే, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కూడా అదే విధానం అమలులో ఉందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ బలం కార్యకర్తలు, వారి నాయకత్వం అని, వారందరికీ దిశానిర్దేశం ఇచ్చి పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

## ఘనంగా గుంటూరు తూర్పు' టిడిపి కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం

గుంటూరు వెస్ట్, నవంబర్ 13,ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీకి కేడరే బలం, బలగమని, నాయకులను తయారు చేసే ఫ్యాక్టరీ టీడీపీఅని స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి అన్నారు. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ విజన్ కమిటీ, బూత్, క్లస్టర్, యూనిట్ ఇన్చార్జి కమిటీల ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి మాట్లాడుతూ రాక్షసపాలన ముగిసిందని, మంచి పాలన వచ్చిందని అన్నారు. సీఎం చంద్రబాబు



నాయుడు చెప్పిన మాట చెప్పినట్లు అమలు చేయడంతోనే ధైర్యంగా ప్రజల మధ్యకు వెళుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా చెప్పింది ఒకటి చేసేది మరొకటి మాదిరిగా లేదని స్పష్టం చేశారు. అమ్మఒడి పేరుతో తల్లిదండ్రులను మోసం చేసిందని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ఒకటో తేదీన పింఛన్లు, ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా ఇంటికి వెళ్లి పింఛన్ అందించిన చరిత్ర ఎక్కడైనా ఉందా ? అని ప్రశ్నించారు. ఆర్టీసీ బస్సు చూస్తే మహిళల మోములో చిరునవ్వు కనిపిస్తోందన్నారు. అన్న క్యాంటీన్లతో తృప్తిగా భోజనం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్త అని చెప్పుకోవడానికి గర్వపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీఐసీసీ చైర్మన్ దేగల ప్రభాకర్, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, టీడీపీ సీనియర్ నాయకులు రాజా మాస్టర్, సిద్ధాబత్తుని చిట్టిబాబు, డిప్యూటీ మేయర్ షేక్ సజీలప్రసంగించారు.

## మాతృ మరణాల నివారణకు ప్రాధాన్యత: కలెక్టర్ అన్సారియా

గుంటూరు వెస్ట్, నవంబరు 13, ప్రభాతవార్త : జిల్లాలో మాతృ మరణాలు సంభవించకుండా గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా వైద్య అధికారులు ఆరోగ్య, ఆశా, ఎం.ఎల్.హెచ్.పీలు సమన్వయంతో నిరంతరం విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు. మాతృ మరణాల నివారణే ప్రాధాన్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని స్పష్టం చేశారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి మాతృ మరణాల సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలో 2025 మే నుండీ అక్టోబర్ వరకు జరిగిన 8 మాతృ మరణాలకు సంబంధించిన పూర్తి వివరాలు సంబంధిత ప్రాథమిక కేంద్రాల వైద్య అధికారులు, చికిత్స అందించిన వైద్యులు, కమిటీ సభ్యులు, మరణించిన మహిళల కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ కు



వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైరిస్కు గర్భిణీ స్త్రీలను, డాక్టర్లు, సూపర్వైజర్లు, ఆరోగ్య కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు నిరంతరం పర్యవేక్షి స్తూ ఉండాలని చెప్పారు. ఆరోగ్య పరీక్షలు, పౌష్టికాహారం ప్రాధాన్యత, రక్తహీనత నివారణపై అవగాహన కల్పించాలన్నారు. రక్త పోటు విషయంలో గర్భవతులను చైతన్యం చెయ్యాలని, ప్రతి హై రిస్క్ ఎ.ఎన్.సీ ని తప్పక ట్రాక్ చేసి సుఖ ప్రసవం అయ్యేవిధంగా చూడాలని సూచించారు.
హై రిస్క్ ఎ.ఎన్.సీ ల లిస్ట్ లను జిల్లా స్థాయి ఆసుపత్రులకు కీ షేర్ చెయ్యాలని, ట్రీట్ మెంట్ ప్రోటో కల్స్ అల్ హయ్యర్ సెంటర్స్ పాటించాలన్నారు. చికిత్సకు సంబంధించిన డాక్యుమెంట్లు సక్రమంగా నిర్వహణ, పర్యవేక్షణ చేయాలని, తప్పులు లేకుండా నివేదికలు రాయాలని, ప్రైవేట్ హాస్పిటల్ నిర్వాహకులను ఆదేశించారు. ప్రైవేట్ హాస్పిటల్ లు హై రిస్క్ కేసుల పరిస్థితి ఎప్పటికప్పుడు రోగి సంబంధికులకు వివరించాలన్నారు. మాతృ మరణాల నివారణ మన అందరి బాధ్యత అని, క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది నుంచి జిల్లాస్థాయి వైద్యాధికారులు, అంగన్వాడి వర్కర్లు సమష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. విజయలక్ష్మి ్మ, డి సి హెచ్ ఎస్, డాక్టర్ రంగారావు, ఐసిడిఎస్ పి.డి ప్రసూన, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఏఎస్ శ్రావణ్ బాబు ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ రోహిణి రత్నశ్రీ, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ దాసరి శ్రీనివాసులు, కమిటీ సభ్యులు డా. అరుణ, డాక్టర్ రాధికారాయుడు, , డాక్టర్ ఉషారాణి, డాక్టర్ బుచ్చిబాబు, డాక్టర్ ప్రియాంక , డాక్టర్ భార్గవ్, శ్రీధర్ రెడ్డి , పట్టణ ఆరోగ్య కేంద్రం మరియు రూరల్ పీ.హెచ్.సీ వైద్యాధికారులు, సిబ్బంది, ఐసిడిఎస్, సి.డి.పి.ఓ,సూపర్వైజర్లు మరియు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన జెసి

గుంటూరు వెస్ట్, నవంబరు 13, ప్రభాతవార్త : పొన్నూరు మండలం మామిళ్ళపల్లిలో పంట పొలాలను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ గురువారం పరిశీలించారు. పొన్నూరు మండలం మామిళ్ళపల్లి గ్రామాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించారు. మామిళ్ళపల్లి గ్రామములో ఈ పంట ఖరీఫ్ 2025 సంవత్సరమునకు సూపర్ వైజరీ చెక్ క్రింద కేటాయించిన, పంట పొలాలను విజిట్ చేసి ఈ పంట నమోదు సక్రమంగా చేశారా? లేదా? పరిశీలించడం జరిగింది. వరి పంట కోత దశకు వచ్చినది,



కావున రైతులతో ముఖాముఖి మాట్లాడి, గత సంవత్సరం ఏ ధరకు రైతులు అమ్ముకున్నది?, గోతాలు రైస్ మిల్లర్స్ సప్లై చేస్తున్నారా? ట్రాక్టర్లు లేదా లారీలు ధాన్యం తరలించడానికి ఎన్ని వున్నవి, వాటికి జిపిఎస్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నారా? రైతు సేవ కేంద్రాలలో తేమశాతం పరీక్ష చేసే మిషన్లు అన్ని క్యాలిబ్రేషన్ చేయించుకొని రెడీగా పెట్టుకున్నారా? మొదలగు విషయాలన్నింటిని స్థానిక వ్యవసాయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. స్థానిక తాహాశీల్దారు, మండల వ్యవసాయ అధికారి ఇద్దరు కలిసి అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున రైతులకు ధాన్యం కొనుగోలు గురించి అవగాహన కల్పించాలని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకొని నష్టపోకుండా ఉండాలని రైతులను కోరారు, గన్నీ బ్యాగ్స్ కూడా మిల్లర్స్ తో మాట్లాడి అన్ని ఖిలీరీ లలో అందుబాటులో ఉంచాలని తాహాశీల్దారును ఆదేశించినారు. రైతులని అడిగి గత సంవత్సరం బయట బ్రోకర్లకు బస్తా 1450 తక్కువ ఎందుకు అమ్ముకున్నారు అని అడిగారు రైతులు మాకు గత సంవత్సరం కోత దశలో వచ్చిన అకాల వర్షాలు, తుఫాన్లుకు తేమశాతం 2430 వరకు ఉండగా, వాటిని ఎండబెట్టుకోవడానికి తగిన సౌకర్యాలు లేవని తెలిపినారు. తేమశాతం 17 వచ్చే వరకు ఎండబెట్టుకోవడానికి మాకు టార్పాలిన్ పట్టాలను సబ్సిడీపై అందించాలని కూడా రైతులను జేసీ కోరారు. అనంతరం పొన్నూరు లో గల పాయింట్ ను ఆకస్మికంగా సందర్శించి అక్కడ ఉన్న స్టాకులను వెయిమెంట్ ప్రకారం ఎలా పంపుతున్నారో అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పొన్నూరు పట్టణంలోని ఆఫబి షాప్ నెంబరు 8 వ షాపును సందర్శించి అక్కడ ప్రజలకు ఏ విధంగా సరుకులు సరఫరా చేస్తున్నారో అని అక్కడకు వచ్చిన ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహాశీల్దారు మహ్మద్ జియావుల్ హక్ , మండల వ్యవసాయ అధికారి ఆర్. వెంకటేశ్వరావు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఆర్.వి.ఆర్ అండ్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో సందడిగా 'కార్తీక శోభ'

గుంటూరు విద్య ప్రభాతవార్త: కార్తీక మాసం భారతీయ సంస్కృతికి ప్రతిబింబమని, ఆధ్యాత్మికత మనసుకు ప్రశాంతతను అందించి, జీవితానికి వెలుగు ప్రసాదిస్తుందని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటన ద్వారా తెలిపారు.కార్తీక మాసం సందర్భంగా ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో



బుధవారం నాడు కళాశాల "ఉమెన్స్ వెల్ఫేర్ కమిటీ" ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వాతావరణంలో "కార్తీక శోభా" కార్యక్రమం సందడిగా నిర్వహించారు. విద్యార్థినులు భక్తి భావంతో, సృజనాత్మక ప్రతిభతో కార్తీక మాసానికి సంబంధించిన సాంప్రదాయ చిహ్నాలు, దీపాల అలంకరణలు, దేవతా చిత్రాలతో అద్భుతమైన రంగోలీలు రూపొందించారు. ఇలాంటి పోటీలు విద్యార్థులలో సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడమే కాకుండా, కళాత్మక ప్రతిభను వెలికితీసే వేదికగా నిలుస్తాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు.
ఈ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థినులకు కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె.రవీంద్ర గారి చేతుల మీదుగా ప్రోత్సాహక నగదు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల "ఉమెన్స్ వెల్ఫేర్ కమిటి" కన్వీనర్ డా.కె.రాధారాణి పర్యవేక్షి ంచారు.

## అడవి తక్కెళ్ళపాడు 'రాజీవ్ గృహకల్ప' సముదాయంలో కమిషనర్ పర్యటన

పొన్నూరు, నవంబరు 13,ప్రభాతవార్త: బార్ అసోసియేషన్ సినియర్ న్యాయవాది కోటంరాజు శేష చంద్ర మౌళేశ్వరరావు(79) గురువారం మధ్యాహ్నం వృద్ధాప్యం వల్ల పరమపదించారు. పొన్నూరు మండలం, ములుకుదురు గ్రామానికి చెందిన కోటం రాజు శేష చంద్రమౌళేశ్వరరావు 1976నుంచే న్యాయవాదిగా నేటి వరకు కొనసాగుతూ మరణించారు. గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది బద్దేపూడి రాధాకృష్ణమూర్తి వద్ద జూనియర్ న్యాయవాదిగా చేరిన కోటంరాజు అంచెలంచెలుగా ఎదిగారు. సివిల్, క్రిమినల్ కేసులు వాదించడంలో ఈయనకు ఈయనే సాటి. మాజీ ఎమ్మెల్యేలు చిట్టినేని వెంకట్రావు, డాక్టర్ తిరువాయిపాటి వెంకయ్య, న్యాయ సలహాదారుగా పనిచేశారు.

## తప్పుదోవ పట్టిస్తే శిక్ష తప్పదు : ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త నవంబర్13//సమాజానికి మంచి చేయడం కోసం పోలీస్ శాఖ పనిచేస్తుందని, ఎవరైనా పోలీస్ శాఖని ఛాలెంజ్ చేస్తే వారిని తప్పక అణచివేసే కార్యక్రము చేపడతామని గుంటూరు జిల్లా ఎస్పీ హెచ్చరించారు/ ..రౌడీ మూకలను నియమించుకుని, పథకం ప్రకారం తన కారుని తానే ధ్వసం చేయించి సర్కిల్ ఇన్స్పెక్టర్ పై నిందలు వేయడమే కాకుండా, వారిపై కేసు నమోదై విధంగా చిత్రీకరించిన బి.ఆర్.కె న్యూస్ రిపోర్టర్ ని అతనికి సహకరించిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. వివరాల్లోకి వెళితే గత 10 రోజుల క్రితం పట్టాభిపురం పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రి10 గంటల సమయం లో కన్నెగంటి అరుణ్ బాబు



బి.ఆర్.కె న్యూస్ రిపోర్టర్ అనే అతను డయల్ 112 ఫోన్ చేసాడు.కృష్ణా నగర్ లోని తన ఇంటి వద్దకు ఎవరో ముగ్గురు వ్యక్తులు వచ్చి సి.ఐ మాతంగి శ్రీనివాసరావు పంపించారని చెప్పి బయట ఉన్న షిఫ్ట్ డిజైర్ కారు అద్దాలు పగలకొట్టరని తెలిపారు.కాల్ స్వీకరించిన పట్టాభిపురం పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి అక్కడ పరిశీలించి విచారించారు.ఎవరో ముగ్గురు వ్యక్తులు వచ్చి అరుణ్ బాబు గురించి అడిగి కారు అద్దాలు ధ్వంసం చేసి వెళ్లారని వాచ్ మ్యాన్ తెలిపాడు.ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్పీ ఆధ్వర్యంలో సి.ఐ,సిబ్బంది దర్యాప్తు కొనసాగించారు.దర్యాప్తులో తేలిన విషయాలు ఇలా ఉన్నాయి సి.సి.పుటేజీలు అన్ని క్షుణ్ణంగా పరిశీలించిన మీదట బి.ఆర్.కె న్యూస్ రిపోర్టర్ కొంతమంది వ్యక్తుల్ని కూడబెట్టుకుని తన కారుని తానే ధ్వంసం చేసుకుని పోలీసులకు తప్పుడు సమాచారం అందించాడని తేలింది. దీంతో దాడిలో పాల్గొన్న వారిని అదుపులోకి తీసుకుని విచారించగా తమకు కొంత నగదు ఇచ్చినట్లు వారు దాడికి పాల్పడినట్టు విచారణలో వెల్లడించారు.ఈ దాడిలో పాల్గొన్న. వారిలో బడే జగదీష్, మేడ సంపత్ కుమార్,ఆదర్శ బాబు,ప్రసన్న రెడ్డి,సాయి బాబు వీరిని అధికారులు రిమెండ్ కు తరలించనట్టు ఎస్పీ వివరించారు. అరుణ్ బాబు పై గతంలో 9కేసులు ఉన్నట్లు తెలిపారు.ఎస్పీ హెచ్చరిక.... ప్రజలను,ప్రభుత్వ ఉద్యోగుల పై బెదిరింపులకు పాల్పడితే,పోలీసులపై ఛాలెంజ్ లు విసిరితే ఉపేక్షించేది లేదని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అంతేకాకుండా మీడియా ముసుగులో దందాలకు పాల్పడిన తీవ్ర పరిణామాలు ఎదుర్కొంటారని ఉద్ఘాటించారు

## పేకాటరాయుళ్ల అరెస్టు

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త నవంబర్13: రెండు వేర్వేరు ప్రాంతాల్లో పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించి 12 మంది అదుపులోకి తీసుకున్నారు.వారి వద్ద నుండి07 ద్విచక్ర వాహనాలు, 12 సెల్ ఫోన్లు స్వాధీనం, రూ.13,200/ నగదు స్వాధీన పరుచుకున్నట్టు పోలీసు అధికారులు తెలిపారు.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశాల మేరకు స్పెషల్ టాస్కోర్స్ సిబ్బంది



దాడులు నిర్వహించరు.బుధవారం అర్ధరాత్రి చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని శేకూరు గ్రామ శివారు పొలాల్లో.. పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారంతో ఎస్పీ ఆదేశాల మేరకు శీతీ ది। దిశానిర్దేశంతో చేబ్రోలు ఎస్సై వీర నారాయణ సహాయంతో ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న 05 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, 06 సెల్ ఫోన్లు, 03 ద్వి చక్ర వాహనాలు స్వాధీనం చేసుకుని, రూ.7,500/ నగదు సీజ్ చేసి, తదుపరి చర్యల నిమిత్తం చేబ్రోలు పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.

## రుక్మిణమ్మకు ఘననివాళి



చిలకలూరిపేట, నవంబర్ 13, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల గోపి సోదరి రామాయణం రుక్మిణమ్మ బుధవారం స్వర్గస్తులైనారు, పట్టణంలోని గాంధీపేట నందు గల నివాసం వద్ద ఉంచిన వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



చిలకలూరిపేట, నవంబర్ 13, ప్రభాత వార్త: చిలకలూరిపేట నియోజకవర్గం, రూరల్ మండలం నాగభైరవవారిపాలెం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొత్తా మోహనరావు తండ్రి కొత్తా చిన్న సుబ్బారావు పెద్దకర్మ కార్యక్రమానికి హాజరై, నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు. తెలుగుదేశం పార్టీ నాయకులు షేక్ కరీముల్లా , నెల్లూరి సదాశివరావు , జవ్వాజి మదన్ , బండారుపల్లి సత్యం మరియు మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు...

## పేటలో బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్‌కు ప్రజలు దరఖాస్తు చేసుకోవాలి: మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి

చిలకలూరిపేట, నవంబర్ 13, ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పురపరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు, అనధికారంగా నిర్మించినభవనాలను రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం బిల్డింగ్ పీనలైజేషన్ స్కీమ్(బి.పి.యస్.-2025) ద్వారా కల్పించబడిందని చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. హరిబాబుతెలిపారు. సమీపంలో జారీ చేసిన జి.ఓ.యమ్.యస్.నెం.225, తేదీ 12.11.2025 ప్రకారం, ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ లోపు నిర్మించిన భవనాలను మాత్రమే అపరాధ రుసుము చెల్లించి రెగ్యులరైజ్ చేసుకోవచ్చని ఆయనపేర్కొన్నారు. జి.ఓ. జారీ చేసిన తేదీ నుండి 120 రోజుల లోపు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు తెలిపారు.ఇక నివాస భవనాల ఎత్తు 18 మీటర్లకు,వాణిజ్య భవనాల ఎత్తు 15 మీటర్లకు మించినట్లయితే ఫైర్ యన్.ఓ.సి. ([illegible]) తప్పనిసరిగా సమర్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.అలాగే 31.08.2025 తరువాత నిర్మించిన భవనాలకు ఈ పథకం వర్తించదని స్పష్టంచేశారు. తప్పుడుసమాచారంతో దరఖాస్తు చేసుకునే ఇంజనీర్ల లైసెన్సులను రద్దు చేసే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ అనధికారభవనాలను చట్టబద్ధం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

## క్షేత్రస్థాయి నుండి పార్టీను పటిష్టపర్చండి

కొల్లిపర,నవంబరు 13 ప్రభాతవార్త: క్షేత్రస్థాయి నుండి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని పటిష్టపర్చాలని మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పిలుపునిచ్చారు.గురువారం రాత్రి మండల కేంద్రం కొల్లిపర పాల ఉత్పత్తిదారుల కళ్యాణ మండపంలో జరిగిన కోటి సంతకాలు..నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి



అధ్యక్షతన జరిగిన సభలో శివకుమార్ మాట్లాడుతూ నాయకులు కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసే పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కృషి చేయాలన్నారు.మెడికల్ కాలేజీలు ప్రవేటీకరణ చేసే పేదలకు ..రోగులకు వైద్యం అందకుండా పోతుందన్నారు.పీపీపీ విధానమంటూ ప్రవేటీకరణ జపం చేయటం దుర్మార్గమన్నారు.సమావేశంలో సర్పంచ్ పిల్లి రాధిక,ఉప సర్పంచ్ ఆళ్ల కృష్ణారెడ్డి,మండల యూత్ ప్రెసిడెంట్ ఈదా యశ్వంత్‌రెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షుడు భీమవరపు శివశేఖరరెడ్డి,వైసీపీ జిల్లా కార్యదర్శి జొన్నల శివారెడ్డి నాయకులు ఆరిమండ కృష్ణారెడ్డి,మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,భీమవరపు సంజీవరెడ్డి,పిల్లి గంగాధరరావు,మండ్రు రాజు,కొల్లిపర ఝాన్సీ,తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డా.అరవిందబాబు శ్రీకారం

నరసరావుపేట, నవంబరు 13ప్రభాతవార్త : నియోజకవర్గంలోని గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు శ్రీకారం చుట్టారు. మండలంలోని కేశానుపల్లి గ్రామంలో రూ.40లక్షలతో సీసి రోడ్లు, డ్రైన్లు నిర్మించే పనులకు వారు శంఖుస్థాపన చేసారు. కార్యక్రమానికి ఎంపిడివో టి.వి కృష్ణ కుమారి అధ్యక్షత వహించారు. పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల



సింహాద్రి యాదవ్, ఐగ్రో పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్, గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు ఎమ్మెల్యే వెంట ఉన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులను ఉద్దేశించి వారుమాట్లాడారు. నియోజకవర్గంలో గడిచిన వారం రోజుల వ్యవధిలో రూ.3కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభించటం జరిగిందన్నారు. సియం నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు పోతున్నామని తెలిపారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి సౌకర్యం వంటి మౌళిక వసతులు కల్పన లక్ష్యంగా పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు. సూపర్ సిక్స్ హామీలలో అన్నీ నెరవెర్చే కార్యక్రమాలు అందిస్తున్నామని తెలిపారు. కేశానుపల్లి గ్రామంలో ప్రజలకు అన్నీ విధాల అండగా నిలుస్తామని పేర్కొన్నారు. సైడ్ డ్రైన్ల నిర్మాణం వలన రవాణా, పరి శుభ్రత సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు తొలుత గ్రామంలో అధికారులు, పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు ఘనంగా స్వాగతం పలికారు.

## ఐగ్రో పాఠశాలలో ఉత్సాహంగా ఆటల పోటీలు

నరసరావుపేట, నవంబరు 13ప్రభాతవార్త : ఐగ్రో పాఠశాలలో ఉత్సాహంగా గురువారం రెండవ రోజు ఆటల పోటీలు జరిగాయి. కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ పల్లబోతుల వెంకట్ పర్యవేక్షించారు. ముఖ్యఅతిథిగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహాక కార్యదర్శి వేల్పుల సింహాద్రి



యాదవ్ హాజరయ్యారు. బాలికలు ఖోఖో ఆటను వారు ప్రారంభించారు. విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ నరసరావుపేటలో సిబిఎస్ఈ సిలబస్‌తో పాఠశాలను ప్రారంభించి గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు సైతం అంతర్జాతీయ ప్రమాణాల విద్య బోధన ఐగ్రోలో జరుగుతుందన్నారు. క్రీడకారులు పట్టుదల, క్రమశిక్షణతో బహుమతులు సాధించాలన్నారు. గెలుపు, ఓటమి సమానంగా స్వీకరించే క్రీడా స్ఫూర్తి పెంచాలని వేల్పుల సింహాద్రి యాదవ్ సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీవి శేషసాయి, వై చంద్రబాబు, విశ్వనాథ్, సాయిబాబా, సాయి, జిలాని మాలిక్, వి.సత్యనారాయణ, శ్రీనివాసరావు, సాంబశివరావు, బి క్రాంతికుమార్, ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేదవాడికీ సొంతిల్లు కలను సియం చంద్రబాబు నిజం చేస్తారు : టిడిపి

నరసరావుపేట, నవంబరు 13ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రతి పేదవాని ఇంటి కలను సియం చంద్రబాబు నిజం చేస్తారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌరయ్య అన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో వారు మాట్లాడారు.వచ్చే ఉగాదికి రాష్ట్రంలో పేద కుటుంబాల కోసం 6లక్షల ఇళ్లు సిద్ధం చేసే విధంగా ప్రభుత్వం ముందుకు పోతుందన్నారు. అదే విధంగా ఇప్పటికే ప్రభుత్వం



నిర్మించిన ఇళ్ళలోకి పేదలతో కలిసి స్వయంగా సియం చంద్రబాబుగృహ ప్రవేశాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాలు సియం చంద్రబాబుకు పేదల పట్ల ఉన్న అంకిత భావనికి నిదర్శమన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల మొసలి కన్నీరు కార్చిందన్నారు. కనీసం టిడిపి ప్రభుత్వం నిర్మించిన టిడ్కో ఇళ్ళకు మౌళిక వసతులు కల్పించలేని పరిస్దితి అప్పటి వైకాపా ప్రభుత్వ నిర్వాహకాలకు అద్దం పడుతుందన్నారు. పేద వానిపట్ల పెద్ద మనుస్సుతో కూటమి ప్రభుత్వం ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు, ఎన్నికలలో ఇచ్చిన సూపర్‌సిక్స్ హామీలు మరో వైపు అమలు చేస్తూ పెద్ద ఎత్తున రాష్ట్రాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తున్నారని వివరించారు. పెట్టుబడులు కేవలం సియం చంద్రబాబును చూసి పారిశ్రామిక వేత్తలు లక్షల కోట్లు రాష్ట్రంలోపెడుతున్నారని దీని వలన లక్షల సంఖ్యలో మన యువతకు ఉపాధి లభిస్తుందని పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు శౌర య్య వివరించారు.

## స్వాముల మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ గోపిరెడ్డి

రొంపిచర్ల, నవంబరు 13ప్రభాతవార్త : మండలంలోని అల్లూరివారిపాలెం గ్రామంలో నిర్వహించిన మహాపడి పూజమహోత్సవంలో వైఎస్సార్‌సిపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.వందల సంఖ్యలో స్వాములు, గ్రామ పెద్దలు, మహిళలు పడిపూజకు హాజరుకావటం సంతోషమన్నారు. ఇటువంటికార్యక్రమాలు గ్రామంలో కుల,మతాలకు అతీతంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. గురు స్వాములు పాల్గొని మాలధారణతో కలిగే పలు శుభ ఫలితాలు వివరించటం, స్వామి ఆశీస్సులు పొందటం వంటి కార్యక్రమాలు గ్రామానికి శుఖ, సంతోషాలు అందిస్తాయని పేర్కొన్నారు. ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమానికి ఆహ్వానం పలికిన నిర్వహాకులు, గ్రామ పార్టీ నాయకులకు వైకాపా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందనలు తెలిపారు.

## వైజాగ్ సమ్మిట్‌కు ఎమ్మెల్యే డా.అరవిందబాబుకు ఆహ్వానం

రొంపిచర్ల, నవంబరు 13ప్రభాతవార్త : శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు గురువారం వైజాగ్‌లో నిర్వహించే సమ్మిట్‌కు ప్రభుత్వం ఆహ్వానం పంపింది. ఏపీ ఎంఎస్‌ఎంఈ టీమ్ ఈ మేరకు ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యేకు వారి స్థానిక కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు మాట్లాడుతూదేశ ఆర్థిక వ్యవస్థలో కీలక మైలు రాయిగా నిలిచే సీఐఐ 30వ పార్టనర్‌షిప్ సమ్మిట్ 2025 కార్యక్రమం 14 నుండిజరగాటం సంతోషమన్నారు.ఈ అంతర్జాతీయ



సదస్సు ద్వారా రూ.10లక్షల కోట్ల పెట్టు బడులు ఆకర్షించాలని కూటమి ప్రభుత్వం లక్ష్యమన్నారు. దేశ ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్, కేంద్రమంత్రి పియూష్ గోయల్ , సియం చంద్రబాబు నాయుడు పర్యవేక్షణలో సదస్సు జరుగుతుందన్నారు. మొత్తం 61దేశాల నుంచి 400లకు పైగా అంతర్జాతీయ డెలిగేటు, 11మంది విదేశీ మంత్రులు, 30మంది గ్లోబల్ స్పీకర్లు పాల్గొంటారని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తెలిపారు.

## తల్లి లాంటి పార్టీ అధికారంలో ఉంటేనే బిడ్డలైన కార్యకర్తల భవిష్యత్ కు తిరుగుండదు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 13, ప్రభాతవార్త: మన నాయకుడి కష్టం.. కృషిలోనే రాష్ట్ర భవిష్యత్.. పార్టీ భవిష్యత్ ఇమిడిఉన్నాయనే నిజాన్ని ప్రతి కార్యకర్త గుర్తించాలి .. ప్రభుత్వ పనితీరు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, రాష్టానికి వస్తున్న పెట్టుబడులపై విస్తృత ప్రచారం జరగడం లేదనే అసంతృప్తితో అధినేత ఉన్నారు...



చంద్రబాబు కష్టాన్ని గుర్తించి, వ్యక్తిగత అభిప్రాయాలు, అసంతృప్తులు పక్కనపెట్టి, సుదీర్ఘ లక్ష్యం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం :.. నియోజకవర్గస్థాయి మండల, క్లస్టర్, బూత్, యూనిట్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటితల్లి లాంటి పార్టీ అధికారంలో ఉంటే ఎప్పటికైనా బిడ్డల్లాంటి కార్యకర్తలకు తప్పక న్యాయం జరుగుతుందని, వారి భవిష్యత్ కు తిరుగు ఉండదని, ఈ సత్యాన్ని టీడీపీ కార్యకర్తలు, నాయకులు విధిగా గ్రహించాలని, మన నాయకుడు చంద్రబాబు మన పనితీరు సరిగా లేదని బాధపడుతున్నారని, చేస్తున్న అభివృద్ధి, సంక్షేమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కేడర్ చురుగ్గాలేదనే అసంతృప్తితో అధినేత ఉన్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రత్తిపాటి గార్డెన్స్ లో జరిగిన నియోజకవర్గస్థాయి మండల, పట్టణ, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ, వార్డు కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యఅతిథి హోదాలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. నియోజకవర్గ పరిశీలకురాలు శ్రీమతి దాసరి ఉషారాణితో కలిసి తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి, జ్యోతి ప్రజ్వలన చేసిన ప్రత్తిపాటి.. పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతర కేక్ కటింగ్ చేసి మైకుల చేత ప్రమాణ స్వీకారం అనంతరం పార్టీశ్రేణుల్ని ఉద్దేశించి కీలకోపన్యాసం చేశారు. . కార్యక్రమానికి విచ్చేసిన పసుపు శ్రేణులకు భోజన ఏర్పాట్లు చేయించిన ప్రత్తిపాటి... వారితో మాట్లాడుతూ అక్కడే భోజనం చేశారు.

## విజన్ - 2047 లక్ష్యసాధన దిశగా పీ4 కార్యాచరణ క్షేత్రస్థాయి ఫలితాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, నవంబర్ 13, ప్రభాతవార్త: కూటమిప్రభుత్వ ప్రధాన ఆశయమైన పీ4 అమల్లో అధికారులు, నిర్లక్ష్యాన్ని వీడాలని, గ్రామ, మండల, పట్టణస్థాయి నాయకులతో సమన్వయం చేసుకుంటూ బంగారుకుటుంబాల కలలు, ఆశయాల్ని నిజం చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన పీ4 అమలు, ప్రజలు అందించే అర్జీల పరిష్కారంపై (పీజీఆర్ఎస్) పై నియోజకవర్గ ప్రత్యేకాధికారులు, వివిధ విభాగాల అధికారులు, సిబ్బందితో ప్రత్యక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ముందు నిలపడంతో పాటు.. పేదరికాన్ని నిర్మూలించి, పేదల జీవితాల్లో వెలుగులు నింపాలన్న సత్సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పీ4కు శ్రీకారం చుట్టారని ప్రత్తిపాటి తెలిపారు. పీ4 విశిష్టత, విధివిధానాలపై అధికారులు అవగాహన పెంచుకొని, ఆచరణలో అద్భుత ఫలితాలు సాధించినప్పుడే ముఖ్యమంత్రి ఆశయం నెరవేరుతుందన్నారు. విజన్ - 2047 లక్ష్య సాధన దిశగా అభివృద్ధి, సంక్షేమంలో ఏపీని పరుగులు పెట్టిస్తున్న దార్శనిక నాయకుడి ఆలోచనల అమల్లో మనవంతు పాత్ర పోషించడం మనందరి బాధ్యతనే నిజాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. సమావేశంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మూడు మండలాల ఎంపీడీవోలు, పి4 మహమ్మద్ అలీ, ప్రత్యేక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ డివిజనల్, విద్యుత్ రెవెన్యూ కార్యాలయాలు ఏర్పాటు చేయాలి



రేపల్లె, నవంబరు 13 ప్రభాతవార్త: రేపల్లె రెవెన్యూ డివిజన్ కార్యాలయం ఏర్పడినప్పటికీ విద్యుత్ శాఖకు సంబంధించిన డివిజన్ స్థాయి కార్యాలయాలను ఏర్పాటు చేయడంలో తీవ్రమైన తాత్సారం జరుగుతున్నదని రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి చావలి విజయమోహన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు.గురువారం ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల కిందటే ఈ కార్యాలయాలను ఏర్పాటు చేయాలని రేపల్లె ఆర్డీవో ద్వారా బాపట్ల విద్యుత్ శాఖ ఎస్ఇ దృష్టికి తీసుకువెళ్ళామన్నారు.ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్ళి రేపల్లె డివిజన్ స్థాయి కార్యాలయాలను ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చినప్పటికీ కార్యరూపం దాల్చలేదని ఆయన వాపోయారు.బాపట్ల విద్యుత్ సర్కిల్ ఏర్పడి 3 సంవత్సరాలైనా నేటికీ రేపల్లె రెవెన్యూ డివిజన్ లోని రేపల్లె, వేమూరు నియోజకవర్గాలు గుంటూరు విద్యుత్ సర్కిల్ పరిధిలోనే ఉండటం విచారకరమన్నారు.దీంతో విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న కరెంట్ మీటర్లు వంటి సాంకేతిక పరమైన సమస్యలకు పరిష్కారం లభించాలంటే బాపట్ల సర్కిల్ కార్యాలయానికి, ఆర్థిక సమస్యల పరిష్కారానికి తెనాలి రెవెన్యూ డివిజన్ కేంద్రంలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయానికి వెళ్ళాలంటే విద్యుత్ వినియోగదార్లు అర్థికంగా,శారీరకంగా,మానసికంగా చాలా నష్టపోతున్నారని విజయమోహన్ రావు వివరించారు.రేపల్లె రెవెన్యూ డివిజన్ కేంద్రంలో విద్యుత్ శాఖ కార్యాలయాలను ఏర్పాటు చేయించాలనిరాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,ఎపిసిపిడిసిఎల్ సిఎండి లను కోరుతూ వినతిపత్రాలను పంపినట్లు ఆయన తెలిపారు.

## టిడిపి శ్రేణుల ప్రమాణస్వీకారం

రేపల్లె,నవంబరు 13, ప్రభాతవార్త: రేపల్లె తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం నూతనంగా ఎన్నికైన మండల,గ్రామ,క్లస్టర్, యూనిట్, బూత్, అనుబంధ కమిటీల నాయకులతో



ప్రమాణస్వీకారం చేయించారు.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించినట్లు టిడిపి సీనియర్ నాయకుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ తెలిపారు.తెలుగు దేశం పార్టీ సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పంతాని మురళీధరరావు,జి.వి.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డూ ప్రసాదం కల్తీకి పాల్పడినవారిని శిక్షించాలి



రేపల్లె,నవంబరు 13 ప్రభాతవార్త:శ్రీ వేంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డూ ప్రసాదంలో 70 లక్షల కిలోల కల్తీ నేతివినియోగానికి కారకులైన మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి,అప్పటి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు ఛైర్మన్ సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ధర్మారెడ్డి లను అరెస్టు చేయాలని ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఎస్.అనురాధ డిమాండ్చేశారు.భట్టిప్రోలులో గురువారం ఆమె మాట్లాడుతూ కల్తీ నేతి వినియోగం వలన వందల కోట్ల హిందువుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఇందుకు కారకులైన వారిని దేశద్రోహులుగా ప్రకటించేలా సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.మతాల మధ్య చిచ్చు పెట్టి దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి వైసీపీ శ్రేణులు విశ్వప్రయత్నాలు చేస్తున్నాయని ఆమె విమర్శించారు.

## 22వ నుంచి సేవాకార్యక్రమాలు

రేపల్లె, నవంబరు 13, ప్రభాతవార్త: జాతీయ సేవా పథకం విభాగం ఆధ్వర్యంలో మండలంలోని బేతపూడి ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ నెల 22వ తేదీ నుండి 28వ తేదీ వరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని రేపల్లె ఎబిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.సి.రవిచంద్రకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.దాసు గురువారం తెలిపారు.బేతపూడి గ్రామాన్ని దత్తత తీసుకున్నట్లు వారు పేర్కొన్నారు.సేవా కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## లే ఔట్లకు తప్పని సరిగా సిఆర్‌డిఏ అనుమతి ఉండాలి

వేమూరు నవంబరు 13 (ప్రభాతవార్త) : సిఆర్‌డిఏ పరిధిలోని పట్టణ మరియు గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన లేఔట్లకు తప్పని సరిగా సిఆర్‌డిఏ అనుమతి పొందాలని సిఆర్‌డిఏ అధికారి సుబ్బారావు తెలియజేశారు. గురువారం వేమూరులో సిఆర్‌డిఏ అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లేఔట్‌లను పరిశీలించి హద్దు రాళ్ళను తొలగించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు అనధికారుల లే ఔట్లపై చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నూతనంగా రూపొందించిన చట్ట ప్రకారం లే ఔట్లకు సిఆర్‌డిఏ అనుమతి తప్పని సరిగా ఉండాలన్నారు. తక్కువ ఫీజుతో లేఔట్‌లో అనుమతి పొందే అవకాశం ఉందని దానిని సద్వినియోగపరచుకుని అనుమతి తీసుకోవాలన్నారు.

సిఆర్‌డిఏ చట్ట ప్రకారం లే అవుట్‌లలో 30నుంచి 40అడుగుల వెడల్పు రోడ్లు ఉండాలని, అదే విధంగా విద్యుత్ లైన్లో ఏర్పాటు కూడా చేయాల్సి ఉంటుందన్నారు. అనుమతి లేని లేఅవుట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన వివరించారు. వేమూరు రైల్వే గేట్ సమీపంలో ఏర్పాటు చేసిన లేఔట్లకు అనుమతి లేనందున హద్దు రాళ్ళు తొలగించడం జరిగిందని వివరించారు.



బాపట్ల జిల్లా వార్త



## తాడేపల్లిలో పందుల వల్ల రైతులకు భారీ నష్టం

తాడేపల్లి,నవంబర్ 13,(ప్రభాతవార్త : ఆరుగాలం పండించి పొలాలపై నుంచి వచ్చే పైరుగాలిని పీలు ్చకొని సంతోషపడే రైతన్నకు ప్రతి సంవత్సరం కంటనీరే...అప్పులు తెచ్చి మరి ధాన్యం పండిస్తున్న రైతన్నకు కన్నీరు..అసలే ఇటీవల కురిసిన మొంథా తుఫాను కారణంగా పంట నష్టం వచ్చినా..ఎంతోకొంత పంట చేతికి వస్తుందికదా అని ఆశతో ఉన్న రైతన్నకు కన్నీరు.తాడేపల్లి పొలకంపాడు ప్రాంతంలో ప్రతి ఏడాది రైతుకు పంట చేతికి వచ్చే సమయానికి పంట పొలాల్లోకి పందులు వెళ్ళి ధాన్యాన్ని తింటూ రైతులకు నష్టం చేకూరుస్తున్నాయి.పందులు మేపే కాపరులకు చెబితే నీ దిక్కున్న చోట చెప్పుకో అని రైతులపై బెదిరింపులకు దిగుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.గతంలో ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకెళితే పందుల కాపరులను పిలిచి ఎన్నోసార్లు అధికారులు మందలించడం జరిగింది.అయినా మారని పందుల కాపరులు తీరు.రైతులు తమ సమస్యలు ఎలా గట్టెక్కుతాయో అర్థంకాని అయోమయం స్థితిలో ఉన్నారు.ఇప్పటికైనా స్థానిక నాయకులు సంబంధిత అధికారులు దీనిపై స్పందించి రైతులకు నష్టాన్ని తగ్గించే విధంగా ప్రయత్నం చేయాలని పందుల కాపురులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కాపు కార్పొరేషన్ డైరెక్టర్ విన్నకోట శ్రీనివాసరావు కు ఘన సన్మానం

తాడేపల్లి,నవంబర్ 13,(ప్రభాతవార్త : ఉండవల్లి గ్రామంలో సీనియర్ తెలుగుదేశం నాయకులు,కాపు నాయకులు తోట సాంబశివరావు నివాసంలో గురువారం ఉదయం కాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా మంగళగిరి నియోజకవర్గం నుంచి ఎన్నికైన విన్నకోట శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కాపు జేఏసి అధ్యక్షులు చందు జనార్ధన్ హాజరయ్యారు.ఈ సందర్బంగా చందు జనార్ధన్ మాట్లాడుతూ విన్నకోటకు ఈ స్థానం కల్పించిన మంగళగిరి ఎమ్మెల్యే యువనేత ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాపు ఉద్యమంలో మంగళగిరి నియోజకవర్గంలో ముఖ్యంగా తాడేపల్లి పాత్ర మరువలేదని అక్కడికి వచ్చిన కాపు సంఘం నేతలను ఉద్దేశించి ప్రశంసించారు.కాపు సమస్యలపై



అలుపెరగని పోరాటం చేసిన విన్నకోటకు తగిన పదవి లభించిందని అభినిందించారు.విన్నకోట మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,యువనేత మంగళగిరి ఎమ్మెల్యే ఐటి,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు రుణపడి ఉంటానని,వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా..ఈ పదవికి వన్నె తెచ్చే విధంగా నడుచుకుంటానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం నిర్వహించినర సహచరుడు తోట సాంబశివరావుకు,చందు జనార్ధన్‌కు యువ నాయకులు దాసరి కృష్ణ,జొన్న రాజేష్,ఇతర ప్రముఖులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో సీనియర్ కాపు నాయకుడు చందు భావన్నారాయణ,కాపు జాగృతి గుంటూరు జిల్లా కార్యదర్శి,జనసేన నేత జొన్న రాజేష్,తెలుగుదేశం మండల కార్యదర్శి దాసరి కృష్ణ,ఉండవల్లి గ్రామ అధ్యక్షులు వంగా నరేంద్ర,బసివిరెడ్డి,కిలి వెంకటేశ్వరరావు,జనసేన నాయకులు చవ్వాకుల కోటేష్‌బాబు,అంబటి తిరుపతిరావు,వీరిశెట్టి వెంకటేశ్వరరావు.నానాజీ,తెలుగుదేశం నాయకులు ఎర్రంశెట్టి రాము,రంగిశెట్టి నరేంద్ర,భాస్కరరావు,శ్రీను,శ్రీనివాసరావు,కుసుమ,రమేష్,రాంబాబు,మోహన్‌బాబు,శేషగిరి,కరుణాకర్, రాఘవ తెలుగుదేశం,జనసేన,బిజేపి కి చెందిన నేతలు కాపు నాయకులు భారీగా పాల్గొన్నారు.

## నవంబర్ 17న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

తాడేపల్లి,నవంబర్ 13,(ప్రభాతవార్త : సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్బంగా నవంబర్17న ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు ఆయన తెలిపారు.మంగళగిరిలోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి దళితుడు కావడం వల్లే ఈ దాడి జరిగిందని



పేర్కొన్నారు.ఈ దాడి చేసిన వారి మీద చట్టపరమైన చర్యలు తక్షణమే తీసుకోవాలని డిమాండ్ చేశారు.జరిగిన దాడి మీద చీఫ్ జస్టిస్ గవాయి స్పందన అత్యంత హుందాతనంతో ఉందన్నారు.దళితులు ఉన్నతస్థానాల్లో కూర్చోవడం కొంతమందికి గిట్టడం లేదు అందుకే ఈ దాడికి తెగపడుతున్నారు.ఇది కేవలం చీఫ్ జస్టిస్‌పై దాడి మాత్రమే కాదు దేశ న్యాయవ్యవస్థ మీద ప్రజాస్వామిక స్ఫూర్తిమీద అన్నిటికన్నా ప్రధానంగా రాజ్యాంగం మీద జరిగిన దాడిగా అభివర్ణించారు.రాజ్యాంగం వల్లనే ఈ దేశంలోని దళిత వర్గాలు స్వేచ్ఛా స్వాతంత్రం గౌరవం గుర్తింపును సంపాదించుకున్నాయని పేర్కొన్నారు.అందువల్ల భగవద్గీత,బైబిల్,ఖురాన్ కన్నా రాజ్యాంగమే మాకు ముఖ్యం అన్నారు.రాజ్యాంగం కంటే ముందు దళితులను పశువుల కన్నా హీనంగా ఈ సమాజంలో చూడబడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే మనుషులుగా గుర్తించబడ్డాం అని తెలిపారు.రాజ్యాంగం వల్లనే జస్టిస్ బి.ఆర్.గవాయి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి కాబడ్డారు.అది జీర్ణించుకోలేకనే ఈ దాడికి పాల్పడ్డారని తెలిపారు.అందువల ఈ దాడిని సీరియస్‌గా తీసుకుని నిందితుల మీద కఠినమైన శిక్షలు విధించాలని డిమాండ్ చేస్తున్నాం.తక్షణమే ఢిల్లీ పోలీసులు స్పందించి చట్టపరంగా కేసులు నమోదు చేసి నిందితులను శిక్షించాలని కోరుతున్నాం చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి పై దాడిని నిరసిస్తూ జాతీయస్థాయిలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదిన ఛలో ఢిల్లీ కి పిలుపునిచ్చినట్లు తెలిపారు.కార్యక్రమానికి ఉమ్మడి గుంటూరు జిల్లాల నుండి ఢిల్లీకి వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ శ్రేణులు గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కలకోటి నాగేశ్వరరావు మాదిగ,జిల్లా అధికార ప్రతినిధి చందోలు విక్టర్‌పాల్‌మాదిగ, సీనియర్ నాయకులు దుగ్గిరాల మండలం నతానియేలు మాదిగ,సీనియర్ నాయకుడు తాడేపల్లి అద్దేపల్లి నాగేశ్వరరావు మాదిగ,మంగళగిరి టౌన్ అధ్యక్షులు పాతకోటి భాస్కర్ మాదిగ,జిల్లా మహిళా అధికార ప్రతినిధి శ్యామల మాదిగ,సీనియర్ మహిళా నాయకురాలు గుండుమెడ నాగేంద్రం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

మంగళగిరి, నవంబర్ 13, ప్రభాతవార్త: నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు మంగళగిరి శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ.. వారోత్సవముల కార్యక్రమములు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి ఎన్ ఆరోగ్యం తెలిపారు. మంగళగిరి శాఖ గ్రంథాలయం శ్రీ గుర్రం జాషువా భవన్ వార్డు సచివాలయం 9 రాజీవ్ సెంటర్ నందు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ ప్రజలు, పెద్దలు విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొని ..ఈ కార్యక్రమాలను జయప్రదం చేయవలెనని గ్రంథాలయ అధికారి ఎన్ ఆరోగ్యం, రికార్డ్ అసిస్టెంట్ పి కృష్ణ ఈ సందర్బంగా కోరారు.

## ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీలో ఖిబ్రెయిన్‌ఖి లేబొరేటరీ..

మంగళగిరి, నవంబరు 13, ప్రభాతవార్త: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రతిష్టాత్మక బయో మెడికల్ రీసెర్చ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (బ్రెయిన్) నెట్ వర్క్ లేబొరేటరీని ఏర్పాటు చేశారు. రూ.1.50 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ ల్యాబ్ ను ఈ నెల 14న ఐసీఎంఆర్‌నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడెమియాలజీ (చెన్నై) డైరెక్టర్ ప్రొఫెసర్ మనోజ్ ముర్హేకర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. కాగా ఐసీఎంఆర్ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ గణేష్ కుమార్ గౌరవ అతిథిగా హాజరు కానున్నారు.యూనివర్సిటీలోని జెసి బోస్ బ్లాక్ లో ఏర్పాటు చేసిన ఈ బ్రెయిన్ ల్యాబ్ లో మూడు యూనిట్లు ఉన్నాయి. మొదటిది బయోమెకానిక్స్ యూనిట్ కాగా, రెండు, మూడు యూనిట్లు గా బయో సిగ్నల్స్, కంప్యూటింగ్ యూనిట్లను ఏర్పాటు చేశారు. బయోమెకానిక్స్ యూనిట్ ను గెయిట్ ల్యాబ్ గానూ పిలుస్తున్నారు. దేశవ్యాప్తంగా గెయిట్ ల్యాబ్ కు విశేషమైన ప్రాధాన్యత ఉంది. పార్కిన్సన్ వ్యాధి, ఆర్థో ఆర్థరైటిస్, కార్డియో వాస్క్యులర్, బ్రెయిన్ స్ట్రోక్ నంటి కీలక రోగాలతో, సమస్యలతో బాధపడే రోగులకు ఇక్కడ ఆయా వ్యాధి లక్షణాలను గుర్తించడం జరుగుతుంది. అంతేకాకుండా క్రీడాకారుల శరీరంలో కనిపించే మార్పులు, కండరాల కదలికలు, మెదడులో వచ్చే తరంగాలు వంటి కీలక లక్షణాలను కూడా ముందుగానే గుర్తించడం జరుగుతుంది. ఇందుకోసం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగిస్తారు. ఈ విధంగా లక్షణాలను



గుర్తించిన తరువాత వాటికి అడ్వా న్స్ టెక్నాలజీని జోడించి నూతన పరిశోధనలు చేయనున్నారు. ఇందుకోసం మంగళగిరి ఎయిమ్స్, సిబార్ డెంటల్ కాలేజీ, ఐజీ కార్ (కల్పాకం)లతో ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ఒప్పందం చేసుకుంది. అంతేకాకుండా ఈ బయోమెకానిక్స్ ల్యాబ్ పరీక్షలు, విశ్లేషణల ద్వారా వ్యక్తులు భద్రతకు అవసరమైన జాగ్రత్తలు కూడా తీసుకునే ఏర్పాటు ఉందని బ్రెయిన్ ల్యాబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కేపీ సునీత పేర్కొన్నారు. రెండో యూనిట్గా పేర్కొంటున్న బయోసిగ్నల్స్ యూనిట్ లో ఈ సీ జీ, ఈఈజీ, పీసీజీ వంటి మెడికల్ పరీక్షలను ఏర్పాటు చేశారు. ఇక్కడ బ్రెయిన్ లో వచ్చే మార్పులు, కండరాల పనితీరు, గుండె సంబంధ కదలికలు, రక్తం సరఫరా, స్కిన్ టెంపరేచర్ను గుర్తించడం వంటి కీలక పరీక్షలు అందుబాబులోకి రానున్నాయి. ఇకపోతే మూడేది కంప్యూటింగ్ యూనిట్‌ఇక్కడ కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించి ఫలితాలను నమోదు చేసుకునే సౌలభ్యం ఉంది. ఈ తరహా లేబొరేటరీని రాష్ట్రంలో ఏర్పాటు వేసిన మొట్టమొదటి యూనివర్సిటీ ఎస్ఆర్ఎం కావడం విశేషం. గురు వారం సాయంత్రం యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ఆచార్య సతీష్ కుమార్ లేబొరేటరీ ఏర్పాటు పనులను పరిశీలించారు. కోఆర్డినేటర్ డాక్టర్ సునీతకు పలు సూచనలు చేశారు.

## రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించుకోండి

పొన్నూరు, నవంబరు 13,ప్రభాతవార్త: రైతులు పండించిన ధాన్యాన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా విక్రయించుకోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సూచించారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో గురువారం ఆయన పర్యటించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్నీ ఏర్పాట్లు



చేసిందన్నారు. ప్రతి రైతు ఈ పంట నమోదు చేయించుకోవాలన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి సూపర్‌వైజరీ చెక్ కింద 40రికార్డులను పరిశీలించారు. ఈ పంట నమోదు సక్రమంగా చేశారా..?లేదా..? పరిశీలించారు. వరి పంట కోత దశకు వచ్చిందని, అందుకు సంబంధించి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. గత సంవత్సరం ఏ ధరకు అమ్ముకున్నది..? గోతాలు ఎవరు సరఫరా చేశారు..? రైస్ మిల్లర్లు చేస్తున్నారా..? ట్రాక్టర్లు, లారీలు ధాన్యం తరలించేందుకు ఎన్ని అందుబాటులో ఉన్నాయి...?వాటికి జీపీఎస్ పరికరాలు ఏర్పాటు చేస్తున్నారా..?లేదా...?రైతు సేవా కేంద్రాలలో తేమ శాతం పరీక్ష చేసే మిషన్లు అన్నీ క్యాలిబ్రేషన్ చేయించుకొని సిద్ధంగా ఉంచారా..? తదితర విషయాలను అడిగి తెలుసుకొన్నారు. స్వయంగా పరిశీలించారు. ఇందుకు సంబంధించిన విషయాలన్నింటిని మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు సంయుక్త కలెక్టర్‌కు వివరించారు. తహశీల్దార్, వ్యవసాయాధికారి అన్ని గ్రామాల్లో తిరుగుతూ రైతుల్లో చైతన్యం తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్ధతు ధరకే రైతులు ధాన్యం విక్రయించుకునే విధంగా అధికారులు చూడాలన్నారు. రైస్ మిల్లర్స్‌తో మాట్లాడి గన్నీ బ్యాగ్ స్ అన్నీ రైతు సేవా కేంద్రాలలో అందుబాటులో ఉండేవిధంగా చూడాలని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్‌ను ఆదేశించారు. గత సంవత్సరం తక్కువ ధరకు ఎందుకు విక్రయించుకున్నారని రైతులను అడిగి తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రామారావు, గ్రామ వ్యవసాయ సహాయకుడు మాణిక్యారావు, తదితరులున్నారు.

## పారదర్శకంగా ధాన్యం కొనుగోలు చేపట్టాలి

పొన్నూరు, నవంబరు 13,ప్రభాత వార్త: ఆరుగాలం కష్టపడిన రైతుకు న్యాయం జరిగేలా ధాన్యం కొనుగోలు ను పారదర్శకంగా చేపట్టాలని జీడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు సూచించారు. ధాన్యం కొనుగోలుపై జరిగిన అవగాహనా శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య




అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ డిజిటల్ రికార్డింగ్, రైతుల నమోదు విధానాలపై టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు, హెల్పర్లకు శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా వడ్రాణం హరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో, పారదర్శకంగా ధాన్యం కొనుగోల ప్రక్రియను నిర్వహిస్తోందన్నారు. రైతు కష్టానికి గిట్టుబాటు ధర ఇవ్వడం మా బాధ్యత, కర్తవ్యమన్నారు. ప్రతి రైతు వద్ద ఉన్న ధాన్యాన్ని న్యాయమైన ధరకే కొనుగోలు చేస్తామన్నారు. మధ్యవర్తులు లాభపడకుండా కఠినంగా చర్యలు తీసుకొంటున్నట్లు చెప్పారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో పారదర్శంగా తూకం జరగాలన్నారు. రైతు పక్షపాతి ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. సీఎం చంద్రబాబునాయుడు రైతులకు న్యాయం జరిగేవిధంగా చూడాలని ఇప్పటికే రాష్ట్రంలోని అన్నీ జిల్లాల అధికారులకు, నాయకులకు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేల్యే, జిల్లాస్థాయి అధికార యంత్రాంగం అంతా పర్యవేక్షిస్తారన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన అధికారులకు తెలియజేయాలన్నారు. శిక్షణా కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల డిఎం తులసీ, డీసీఎంఎస్ బిజినెస్ మేనేజర్ హరగోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఆలోచింపచేసిన ఘనత అందెశ్రీదే


పొన్నూరు, నవంబరు 13,ప్రభాతవార్త: పల్లె ఊసును, ప్రకృతి ఆత్మను, మనిషి స్థితిగతిని అక్షరాలుగా పేర్చి కవిత్వం మలిచిన శిల్పి అందెశ్రీ అని ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. స్థానిక సిపిఐ కార్యాలయంలో అందెశ్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు బాంబే బాబు అధ్యక్షత వహించారు. సభలో ఆరేటి మాట్లాడుతూ అందెశ్రీలోని కవిత్వ పటిమను గుర్తించిన సినీ దర్శకుడు ఎలమించిలి శేఖర్ రూపొందించిన గంగ సినిమాలోని పాటలతో తెలుగు చిత్రపరిశ్రమకు ఆయన పూర్తిగా



పరిచయం అవడం జరిగిందన్నారు.మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడు అనేటటువంటి పాటలు మనిషిలోని స్వార్థాన్ని బయటపెట్టి నిస్వార్థంగా మెలగాలని, దేవుళ్ళ పేరుతో అక్రమార్జన చేయకూడదని మంచి సందేశం ఇచ్చారన్నారు. ఈ సందేశంతో నంది అవార్డుతోపాటు రాష్ట్రపతి అవార్డును కూడా పొందగలిగారన్నారు. అనేక సినిమాలలో ఆయన పాటలు వెండితెర మీద అనేక మంది నటుల ద్వారా శాశ్వతంగా ప్రజల మనస్సుల్లో నిలబడిపోయాయన్నారు. అందెశ్రీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆరేటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజు, రాఘవ, నరసింహారావు, భాషీద్ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్‌షా రాజీనామా చేయాలి

పొన్నూరు, నవంబరు 13,ప్రభాతవార్త: దేశంలో వరుసగా జరుగుతున్న ఉగ్రదాడుల నేపథ్యంలో అన అసమర్థతను ఒప్పుకొంటూ కేంద్ర హోంశాఖామంత్రి అమిత్‌షా రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు అందె దిలీప్ డిమాండ్ చేశారు. 2014నుండి దేశంలో జరుగుతున్న ఉగ్రదాడులు కేంద్ర హోంశాఖ వైఫల్యమేనన్నారు. నిన్న ఢిల్లీలో, మొన్న పహల్గామ్‌లో అంతకుముందు పుల్వామా, ఉరి, పఠాన్ కోట్ దాడులని చెప్పారు. ఈ దాడులు ప్రభుత్వం వైఫల్యం కాదా..? అని ప్రశ్నించారు. వరుస దాడులతో అమాయక ప్రజలతో పాటు సైనికులు ప్రాణాలు కోల్పోతున్నారన్నారు.ఆపరేషన్ ఖగార్ పేరిట గిరిజన ప్రజలను అభద్రతా



భావంలోకి నెడుతున్న ఎన్డీయే ప్రభుత్వం సీమాంతర ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపటంలో ఘోరంగా విఫలమైందన్నారు.2008 నవంబర్ 26న జరిగిన ముంబై ఉగ్ర దాడులకు నైతిక బాధ్యత వహిస్తూ నాటి యూపిఎ ప్రభుత్వంలోని హోంశాఖామంత్రి శివరాజ్ పాటిల్ రాజీనామా చేశారని గుర్తు చేశారు. ఇకనైనా కేంద్రంలోని ఎన్డియే సర్కార్ ఉగ్ర కదలికలపై నిఘాను ముమ్మరం చేయాలని, దాడులను అరికట్టాలని కోరారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సజ్జా కృష్ణబాబు, చెన్నుపాటి వెంకటేశ్వరరావు, పక్కెల రేవంత్, మంత్రి సాయి, అంబటి వెంకటేష్ తదితరులున్నారు.

## ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా అవగాహనా సదస్సు

తెనాలి టౌన్ నవంబర్ 13 (ప్రభాతవార్త): ప్రపంచ కిడ్నీ దినోత్సవం సందర్భంగా,దుగ్గిరాల జిల్లా పరిషత్ గర్ల్స్ హైస్కూల్ నందు కిడ్నీవ్యాధుల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈఅవగాహనా కార్యక్రమంలో,తెనాలి మైత్రి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ఆలపాటి కృష్ణ సందీప్ పాల్గొని,మానవుని శరీరంలో ప్రధాన అవయవాల్లో కిడ్నీలు కూడా ప్రధానభూమిక వహిస్తాయని,కిడ్నీలు చెడిపోవటానికి గల కారణాలు,ఆరోగ్యవంతమైన జీవితం గడపటానికి మానవుడి శరీరంలోని కిడ్నీలు ఏవిధంగా ఉండాలో,అలాగే వాటి సంరక్షణ కోసం ఆరోగ్యవంతమైన జీవితం గడపటానికి, మానవుడి శరీరంలోని కిడ్నీలు ఏ విధంగా ఉండాలో,వాటి సంరక్షణ కోసం ఏ విధమైన ఆహార నియమాలు పాటించాలి వంటి అంశాలగురించి వివరించారు.




కార్యక్రమంలో రోటరీ 3150 అసిస్టెంట్ గవర్నర్ ఈదర వెంకట పూర్ణచంద్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు,రోటరీ క్లబ్ తెనాలి వైకుంటపురం అధ్యక్షులు నల్లూరు వెంకటేశ్వరరావు,రోటరీక్లబ్ సభ్యులు బత్తుల వెంకటేశ్వరావు,కొల్లి రాజేంద్రప్రసాద్,డాక్టర్ ఇందిర, విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.


## మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లతోనే మధుమేహం

తెనాలి టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త: మారుతున్న జీవన శైలి, ఆహారపు అలవాట్లు, పని ఒత్తిడి మొదలగు కారణాల వలన షుగర్ వ్యాధి చాప కింద నీరులా విస్తరిస్తుందని సీనియర్ కార్డియాలజిస్ట్, విజేత కార్డియాలజిస్ట్ డాక్టర్ సుధాకర్ కనుమూరి తెలిపారు. . మధుమేహం గుండె జబ్బుల ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతుందని, ఎందుకంటే, రక్తంలో ఉండే అధిక చక్కెర కాలక్రమేనా రక్తనాళాలను దెబ్బతీస్తుంది. దీనివల్ల కరోనరీ ఆర్టరి డిసీస్ మరియు గుండె వైఫల్యం వంటి పరిస్థితులకు

**నేడు ప్రపంచ మధుమేహ దినోత్సవం**

దారితీస్తుందన్నారు.. మధుమేహం ఉన్నవారికి గుండె జబ్బులు లేదా స్ట్రోక్ వచ్చే అవకాశం దాదాపు రెండు రెట్లు ఎక్కువ అన్నారు. అంతేకాకుండా మధుమేహం ఉన్న వారిలో రక్తనాళాలు బిరుసుగా





మారడం వలన గుండెపోటు వచ్చిన విషయం కూడా తెలియని పరిస్థితి నెలకొంటుందన్నారు. దీనినే సైలెంట్ హార్ట్ ఎటాక్ అంటారన్నారు. . ఒక్కో సమయంలో రోగి హాస్పిటల్ కి వచ్చే సమయంలోనే ప్రాణాలు కోల్పోతున్నారని, అందుకే ఆరోగ్యకరమైన జీవన శైలి అనగా క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తినడం, ధూమపానం మరియు మద్యపానానికి దూరంగా ఉండటం, రక్తపోటు, షుగర్ మరియు కొలెస్ట్రాల్ నియంత్రణ గుండె ఆరోగ్యానికి తప్పనిసరి అని డాక్టర్ సుధాకర్ కనుమూరి పేర్కొన్నారు.

**షుగర్ అంటే భయం కాదు ... అవగాహన ఉండాలి**

తెనాలి టౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త: దేశం మధుమేహానికి నిలయంగా మారుతోంది. దీని గల ప్రధాన కారణం ఈ వ్యాధి లక్షణాలపై అవగాహన లేకపోవడం, అశ్రద్ధ వహించడమే అని సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ ట్రాన్స్ ప్లాంట్ ఫిజీషియన్, విజేత హాస్పిటల్ డాక్టర్. జె. నీహారిక పేర్కొన్నారు. మధుమేహం లో చాలా రకాలు ఉన్న ప్రధానంగా టైప్ 1, టైప్ 2, గర్భిణీలలో వచ్చే జస్టేషనల్ డయాబెటిస్ ఎక్కువగా చూస్తాము. మధుమేహం ఉన్న వారిలో ఎక్కువగా కనిపించే లక్షణాలు తరచూ మూత్రం రావడం, ఆకలి ఎక్కువగా ఉండటం, దాహం ఎక్కువగా వేయడం, ఆకస్మికంగా బరువు తగ్గడం, ఎక్కువగా అలసట, కంటి చూపు మందగించడం, అరికాళ్లలో మంట, తిమ్మిర్లు, తరచూ యూరిన్ ఇన్ఫెక్షన్స్, చర్మం మీద ఫంగల్ ఇన్ఫెక్షన్స్, గాయాలు తొందరగా మానకపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఏటా నవంబర్ 14ను మనం ప్రపంచ మధుమేహ దినోత్సవం గా జరుపుకుంటామని,. ఈ సంవత్సరం థీమ్ వచ్చేసి "డయాబెటిస్ అండ్ వెల్ బీయింగ్" అంటే మధుమేహం చికిత్స అంటే కేవలం రక్తంలో షుగర్ లెవెల్స్ తగ్గించడమే కాదన్నారు. శరీర మరియు మానసిక ఆరోగ్యాన్ని సంరక్షించుకోవడం అనేది ముఖ్య ఉద్దేశం. షుగర్ మన శరీరంలో ప్రతి అవయవాన్ని ప్రభావితం చేస్తుంని తెలిపారు. సరైన సమయం నిద్రపోతూ మానసిక ఒత్తిడి లేకుండా చూసుకోవాలన్నారు. ధూమపానం మద్యపానం లాంటి అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. . ఈ మార్పులు అన్ని చిన్నగా కనిపించిన దీర్ఘకాలంలో షుగర్ కంట్రోల్లో ముఖ్యపాత్ర వహిస్తాయని తెలిపారు.

## నేడు తెదేపా కార్యాలయంలో గ్రీవెన్స్:

తెనాలి టౌన్ నవంబర్ 13 (ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం సూచనలతో శుక్రవారం మధ్యాహ్నం పట్టణంలోని రామలింగేశ్వరపేటలో గల తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించబడుతుందని పార్టీ వర్గాలు ఒక ప్రకటనలో తెలిపాయి. ఈ గ్రీవెన్స్ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు తెనాలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఆల పార్టీ రాజేంద్రప్రసాద్ పాల్గొని స్వయంగా అర్జీలు స్వీకరిస్తారని కావున నియోజకవర్గ ప్రజలు ప్రభుత్వ సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే ఆయన దృష్టికి తీసుకురావచ్చు అని తెలిపారు. కావున నియోజకవర్గ ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ అవకాశమును సద్వినియోగం చేసుకోవలసిందిగా తెలిపారు.

## అనధికార నిర్మాణాలను తనిఖీలు చేసిన మున్సిపల్ కమీషనర్:

తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 13 (ప్రభాతవార్త): పట్టణ పరిధిలోని సుల్తానాబాద్,ఆలపాటి నగర్ తదితర ప్రాంతాల్లో,అక్రమ నిర్మాణాలు,అనధికార కట్టడాలపై తనిఖీలు నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు.గురువారం అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి ఇతర మున్సిపల్



సిబ్బందితో కలిసి పట్టణ పరిధిలోని సుల్తానాబాద్ సాయిబాబా గుడి ప్రాంతం ఇంకా పలుచోట్ల, అనధికార నిర్మాణాలను నిర్మాణంలో ఉన్న భవనాలను చూసి వాటి ప్లాన్లను పరిశీలించారు. డివియేషన్లు అనధికార నిర్మాణాలను, బిల్డింగ్ పెనలైజేషన్ స్కీమ్(బిపిఎస్) లోకి చేర్చే విధంగా చూడవలసిందిగా సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ డిపార్ట్మెంట్ వారు జారీ చేసిన బిల్డింగ్ రూల్స్ 2017 నకు పలుసవరణలు చేసిన నేపథ్యంలో ప్రతిపాదిత సవరణలపై అభ్యంతరాలు, సూచనలు,సలహాలను ఇవ్వవలసిందిగా ప్రజలనుండి కోరటమైనదని,సదరు సవరణ నోటిఫికేషన్లను అన్ని ప్రభుత్వ కార్యాలయాల యందు,సచివాలయాల యందు, నోటీసు బోర్డులో తెలియపరచడమైనదని, ఈ నోటిఫికేషన్ లపై ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు సందేహాలు సలహాలు ఉన్నయెడల ఏడురోజుల్లో లిఖితపూర్వకంగా తెలియపరచాలని, కమిషనర్ రామ అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

## పదోన్నతి పొందిన శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ఘనసత్కారం



తెనాలి మున్సిపాలిటీ నవంబర్ 13 (ప్రభాతవార్త): పట్టణ పురపాలక సంఘ కార్యాలయంలో శానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ పదోన్నతి పొంది మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ సెక్రటరీగా వెళ్ళబోతున్న డి. శ్రీనివాసరావు కి కార్యాలయ సిబ్బంది గురువారం ఆత్మీయ అభినందన వీడ్కోలు తెలిపారు. పట్టణంలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా విధి నిర్వహణలో ఎంతో అంకితభావంతో విధులు నిర్వర్తించి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ తెనాలి సుందర తెనాలి సాధనలో తన వంతు కర్తవ్యాన్ని ఎంతో నిబద్ధతతో నిర్వర్తించిన శ్రీనివాసరావు పదోన్నతిపొందటం చాలా ఆనందంగా ఉందని, కార్యాలయ సిబ్బంది, ఈ సందర్భంగా గుర్తు చేసుకు న్నారు. విధి నిర్వహణలో తోటీ ఉద్యోగస్తులతో కానీ, కార్మికులతోగాని ఎంతో సఖ్యంగా ఉంటూ,అందరి మన్ననలను పొందిన శ్రీనివాసరావు,తన ఉద్యోగ నిర్వహణలో మరిన్ని పదవులు అలంకరించాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జె.రామ అప్పలనాయుడు,హెల్త్ ఆఫీసర్ ఎం.ఏసుబాబు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వాణి మరియు ఆంధ్ర ప్యారిస్ మున్సిపల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## స్థలం ఆక్రమణపై చర్యలు తీసుకోండి: గ్రామస్తుల విజ్ఞప్తి

తెనాలి టౌన్ నవంబర్ 13 (ప్రభాతవార్త): స్థలం ఆక్రమించ టమే కాకుండా తిరిగి తమపై దౌర్జన్యానికి దిగిన వారిపై చర్యలు తీసుకోవాలని,రూరల్ మండల గ్రామమైన బుర్రిపాలెం కి చెందిన పలువురు సబ్ కలెక్టర్



కార్యాలయంలో వినతిపత్రం అందించారు. క్రైస్తవ సంస్థ వారు గతంలో నిర్మించిన పాఠశాల మరియు ప్రార్థనామందిరం స్థలాన్ని కొందరువ్యక్తులు ఆక్రమించి తిరిగి తమపైనే దౌర్జన్యం చేస్తున్నారని వారు ఆరోపించారు. అంతేకాకుండా ప్రార్ధనా మందిరం స్థలంలో గోడలను నిర్మించి తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కావున తమకు న్యాయం చేయాలని, గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని అధికారులకు, బుర్రిపాలెం గ్రామస్తులు వినతిపత్రం అందించారు.

## ఎట్టకేలకు నందివెలుగు రోడ్డుకు మోక్షం

తెనాలి టౌన్ నవంబర్ 13 (ప్రభాతవార్త): గత కొంతకాలంగా మరమ్మత్తులకు నోచుకోని తెనాలి నందివెలుగు నాలుగు వరుసల ప్రధానరహదారిపై,ఆర్ అండ్ బి అధికారులు గురువారం రోడ్డు మరమ్మత్తు పనులు ప్రారంభించారు.ఈ మార్గంలోని వీఎస్ఆర్ కాలేజీ వద్ద నుండి నందివెలుగు వరకు ప్రధాన రహదారి అంతా దెబ్బతిని గోతులమయంగా మారిన నేపథ్యంలో, ఈ రహదారిపై రాకపోకలు సాగించే ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు,ఆటోలు తీవ్ర ఇబ్బందులు పడటంతో పాటుగా



తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు.దీనిపై గత ప్రభుత్వహయాంలో తెనాలి నుండి విజయవాడ వరకు నూతన రోడ్డుకు నిధులు మంజూరు అయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామని మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ఎన్నోసార్లు తెలిపినప్పటికీ,పనులు ప్రారంభోత్సవం జరుపుకోక, ప్రజలు ఎంతో నిరాశకి గురయ్యారు.ఎంతోమంది ఈ రోడ్డుపై ప్రమాదాల బారిన పడి తమ ప్రాణాలు కోల్పోయారు. అయినా కూడా ఆర్ అండ్ బి అధికారులు గానీ,ప్రభుత్వం గానీ,ఇప్పటివరకు స్పందించకుండా,కాలయాపన చేసి నేటికీ కూడా నూతన రోడ్డు నిర్మించకుండా అదే రోడ్డుపై మరమ్మత్తులు చేయటంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## కందుల కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

కారంపూడి, నవంబరు 13 ప్రభాతవార్త: మండల పరిధిలోని పెదకొదమగుండ్ల పంచాయతీ కాకానివారిపాలెంలో టీడీపీ సీనియర్ నాయకులు కందుల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పరామర్శించారు. ఆయన



చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలన్నారు. ఎంపీపీ బొల్నేడి శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షులు గోళ్ల సురేష్‌యాదవ్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, యువనాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మునుగోటి సత్యం, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, కందిమళ్ల లక్ష్మయ్య, గడిపూడి రామకృష్ణ, కోదాటి ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పల్నాటి ఉత్సవాల్లో విశిష్ట ప్రాంతం కారంపూడి నాగులేరు

### అలనాటి నాగావళి నది నేటి నాగులేరు: దక్షిణకాశీగా చరిత్ర ప్రసిద్ధి

కారంపూడి, నవంబరు 13 ప్రభాతవార్త: కారంపూడి పట్టణం ప్రాకృతి చెందిన నాగావళి నదిగా పేరొందిన నాగులేరు ఒడ్డున ఉన్నది. ఈ నాగులేరులో గల గంగాధర మడుగులో స్నానం చేస్తే కాశీలోని మణికర్ణికలో స్నానం చేస్తే పుణ్యం ప్రాప్తిస్తుందని ఇక్కడివారు భావిస్తారు. గంగాధర మడుగులో స్నానం చేసి పక్కనే ఉన్న వీర విద్యాపీఠం లేదా వీరుల గుడిని సందర్శిస్తారు. నదికి పడమరగా ఉన్న శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామిని, వీర్ల అంకాళమ్మ తల్లిని దర్శిస్తారు. కారంపూడి సందర్శన యాత్ర తీర్థయాత్రగా



పరిగణించబడుతుంది. నాగులేరు కృష్ణానదికి ఉపనది. ఇది పల్నాటి ప్రాంతానికి గొప్ప జావనాధార నది. నాగరికతకు కేంద్రాలు, జన పశుపక్షాదులు జవనానికి సరిపడా జలాన్ని ఇచ్చి పంటలకు అనుకూలంగా ఉంటాయి. ఈ విధంగానే నాగులేరు ఒడ్డున కూడా పురాణ కాలం, చారిత్రక కాలం నుంచి కారంపూడి, కొదమగుండ్ల, చర్లగుడిపాడు, దాచేపల్లి, గామాలపాడు, వంటి గ్రామాలు అభివృద్ధి చెంది పేర్గాంచాయి. పురాణాల ఆధారంగా ఇక్కడి ప్రజల భావన దక్షయజ్ఞ ధ్వంసం అనంతరం సతీవియోగంతో పరమశివుడు వరాగియై ఏకాంతంగా ఉండదలచి అంగలు పంగలు వేసుకుంటూ తన వాహనమైన నందిని ఇప్పటి నాగార్జునసాగర్ ప్రాంతంలో విడిచిపెట్టగా ఆ న ది నందికొండగా పేరొచ్చిందని, శిరమున ఉన్న చంద్రవంకను మాచర్ల ప్రాంత అడవుల్లో విడిచిపెట్టగా అది అర్ధచంద్రాకరంలో తిరుగుతూ నదిగా మారింది అని, అదే నేటి చంద్రవంక నది అని పరమశివుడు మెడలో నాగుపామును నాయకురాలి కనుమల ప్రాంతంలో విడిచిపెట్టగా అది ఒక ఏరు అయి పారిందని, అదే నాగులేరుగా వాసికెక్కిందని పల్నాటి పెద్దల కథనం.

## పేటసన్నెగండ్ల కార్డెన్ సెర్చ్‌లో 33 వాహనాలు స్వాధీనం

### సమస్యాత్మక గ్రామంలో పోలీసుల భారీ ఆపరేషన్

### డీఎస్పీ ఆధ్వర్యంలో పోలీసుల తనిఖీలు

కారంపూడి, నవంబరు 13 ప్రభాతవార్త: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలు బలోపేతం చేయడం లక్ష్యంగా కారంపూడి మండలంలోని పేటసన్నెగండ్ల గ్రామంలో గురువారం తెల్లవారుజామున పోలీసులు విస్తృతంగా కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ గ్రామం రాజకీయంగా



సున్నితమైన ప్రాంతంగా గుర్తించడంతో పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురజాల డీఎస్పీ జగదీష్ స్థానిక ఎస్సై వాసుతో కలిసి ఈ తనిఖీలు చేపట్టారు. ఆపరేషన్లో పోలీసులు 33 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవర్ల





లైసెన్సులు, వాహన పత్రాలు పరిశీలించారు. అనుమానాస్పదంగా కనిపించిన వ్యక్తులను గుర్తించి వారి వివరాలు సేకరించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని వీధులు, వాహనాలు, ఇళ్ల పూర్తిగా తనిఖీ చేశారు. ఈ కార్డెన్ సెర్చ్‌లో మాచర్ల రూరల్, పిడుగురాళ్ల, గురజాల, దాచేపల్లి సీఐలు నలుగురు, అలాగే ఎస్సైలు నలుగురు, సుమారు 30 మంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. పోలీసులు గ్రామంలోని అన్ని దిశల్లో విస్తరించి తనిఖీలు చేపట్టారు.

**సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై డీఎస్పీ హెచ్చరిక**

పల్నాడు జిలాన్ల ఎస్పీ ఆదేశాల మేరకు ముందస్తు చర్యగా ఈ కార్డెన్ సెర్చ్ చేపట్టాం. ఎన్నికల సమయంలో చట్టం, శాంతి భద్రతలకు భంగం కలగకుండా పోలీసులు అప్రమత్తంగా ఉంటారన్నారు. అలాగే ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద లింకులు లేదా ఫోన్ కాల్స్ స్పందించవద్దని సూచించారు. యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలనని, వాటి వినియోగం జీవనాన్ని చెడగొడుతుందని హెచ్చరించారు.

**ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలు సాధ్యం**

డీఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ పోలీసులకు సహకరించడం ద్వారా శాంతి వాతావరణం నెలకొంటుంది. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని చెప్పారు.

## యాంత్రీకరణతోనే రైతులకు వెన్నుదన్ను!

కారంపూడి, నవంబరు 13 ప్రభాతవార్త: వ్యవసాయంలో యాంత్రీకరణ రైతుకు వెన్నుదన్నుగా నిలిచి సాగును లాభసాటిగా మారుస్తుందని, అందుకే కూటమి ప్రభుత్వం యంత్ర సాయానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎమ్మెల్యే






జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. గురువారం మండల కేంద్రంలో వ్యవసాయశాఖ కార్యాలయంలో రైతులకు కిసాన్ డ్రోన్‌ల అందజేత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. మండల రైతులకు డ్రోన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయానికి సాంకేతికతను జోడిస్తేనే సాగు ఫలప్రదమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గంటా శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ ఏఓ నరసింహారావు, సర్పంచ్ బాలునాయక్, ఎంపీపీ బోల్నేడి శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షులు గోళ్ల సురేష్‌యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, యువనాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మునుగోటి సత్యం, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, బొమ్మిన శేషగిరి

**పేరు మార్పు సవరణ**

నా పేరు బత్తుల లక్ష్మీ తిరుపతమ్మ W/O శాంతకుమార్, నివాసం, డోర్ నెం.14-70-23/ఎ, వాటర్ టాంక్ దగ్గర, చంద్రబాబు నాయుడు కాలనీ, తెనాలి, గుంటూరు జిల్లా. ప్రస్తుతం.. ఆధార్ కార్డులో నా పేరు బత్తుల లక్ష్మీతిరుపతమ్మగా నమోదు కాబడినది. ఇపుడు పేరు మార్పు/సవరణ చేయగా, ఒర్సు లక్ష్మీ తిరుపతమ్మ W/O శాంతకుమార్, (ORSU LAKSHMI THIRUPATHAMMA,W/O SANTH KUMAR)గా మార్పు చేయుగు జరుగుతుంది. కావు నేటి నుంచి నా పేరు ఒర్సు లక్ష్మీ తిరుపతమ్మగా పిలువబడును. కావున తెలియజేయటమైనది.

**K.S.R & K.R.K COLLEGE OF EDUCATION, TENALI**
(Under patti Sree Rarnulu Educational Society)
(Approved by NCTE)
(Affiliated to Acharya Nagarjuna University)
Eligible candidates can attend for the Spot Admissions & Category "B" Quota into B.Ed. course for the academic year 2025-26 along with all original certificates on or before 14-11-2025 . Admissions are subject to the guidelines & approval of competent authority.
Contact: 944083 7944, 998974 6328 Sd/- Secretary & Correspondent

## శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

మాచర్ల, నవంబరు 13 ప్రభాతవార్త: స్థానిక శాఖా గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు మాచర్ల గ్రంథాలయ ఇన్‌ఛార్జి అధికారి మాచర్ల మెర్సీ తెలిపారు. గురువారం స్థానిక గ్రంథాలయ ఆవరణలో విలేకరులతో ఆమె మాట్లాడారు. నవంబరు 14 మాజీ



ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పెట్టిన రోజు సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న గ్రంథాలయ వారోత్సవాలు ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు జరుగుతాయన్నారు. 14వ తేదీ, వారోత్సవాల ప్రారంభవ వేడుకలు, బాలల దినోత్సవం, 15వ తేదీ పుస్తక ప్రదర్శన, పఠన ప్రాముఖ్యత, 16వ తేదీన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించడం, 17వ తేదీన కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు, 18వ తేదీన పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వం, క్విజ్, క్రీడా పోటీలు, 19వ తేదీన మహిళలకు రంగవల్లి, అల్లికలు మొదలగు పోటీలు, 20వ తేదీ డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం. అనంతరం ముగింపు వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో పలు పాఠశాలల విద్యార్థులు, సేవా సంస్థల సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రంథాలయ అధికారి మెర్సీ కోరారు.

## మండల విద్యాశాఖాధికారికి ఘనసన్మానం

విజయపురిసౌత్, నవంబరు 13 ప్రభాతవార్త: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కోట్ల కోటేశ్వరరావు గురువారం తాత్కాలిక మాచర్ల మండల విద్యాశాఖాధికారి-1గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పేరెంట్స్ కమిటీ ఛైర్మన్ పాత్లవత్ రాంచంద్‌నాయక్ దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం



పేరెంట్స్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రాంచంద్ మాట్లాడుతూ విజయపురిసౌత్ నుంచి ఒక ఉపాధ్యాయుడిగా ఉంటూ నేడు మాచర్ల మండల విద్యాశాఖాధికారిగా బాధ్యతలు చేపట్టడం గర్వకారణమన్నారు. ఇలాంటి ఉన్నతమైన బాధ్యతలు మున్ముందు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా మరోపక్క పాఠశాల పూర్వవిద్యార్థి బిగ్‌హెల్ప్ సంస్థ అధినేత పాఠశాలకు అన్ని విధాలుగా చేస్తున్న కృషిని కొనియాడారు. కష్టకాలంలో పూర్వవిద్యార్థులు కలిసి విద్యార్థులకు ఉపాధ్యాయులను ఏర్పాటు చేసి ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యను అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేటి విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## 'హలో మాదిగ చలో ఢిల్లీ'ని విజయవంతం చేయండి

పెదకూరపాడు (నవంబర్ 13 ప్రభాతవార్త ): సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయి పై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో 17న చలో ఢిల్లీ కార్యక్రమం జరుగుతుందని ఎం ఎస్ పి జిల్లా కోశాధికారి కంచర్ల జాన బాబు మాదిగ అన్నారు.



గురువారం పెదకూరపాడు లో కరపత్రాలు ఆవిష్కరించారు. జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన కార్యక్రమం ఉంటుందని అన్నారు. పెదకూరపాడు మండలం నియోజకవర్గ నుంచి మాదిగ సోదరులు చలో ఢిల్లీ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కంచర్ల సుబ్బారావు కంచర్ల అమర్ రావెల బెంజిమెన్ తాళ్లూరు చక్రవర్తి కంచర్ల పిచ్చయ్య మాదిగ సోదరులు పాల్గొన్నారు.

## రబీలో శనగ పంటపై రైతులకు అవగాహన

యడ్లపాడు, నవంబర్ 13, ప్రభాతవార్త : గ్రామీణ అవగాహన కృషి అనుభవ పథకంలో భాగంగా యడ్లపాడు గ్రామంలో ఉన్న వ్యవసాయ కళాశాల బాపట్ల విద్యార్థినులు నిర్వహించిన రబీలో రైతులు వేయబోయే శనగ పంటపై రైతు శిక్షణా కార్యక్రమానికి ఏరువాక కేంద్రం కో ఆర్డినేటర్ డాక్టర్ ఎమ్ నగేష్, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ పివి సత్యగోపాల్ పాల్గొని ప్రస్తుతం సాగుచేయబోయే శనగ పంటలో పాటించవలసనిన మేలైన యాజమన్య పద్ధతులను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనగ విత్తేముందు విధిగా విత్తన శుద్ధి చేయాలన్నారు. ముందుగా కార్బెండజమ్



2.5గ్రాములు ఒక కిలో విత్తనంకు చొప్పున తర్వాత 10గ్రాముల ట్రైకోడెర్మా పొడితో విత్తన శుద్ధిచేసినట్లయితే పంటను ఎండుతెగుళ్ల బారినుండి కాపాడుకోవచ్చున్నారు. ఎకరానికి 30నుండి35కిలోల విత్తనం వాడుకోవాలన్నారు. వరుసల మధ్య 12అంగుళాలు మొక్క మధ్య 4అంగుళాలు దూరంలో విత్తుకోవాలన్నారు. అలాగే ఎకరానికి 18కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్ వాడుకోవాలని, డిఎపి వాడినట్లయితే 8నుండి10కిలోల నీటిలో కరిగే గంధకాన్ని వేసుకోవాలన్నారు. విత్తిన 24గంటలలోపు పెండిమిథాలిన్ కలుపు మందును ఎకరానికి 1,1.2లీటర్ల చొప్పున వాడుకున్నట్లయితే కలుపును సమర్థవంతంగా నివారించు కోవచ్చునన్నారు. కొమ్మలు వేసేదశలో అలాగే గింజ గట్టిపడే దశలో ఒక తేలికపాటి తడిఇచ్చినట్లయితే మంచి దిగుబడులు వస్తాయన్నారు. అలాగే శనపచ్చ పురుగు నివారణకు ఎకరానికి 4చొప్పున లింగాకర్షక బుట్టలను వాడుకోవాని, జొన్న పొలంచుట్టూ వరుస వేసుకోవాలన్నారు. పక్షులు స్థావరాలు ఏర్పాటుచేసు కుంటే పక్షులు పురుగు ఉధృతిని తగ్గిస్తాయన్నారు. బంతి మొక్కలు అక్కడక్కడ వేసుకోవాలన్నారు. కార్యక్రమంలో రైతులు పోపూరి శివరామకృష్ణ, పోపూరి వీరయ్య, కల్లూరి రామారావు, శ్రీనివాసరెడ్డి, కల్లూరి శివరామకృష్ణ, శ్రీనివాసరావు, మోహనరావు తదితర రైతులు పాల్గొన్నారు.

## ఆక్రమణల చెరలో చర్చి పురాతన రోడ్డు

పెదకూరపాడు, నవంబర్ 13 (ప్రభాతవార్త): తెలుగు బాప్టిస్ట్‌కి వెళ్లే పురాతన రోడ్డు ఆక్రమణకు గురై వర్షం వచ్చే సమయంలో వాగు పొంగిపొర్లుతుందని ఎమ్మార్పీఎస్ నేతలు మంగళగిరి టిడిపి జాతీయ కార్యాలయంలో గ్రీవెన్స్ లో వినతిపత్రం అందించారు. అనంతరం జనసేన కార్యాలయంలోని జనవాణి కార్యక్రమంలో కూడా వినతిపత్రం అందించామని జిల్లా ఎంఎస్పి కోశాధికారి కంచర్ల జాన





బాబు మాదిగ తెలిపారు. ఆక్రమణకు గురైన రోడ్డుపై మరుగుదొడ్లు నిర్మించి జనవాసాలు నివసించే ప్రదేశంలో దుర్వాసన వస్తుందని అన్నారు. ఉన్న రోడ్డు చిన్నది అయిపోయిందని, పురాతన రోడ్డు ఆక్రమణ నుండి తొలగిస్తే తమ చర్చికి వెళ్లేందుకు చివరి వరకు రోడ్డు ఉంటుందని వారన్నారు. కమిటీ సభ్యులు ఎంఆర్పిఎస్ సభ్యులు స్థానిక ప్రజలు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కంచర్ల సుబ్బారావు రిటైర్డ్ ఆర్మీ, రావెల బెంజిమెన్, కంచర్ల అమర్, తదితరులు పాల్గొన్నారు.

## సాయి అన్నపూర్ణాలయానికి రూ. 1.01.111 విరాళం

పెదనందిపాడు నవంబర్ 13 (ప్రభాతవార్త) పెదనందిపాడు సాయి మందిర్ ఆధ్వర్యంలో నిర్మించిన



సాయి అన్నపూర్ణాలయంలో. ప్రతి గురువారం క్రమం తప్పకుండా జరుగుతున్న అన్నదానానికి పెదనందిపాడు నివాసి కొల్లిపర ఉమామహేశ్వరరావు రోజా రాణి దంపతులు. కుమారులు అనుదీప్. అరవింద్ లు. లక్ష ఒక వెయ్యి 111 రూపాయలు. నగదు సాయి మందిర్ కోశాధికారి తడవర్తి సురేష్ బాబు. యలవర్తి పాపాచారి. దాసరి శివ లకు అందజేశారు. ఈ సందర్భంగా దాతలను కమిటీ సభ్యులు నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

## పెదనందిపాడు మండల టిడిపి ముస్లిం మైనార్టీ అధ్యక్షునిగా ఖలీల్



పెదనందిపాడునవంబర్ 13,(ప్రభాతవార్త): పెదనందిపాడు మండల తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడిగా పెదనందిపాడు కి చెందిన షేక్ ఖలీల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఖలీల్ మంత్రి లోకేష్ ను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీలో తనకు ఇంత గౌరవం కల్పించిన సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అనంతరం ఖలీల్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ . పార్టీ కోసం కష్టపడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీని మరింత బలపరిచేందుకు కృషి చేస్తానన్నారు.నా పదవికి తోడ్పడిన నియోజకవర్గం నాయకులకు.మండల సీనియర్ నాయకులకు. కార్యకర్తలకు తన శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## అన్ని వర్గాల అభ్యున్నతే చంద్రబాబు ధ్యేయం!

కారంపూడి, నవంబరు 13 ప్రభాతవార్త: అన్ని వర్గాల అభ్యున్నతే సీఎం చంద్రబాబు నాయుడు ధ్యేయమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో పర్యటించిన ఆయన ఎస్సీ కాలనీలో రూ.15 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాలుకు భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ సత్యనారాయణ,



సర్పంచ్ బాలునాయక్, ఎంపీపీ బోల్నేడి శ్రీనివాసరావు, టీడీపీ మండలాధ్యక్షులు గోల్ల సురేష్‌యాదవ్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, యువనాయకులు జూలకంటి అక్కిరెడ్డి, మునుగోటి సత్యం, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జానీ, బొమ్మిన శేషగిరి తదితరులు పాల్గొన్నారు.

## నూజెండ్లలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

నూజెండ్ల,నవంబర్13,ప్రభాతవార్త: వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన నూజెండ్ల గ్రామం రైతు సేవాకేంద్రం నందు రైతులకు సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించారు. మండల ఏవో ఆంజనేయులునాయక్ కార్యక్రమాన్ని



పర్యవేక్షించి రైతులకు అవగాహన కల్పించారు. ఎలుకల మందు కలిపిన నూకలను పేపర్‌లో చిన్న చిన్న పొట్లాలుగా కట్టి ఎలుకల సజీవ బొరియల్లో వేసి మట్టితో పూడ్చిపెట్టాలని తద్వారా ఎలుకల నిర్మూలన నూరు శాతం జరుగుతుందని వివరించారు. అనంతరం నూజెండ్ల పీఏసీఎస్ ఛైర్మన్ అంజిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ ద్వారా వందశాతం రాయితీపై బ్రోమోడయోలిన్ మందును అందజేసు_ందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీర్ల వెంకటస్వామి,సూరిబాబు,డీసీ ఛైర్మన్ నక్కా బుల్లేశ్వరరెడ్డి,సొసైటీ డైరెక్టర్ బ్రహ్మనాయుడు,చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం: చీఫ్‌విప్ జీ.వీ

శావల్యాపురం,నవంబర్13,ప్రభాతవార్త: రైతు సంక్షేమానికి,అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని బొందిలిపాలెం గ్రామంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం



గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా చీఫ్‌విప్ జీ.వీ హాజరై రైతులకు ఉచితంగా ఎలుకల నిర్మూలన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాటా్లడుతూ సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం ద్వారా రైతులు పంట పొలాలను కాపాడుకోవాలని చెప్పారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి,వ్యవసాయాభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని తెలిపారు. రైతులకు వ్యవసాయ యంత్రపరికరాలు,ఎరువులు,విత్తనాలు సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. నూరుశాతం ఉచితంగా ఎలుకల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు,వ్యవసాయాధికారులు,రైతులు పాల్గొన్నారు.

## 15 నుంచి అంతర్ జిల్లాల బాలబాలికల కబడ్డీ పోటీలు

వినుకొండ,నవంబర్13,ప్రభాతవార్త: పట్టణంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానం నందు ఈ నెల 15 నుంచి 17వ తేది వరకు అంతర్ జిల్లాల బాలబాలికల కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించనున్నటు_ పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ ఎన్. సురేష్‌కుమార్ గురువారం తెలియజేశారు. ఉమ్మడి 13 జిల్లాల నుంచి 26 జట్లు పాల్గొంటారని ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను



రాష్ట్ర స్థా యి జట్టుకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొనా న్నరు. గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు,త్రిపురాపురం మేజర్ డీసీ ఛైర్మన్ గంగినేని రాఘవ మాట్లాడుతూ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు సూచనల మేరకు స్థానిక కౌన్సిలర్ పత్తి వేదవతి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో ఎన్నార్టీ డివిజనల్ ఎస్‌జిఎఫ్ కో ఆర్డినేటర్ వై.వి చిరంజీవిరావు,వినుకొండ వ్యాయామ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు అంగటి బాజు,కార్యదర్శి గణప వీరాంజనేయులు,పీఈటి రాగుల రాధాకృష్ణమూర్తి,పాపచాని చిన్నామయ్య,కాకుమాను రాజేష్,మద్దం వెంకటేశ్వర్లు,ఎన్.వెంకటరత్నం,జి.చిన్న అంకారావు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెదకంచర్లలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం

వినుకొండ,నవంబర్13,ప్రభాతవార్త: వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పెద్ద కంచర్ల గ్రామంలో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం గురువారం చేపట్టారు. ఏవో వరలక్ష్మి పాల్గొని ఎలుకల వల్ల పంటకు జరిగే నష్టాన్ని రైతులకు చక్కగా వివరించారు. వరి నూక 96పాళ్లు,మంచి నూనె రెండు పాళ్లు,బ్రోమోడైయెలిన్ రెండు పాళ్లు కలిపిన విషపు ఎరను ప్యాకెట్లుగా తయారు చేసి




ఎలుకల బొరియల దగ్గర వేయడం ద్వారా సామూహిక ఎలుకల నిర్మూలన చేయబడుతుందని తెలిపి రైతులకు ఎర ప్యాకెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఈవో ఆరిఫ్,రైతు సేవా కేంద్రం సిబ్బంది యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు



ఈపూరు,నవంబర్13,ప్రభాతవార్త: ముప్పాళ్ళ శాఖ గ్రంథాలయం నందు ఈ నెల 14వ తేది నుంచి 20వ తేది వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారిణి ఎస్.నాగలక్ష్మి గురువారం తెలిపారు. వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, చి త్రలేఖనం,క్విజ్,క్రీడలు తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## నేడు చీఫ్‌విప్ జీ.వీ ఆధ్వర్యంలో ప్రజాదర్బార్

వినుకొండ,నవంబర్13,ప్రభాతవార్త: నేడు ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఆధ్వర్యంలో పట్టణంలోని కొత్తపేట నందు గల కార్యాలయం వద్ద ప్రజాదర్బార్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజా వినతులను జీ.వీ స్వీకరిస్తారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ప్రజలు ఏమైనా సమస్యలు ఉంటే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.



14-11Pg5 9_14-11Pg5.qxd 13/Nov/25 10:54 PM Page 1



# బీహార్ కౌంటింగ్‌కు భారీ ఏర్పాట్లు

## నేటి ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ఆరంభం - విజయోత్సవ ర్యాలీలపై ఇసి నిషేధం - 8 ఉప ఎన్నికల ఫలితాలూ నేడే

**న్యూఢిల్లీ, నవంబరు 13:** బీహార్ ఎన్నికల కౌంటింగ్‌కు సర్వం సిద్ధమైంది. శుక్రవారం ఉదయం 8గం.లకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుంది. సాయంత్రం 5గంటల కల్లా తుది ఫలితాలు వెలువడనున్నాయి. బీహార్‌లోని 243 నియోజకవర్గాల్లో ఓట్ల లెక్కింపు కోసం విస్తృత ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. మైక్రో అబ్జర్వర్‌తో కూడిన 4,372 కౌంటింగ్ టేబుళ్లను ఏర్పాటు చేసినట్లు సిఇఓ వినోద్ సింగ్ గుంజియల్ తెలిపారు. కౌంటింగ్ కోసం దాదాపు 18వేల మందికి పైగా ఆయా అభ్యర్థులు తమ ఏజెంట్లును నియమించు కున్నారని వివరించారు. పోలీసులు, పారా మిలిటరీ బలగాలతో మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు డిజిపి వినయ్ కుమార్ తెలిపారు. చెనారి అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిపై ఫిర్యాదులు రావడంతో అతడిని కౌంటింగ్ ప్రక్రియతో సహా ఎన్నికలకు సంబంధించిన అన్ని విధుల నుంచి తప్పించినట్లు సిఇఓ వినోద్ సింగ్ తెలిపారు. బీహార్‌లో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి 67.13శాతం ఓటింగ్ నమోదు కావడంతో చరిత్ర సృష్టించింది. భారత ఎన్నికల సంఘం ప్రకారం, 1951 తర్వాత బీహార్‌లో ఇదే అత్యధికం. 62.98శాతం మంది పురుషులు, 71.78శాతం మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకుని మరో రికార్డు సృష్టించారు. రెండు దశల్లో జరిగిన పోలింగ్‌లో ఏ ఒక్క బూత్‌లోనూ రీపోలింగ్‌కు అవకాశం లేకుండా చాలా ప్రశాంతంగా ఈసారి ఎన్నికల ప్రక్రియ ముగియడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఎన్నికల ఫలితాలపై అధికార ఎన్‌డిఏ, విపక్ష మహాఘట్ బంధన్ గెలుపు ధీమాతో ఉన్నాయి. ఎగ్జిట్ పోల్స్ మాత్రమే అధికార ఎన్‌డిఏ వైపు మొగ్గు చూపాయి. అత్యంత ప్రాముఖ్యమున్న తొమ్మిది సంస్థల ఎగ్జిట్ పోల్స్ అంచనా ప్రకారం 243 సభ్యుల అసెంబ్లీలో ఎన్‌డిఏ సరాసరి 147 స్థానాలు విజయం సాధించనుంది. ఎగ్జిట్ పోల్స్‌ను అధికార ఎన్‌డిఏ నేతలు స్వాగతించగా, ప్రతిపక్ష మహాఘట్‌బంధన్ నాయకులు తిరస్కరించారు. ఎగ్జిట్ పోల్స్‌ను నకిలీవిగా జన్ సురాజ్ పార్టీ చీఫ్ ప్రశాంత్ కిశోర్ అభివర్ణించారు. మరి బీహార్ ఓటరు తీర్పు ఎటు వైపు ఉంటుందో వేచిచూడాలి.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో పాట్నాలో నవంబర్ 16 వరకు మోడల్ ప్రవర్తనా నియమావళి పొడిగించారు. విజయోత్సవ ర్యాలీల పై నిషేధం విధించారు. ఢిల్లీ పేలుడుతో అప్రమత్తమైన కేంద్ర ఎన్నికల సంఘం, బీహార్ అధికార యంత్రాంగం.. శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.

**8 అసెంబ్లీ ఉప ఎన్నికల ఫలితాలు కూడా:** ఆరు రాష్ట్రాలు, ఓ కేంద్ర పాలిత ప్రాంతంలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈనెల 11న జరిగిన పోలింగ్‌కు సంబంధించిన ఓట్ల లెక్కింపు శుక్రవారం ఉదయం 8 గం.లకు ప్రారంభం కానుంది. జమ్మూకాశ్మీర్‌లోని బుద్గామ్, నగ్రోటా, అంటా(రాజస్థాన్), నుపాడ(ఒడిశా), జూబ్లీహిల్స్ (తెలంగాణ),

దంపా(మిజోరం) ఘట్‌శిల్ (జార్ఖండ్), టర్న్‌టరన్(పంజాబ్) నియోజక వర్గాల్లో ఓటర్లు ఇచ్చిన తీర్పు వెలువడనుంది.

అధికార పార్టీకి అనుకూలమా? ప్రతిపక్ష పార్టీకి అందలమా? అన్నది ఉదయం 10గంటలకల్లా తేలిపోనుంది.





# నేరచరితుల కట్టడికే పార్లమెంటు జెపిసి

## ఎంపి అపరాజితా సారంగి నేతృత్వంలో 31మందితో కమిటీ

**న్యూఢిల్లీ, నవంబరు 13:** రాజకీయాల్లోకి నేర చరిత్ర కలిగిన వారికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కళంకిత మంత్రుల తొలగింపు కోసం పార్లమెంటులో బిల్లును తీసుకువచ్చింది. దీని ప్రకారం ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు ఎవరైనా సరే తీవ్రమైన నేరపూరిత కేసుల్లో నెల రోజులు అనగా వరుసగా 30 రోజులు జైల్లో గడుపుతున్న వారిని తొలిగించేందుకు ఈ బిల్లును తీసుకు వచ్చింది. ఈక్రమంలో ఈ బిల్లును సమీక్షించేందుకు కతాను లోక్‌సభ సంయుక్త పార్లమెంటరీ కమిటీ(జేపీసీ)ని బుధవారం నాడు ఏర్పాటు చేసింది. దీనికి బీజేపీ మహిళా ఎంపి అపరాజితా సారంగి సారథ్యం వహిస్తారని లోక్‌సభ సెక్రటేరియట్ ఒక ప్రకటనలో వెల్లడించింది. తీవ్రమైన నేరాల్లో జైల్లో ఉన్న వారిని పదవులు నుంచి తొలగించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఇటీవల రాజ్యాంగ సవరణ చేసింది. ఇది 130వ రాజ్యాంగ సవరణ బిల్లుకు కిందకు వస్తుంది. దీనితో పాటు కేంద్రం మరో రెండు బిల్లులను కూడా చేసింది. అవి జమ్మూ, కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ(సవరణ)బిల్లు-2025, కేంద్ర పాలిత ప్రభుత్వాల(సవరణ)బిల్లు- 2025లను తీసుకు వచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ బిల్లులను సమీక్షించేందుకు గాను లోక్‌సభ జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేసింది. దీనిలో మొత్తంగా 31 మంది సభ్యులు ఉన్నట్లు లోక్‌సభ బుధవారం ప్రకటించింది. అయితే ప్రతిపక్ష పార్టీలు ఈ కమిటీని తీవ్ర స్థాయిలో వ్యతిరేకించడమే కాక బహిష్కరించాయి కూడా. నలుగురు విపక్ష పార్టీల సభ్యులకు కమిటీలో చోటు కల్పించారు. ఈ మొత్తం 31 మంది సభ్యుల్లో ఒక నామినేట్ సభ్యుడు సహా కాషాయ పార్టీ నుంచి 15 మంది ఉన్నారు. అలానే ఎన్‌డీఏ భాగస్వామ్య పార్టీల నుంచి 11 మందికి అవకాశం ఇచ్చారు. మిగిలిన సభ్యులను ప్రతిపక్ష పార్టీల నుంచి తీసుకున్నారు. వీరిలో ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ, వైసీపీ నుంచి నిరంజన్ రెడ్డి, అకాలీదళ్ పార్టీ నుంచి హర్‌సిమ్రత్ బాదల్, ఎన్సీపీ-ఎస్పీ పార్టీ నాయకురాలు సుప్రియా సూలేలను కూడా సభ్యులుగా ఎంపిక చేశారు. ఈ ప్యానెల్‌లో తాము చేరబోమని కాంగ్రెస్ పార్టీతో పాటు తృణముల్ కాంగ్రెస్ పార్టీ, బీఆర్ఎస్, బిజూ జనతాదళ్ పార్టీలు ఇప్పటికే ప్రకటించాయి.

# ఢిల్లీలో బస్సు పేలడంతో ఉద్రిక్తత



**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఢిల్లీలోని రాడిసన్ హోటల్ వద్ద గురువారం ఉదయం ఒక్కసారిగా భారీ శబ్దం వినిపించింది. దీంతో మరో పేలుడు జరిగిందని జనం వణికిపోయారు. ఓ మహిళ ఫోన్ చేయడంతో పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకున్నాయి. వాహనాల రాకపోకలను దారిమళ్లించి ఘటనా స్థలంలో క్షుణ్ణంగా పరిశోధించగా బస్ టైర్ పేలడం వల్లే భారీ శబ్దం వచ్చిందని తేలింది. దీంతో స్థానికులతో పాటు పోలీసులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు మీడియాకు ఓ స్టేట్ మెంట్ విడుదల చేశారు. గురువారం ఉదయం ఓ మహిళ ఎమర్జెన్సీ నెంబర్ కు కాల్ చేసింది. తాను గురుగ్రామ్ వెళుతుండగా మహిపాల్ పూర్ ఏరియాలోని రాడిసన్ హోటల్ సమీపంలో పేలుడు శబ్దం వినిపించిందని తెలిపింది.

దీంతో తమ సిబ్బంది, ఫైర్ సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే, అక్కడ ఎలాంటి అనుమానాస్పద ఘటన జరిగినట్లు కనిపించలేదని చెప్పారు. స్థానికులను, వాహనదారులను ఆరా తీయగా ఓ గార్డు అసలు విషయం వెల్లడించాడని తెలిపారు.



# ప్రతి కాశ్మీరీ ఉగ్రవాదికాదు

**అందరినీ ఒకే కోణంలో చూడవద్దు**

**జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా**

**శ్రీనగర్, నవంబరు 13:** ఢిల్లీలో ఇటీవల జరిగిన బాంబు పేలుడు నేపథ్యంలో జమ్ము కాశ్మీరలోని కశ్మీరీ ముస్లింలపై విపక్ష చూపించే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి కశ్మీరీ ముస్లిం ఉగ్రవాది కాదని, ప్రజలందరినీ ఒకే కోణంలో చూడవద్దని ఆయన స్పష్టం చేశారు. కేవలం కొద్దిమంది చేసే తప్పులకు మొత్తం సమాజాన్ని నిందించడం సరికాదన్నారు. ఎర్రకోట మెట్రో స్టేషన్ సమీపంలో జరిగిన పేలుడులో 13 మంది మరణించగా, అనేక మంది గాయపడిన సంగతి తెలిసిందే. ఈ దారుణ ఘటనను తీవ్రంగా ఖండించిన ఒమర్ అబ్దుల్లా, అమాయక ప్రజలను ఇంత క్రూరంగా చంపడాన్ని ఏ మతమూ సమర్థించదని అన్నారు. గురువారం జమ్మూలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. మనం ఒక విషయం గుర్తుంచుకోవాలి. జమ్మూకశ్మీర్‌లోని ప్రతి పౌరుడూ ఉగ్రవాది కాదు, ఉగ్రవాదులతో సంబంధం ఉన్నవాడూ కాదు. శాంతి, సోదరభావాన్ని దెబ్బతీసేది కేవలం కొద్దిమంది మాత్రమే. మనం కశ్మీరీలందరినీ, ప్రతి కశ్మీరీ ముస్లింను ఉగ్రవాదిగా చూస్తే, ప్రజలను సరైన మార్గంలో నడిపించడం కష్టమవుతుందని ఒమర్ వివరించారు. ఈ పేలుడు వెనుక ఉన్న అసలైన దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని, విచారణ పేరుతో అమాయకులను వేధించవద్దని ఆయన డిమాండ్ చేశారు. ఉగ్రవాద ఘటనల్లో డాక్టర్లు వంటి చదువుకున్న వారు పట్టుబడటంపై అడిగిన ప్రశ్నకు ఒమర్ బదులిస్తూ, గతంలో మనం యూనివర్సిటీ ప్రొఫెసర్లను ఇలాంటి కేసుల్లో చూడలేదా? చదువుకున్న వారు ఇలాంటి పనుల్లో పాల్గొనరని ఎవరు చెప్పారు? వారు కూడా పాల్గొంటున్నారని అన్నారు.



# శిక్షణ ఇచ్చి తిరిగి వెళ్లిపొండి!

## వలస కార్మికులపై యుఎస్ ఆర్థిక సలహాదారు బెస్సెంట్ అక్కసు

**వాషింగ్టన్,నవంబరు 13:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజాగా హెచ్1బీ వీసాల విషయంలో యూటర్న్ తీసుకున్న విషయం అందరికీ తెలిసిందే. ఆయన వలస కార్మికుల గురించి పాజిటివ్‌గా మాట్లాడారు. అమెరికా పారిశ్రామిక సెక్టార్‌తో పాటు రక్షణ రంగంలో పురోగతి సాధించాలంటే నైపుణ్యం ఉన్న కార్మికులను విదేశాల నుంచి అమెరికాకు రప్పించాలని అయితే, అది పరిమిత స్థాయిలో ఉండాలని అన్నారు. కానీ వీటిపై తాజాగా ట్రంప్ ఆర్థిక సలహాదారుల్లో ఒకరైన ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ నీళ్లు చల్లారు. ట్రంప్ తీసుకు రాబోతున్న కొత్త విధానం నాలెడ్జ్ ట్రాన్స్‌ఫర్ ప్రయత్నమేనని అభివర్ణించారు. దశాబ్దాల ఔట్‌సోర్సింగ్ తర్వాత అమెరికన్ తయారీ రంగాన్ని తిరిగి నిర్మించడం ఈ విధానం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు. నైపుణ్యాలు కలిగిన విదేశీ కార్మికులను మూడు, ఐదు లేదా ఏడు సంవత్సరాల పాటు అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇవ్వడానికి దేశంలోకి తీసుకురావాలని అధ్యక్షుడు భావిస్తున్నారు. ఆ తర్వాత వారు ఇంటికి వెళ్లిపోవచ్చు, అప్పుడు అమెరికన్ కార్మికులు ఆ స్థానాలను భర్తీ చేస్తారని బెస్సెంట్ పేర్కొన్నారు. విదేశీ కార్మికులు అమెరికన్ల ఉద్యోగాలను లాక్కుంటారనే ఆందోళనలను ఆయన తోసిపుచ్చారు.

ఇకపై విదేశీ నిపుణులు వచ్చి అమెరికన్ కార్మికులకు శిక్షణ ఇచ్చి తిరిగి వెళ్లిపోతారని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగానే బెస్సెంట్ ట్రంప్ పరిపాలన ఆర్థిక ఎజెండాను కూడా ప్రస్తావించారు. సంవత్సరానికి 1,00,000 డాలర్ల కంటే తక్కువ సంపాదించే కుటుంబాలకు సుంకాల ద్వారా వచ్చే డబ్బుల్లోంచి 2,000 వేల డాలర్లు అందించబోతున్నట్లు వివరించారు. బలమైన వాణిజ్య విధానాల ప్రయోజనాలు మధ్యతరగతి కుటుంబాలకు కూడా అందేలా చూడటంలో ఇది భాగమని ఆయన స్పష్టం చేశారు.

# సంపన్నుల సరదా.. రూ. కోట్లు ఇచ్చి మనుషుల వేట!



**సరాయెవో, నవంబరు 13:** యుద్ధంతో అల్లాడుతోన్న ప్రజలపై కనికరం చూపాల్సింది పోయి.. కొందరు సంపన్నులు అరాచకానికి పాల్పడ్డారు. సరదా కోసం భారీగా సొమ్ములు వెచ్చించి మరీ అమాయక పౌరులను వేటాడి చంపారు. దాదాపు మూడు దశాబ్దాల కిందట బోస్నియాలో చోటుచేసుకున్న ఈ నరమేధం తాజాగా బయటపడింది. దీంతో ఆ సంపన్నులపై ఇటలీ దర్యాప్తు చేపట్టింది. 1992-95 మధ్య బోస్నియాలో జరిగిన యుద్ధం.. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఐరోపా చరిత్రలోనే అత్యంత హింసాత్మక సాయుధ ఘర్షణగా నిలిచింది. 1992 ఆరంభంలో బోస్నియా-హర్జెగోవినాను గణతంత్ర ప్రాంతంగా అంతర్జాతీయ సమాజం గుర్తించింది. దీన్ని వ్యతిరేకించిన 'బోస్నియా సెర్బ్‌' తన దళాలతో కలిసి బోస్నియా రాజధాని సరాయెవో నగరాన్ని ఆక్రమించి తమ నియంత్రణలోకి తీసుకున్నాయి. దాదాపు మూడేళ్లకు పైగా జరిగిన ఈ యుద్ధంలో 11 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ యుద్ధం సమయంలో కొందరు ఇటలీ దేశస్థులు అత్యంత దారుణాలకు పాల్పడ్డారని తాజాగా పలు అంతర్జాతీయ కథనాలు వెల్లడించాయి. వీరు డబ్బులిచ్చి సరాజెవో వీధుల్లో పౌరులను కాల్చి చంపినట్లు పేర్కొన్నాయి. 'స్నైపర్ టూరిజం' పేరుతో జరిగిన ఈ అరాచకాన్ని బోస్నియా సెర్బ్‌ దళాలు వెనకుండి నడిపించాయని తెలిపాయి. ఇటలీకి చెందిన సంపన్నులను సరాజెవో చుట్టూ ఉన్న కొండల ప్రాంతాలకు ఈ దళాలే తరలించాయట. అక్కడ వీరు స్నైపర్ తుపాకులతో అమాయకులను వేటాడి చంపినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఇందుకోసం ఆ సంపన్నులు లక్ష యూరోల వరకు (దాదాపు రూ. కోటి) వరకు చెల్లించారట. మనిషి బట్టి ఈ వేటకు నిర్ణయించారని, చిన్నారులైతే ఎక్కువ మొత్తం ఇచ్చే వారిని ఆ కథనాలు వెల్లడించాయి. వృద్ధులను ఉచితంగా వేటాడేందుకు దళాలు అనుమతించాయని తెలిపాయి. బోస్నియా యుద్ధం సమయంలో విదేశీయులు స్నైపర్ టూరిజానికి పాల్పడినట్లు గతంలోనే అనేకసార్లు కథనాలు వచ్చాయి. దీంతో ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్ట్ ఎజియో గవాజెనీ కొన్నేళ్ల కిందట నివేదిక తయారుచేశారు. అయితే, అందుకు తగిన ఆధారాలు లేకపోవడంతో దాన్ని పక్కనబెట్టారు. ఈ క్రమంలోనే 2022లో స్లోవేనియా దర్శకుడు ఒకరు 'సరాయెవో సఫారీ' పేరుతో డాక్యుమెంటరీ చిత్రాన్ని విడుదల చేశారు. దీన్ని చూసిన తర్వాత ఎజియో గవాజెనీ మళ్లీ తన పరిశోధనలు ప్రారంభించారు. బోస్నియా సెర్బ్ మిలిటరీ అధికారి సహా పలువురి నుంచి వాంగ్మూలాలను సేకరించి వాటి ఆధారాలతో నివేదిక రూపొందించారు. దాన్ని ఇటలీ దర్యాప్తు అధికారులకు సమర్పించారు. ఆయన పెట్టిన కేసు ఆధారంగా తాజాగా దీనిపై మిలాన్ అధికారులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఈ కథనాలు ఇటలీలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

## సంక్షిప్తంగా..

### మాదక ద్రవ్యాల నుంచి కాశ్మీర్‌కు విముక్తి కలగాలి: శ్రీశ్రీరవిశంకర్



**న్యూఢిల్లీ, నవంబర్ 13:** మాదక ద్రవ్యాల నుంచి కశ్మీర్ విముక్తి పొందేలా అందరూ కృషి చేయాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ అన్నారు. హింస లేని సమాజం, వ్యాధి లేని శరీరం, గందరగోళం లేని మనస్సు, దుఃఖం లేని ఆత్మ తన కల అని చెప్పారు. ఇవి ప్రతి ఒక్కరి జన్మహక్కు అన్నారు. ఈ నెల 11న జమ్మూకశ్మీర్‌లోని శ్రీనగర్ బక్షి స్టేడియంలో ఆ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 'ఎడ్యూ యూత్ డ్రగ్ ఫ్రీ కశ్మీర్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 50 కళాశాలలు, 4 విశ్వవిద్యాలయాల నుంచి సుమారు 20వేలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. వారందరితో రవిశంకర్ మాదకద్రవ్య రహిత భవిష్యత్తు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాదకద్రవ్య రహిత భవిష్యత్తు ప్రతిజ్ఞ చేయించారు.

### బంగ్లాదేశ్‌లో మళ్లీ చెలరేగిన హింస



**ఢాకా, నవంబరు 13:** బంగ్లాదేశ్‌లో మరోసారి హింస చెలరేగింది. మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడినందుకు గానూ మాజీ ప్రధాని షేక్ హసీనాపై నమోదైన కేసుల విషయంలో ఈ నెల 17న తీర్పు వెలువడనుంది. ఈ తీర్పు రానున్న సమయంలో పలు చోట్ల దాడులు జరుగుతున్నాయి. గత పరిణామాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం రాజధాని నగరం ఢాకాలో భద్రత పెంచింది. మరీ ముఖ్యంగా తీర్పును వెలువరించే ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్ (ఐసిటి) చుట్టూ సెక్యూరిటీని కట్టుదిట్టం చేశారు. హసీనా పార్టీ అవామీ లీగ్ ఢాకాలో లాక్‌డౌన్‌కు పిలుపునిచ్చింది. దాంతో గురువారం పోలీసులు, బోర్డర్ గార్డ్ సెక్యూరిటీని భారీ స్థాయిలో మోహరించారు. రాజధాని నగరంలోకి ప్రవేశించే మార్గాల వద్ద పలు చెక్ పాయింట్లను ఏర్పాటు చేసి, ముమ్మర తనిఖీలు చేస్తున్నారు.

### ఢిల్లీ పేలుళ్లకు మద్దతిస్తూ పోస్టులు! అసోంలో 15 మంది అరెస్టు



**గువాహతి, నవంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కారు బాంబు పేలుళ్ల ఘటన దేశవ్యాప్తంగా విషాదం నింపగా, కొందరు మాత్రం దీనిపై పైశాచిక ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ పేలుళ్లకు సంబంధించి సోషల్ మీడియాలో అనుచిత, అవమానకరమైన పోస్టులు పెట్టిన వారిపై అసోం ప్రభుత్వం ఉక్కుపాదం మోపింది. రాష్ట్రవ్యాప్తంగా 15 మందిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ స్వయంగా వెల్లడించారు. ఢిల్లీలోని ఎర్రకోట సమీపంలో జరిగిన ఈ దుర్ఘటనలో 12 మంది ప్రాణాలు కోల్పోగా, 20 మందికి పైగా గాయపడిన విషయం తెలిసిందే.

ఈ విషాద ఘటనను కీర్తిస్తూ పోస్టులు పెట్టిన వారిపై అసోం పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ మేరకు ఈ ఉదయం సీఎం హిమంత బిశ్వ శర్మ ఎక్స్ వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు. ఢిల్లీ పేలుళ్లపై అవమానకరమైన పోస్టులు పెట్టినందుకు అసోంలో ఇప్పటివరకు 15 మందిని అరెస్టు చేశాం. నిన్న రాత్రి ఆరుగురిని అరెస్టు చేయడంతో ఈ సంఖ్య 15కి చేరిందని ఆయన తెలిపారు.

# ఖైదీల రెమిషన్ విడుదలలో విఫలమైన రాష్ట్రాలు

## ఐదు రాష్ట్రాలకు సుప్రీం నోటీసులు

**న్యూఢిల్లీ, నవంబరు 13:** ఖైదీల ముందస్తు విడుదల (కమిషన్) విధానాలను పూర్తిగా అమలు చేయడంలో విఫలమైన ఐదు రాష్ట్రాలకు సుప్రీంకోర్టు చివరి అవకాశం ఇచ్చింది. అస్సాం, హిమాచల్ ప్రదేశ్, మేఘాలయ, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు రెండు నెలల్లోగా ఈ విధానాలను సంపూర్ణంగా అమలు చేయాలని గురువారం గడువు విధించింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం.. బెయిల్, రెమిషన్ విధానాలకు సంబంధించిన సమస్యలపై సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీం స్ట్రాటజీ ఫర్ గ్రాంట్ ఆఫ్ బెయిల్ కేసులో ఈ ఆదేశాలు జారీ చేసింది. లిజ్ మాథ్యూ వాదనలను పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం, ఈ ఐదు రాష్ట్రాలు తమ ముందస్తు విడుదల విధానాలను, నిబంధనలను ఇంకా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని గుర్తించింది. రాష్ట్ర ప్రభుత్వాల తరపున చేసిన విజ్ఞప్తిని అంగీకరిస్తూ, చివరి అవకాశంగా, ఈ ఐదు రాష్ట్రాలు పూర్తిస్థాయిలో నిబంధనలు పాటించేందుకు ఈ ఉత్తర్వుల తేదీ నుంచి రెండు నెలల సమయం ఇస్తున్నామని ధర్మాసనం స్పష్టం చేసింది. అదే సమయంలో కేరళ పాక్షికంగానే నిబంధనలు అమలు చేసిందని పేర్కొన్న కోర్టు, ముందస్తు విడుదల అభ్యర్థనలను తిరస్కరించినప్పుడు కారణాలను తప్పనిసరిగా వెల్లడించేలా చట్టపరమైన సవరణ చేసేందుకు నాలుగు నెలల గడువు ఇచ్చింది. ఈ సందర్భంగా ధర్మాసనం కీలకమైన సూచన చేసింది. ఒక ఖైదీ ముందస్తు విడుదలకు అర్హత సాధించడానికి కనీసం ఆరు నెలల ముందే అతని కేసును రాష్ట్ర ప్రభుత్వాలు సమీక్షించాలని ఆదేశించింది. దీనివల్ల అర్హత పొందిన తర్వాత కూడా ఖైదీలు అనవసరంగా జైలులో గడపాల్సిన పరిస్థితిని నివారించవచ్చని అభిప్రాయపడింది. ఈ కేసులో మరో ముఖ్యమైన ఆదేశాన్ని సుప్రీంకోర్టు జారీ చేసింది. రెమిషన్ విధానాల అమలు పురోగతిని ఆయా రాష్ట్రాల హైకోర్టులు పర్యవేక్షించాలన్న లిజ్ మాథ్యూ సూచనను అంగీకరించింది. సంబంధిత హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు సుమోటోగా రిట్ పిటిషన్ నమోదు చేసి, ఆ తర్వాత ఒక డివిజన్ బెంచ్‌ను ఏర్పాటు చేసి రెమిషన్, ముందస్తు విడుదల విధానాల అమలును పర్యవేక్షించాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది.

# సైన్యాధ్యక్షుడికే సర్వాధికారాలు

## పాక్‌లో సైనిక పెత్తనానికి చట్టబద్ధత

**ఇస్లామాబాద్, నవంబరు 13:** పాకిస్థాన్ సైన్యాధ్యక్షుడికి అపరిమిత అధికారాలు కట్టబెడుతూ, అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు అధికారాలను పరిమితం చేస్తూ రూపొందించిన రాజ్యాంగ సవరణ బిల్లుకు పాక్ పార్లమెంటు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం దేశంలో ప్రజాస్వామ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ కొత్త చట్టం ప్రకారం ప్రస్తుత ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్‌ను "చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్" అనే నూతన పదవిలో నియమించనున్నారు. ఈ హోదాతో ఆయనకు ఆర్మీతో పాటు నౌకాదళం, వాయుసేనపై కూడా పూర్తిస్థాయి అధికారాలు లభిస్తాయి. త్రివిధ దళాలపై సైన్యాధిపతికి అధికారికంగా కమాండ్ ఇవ్వడం ఇదే తొలిసారి. అలాగే ఈ చట్టంలోని నిబంధనలు మరింత వివాదాస్పదంగా మారాయి. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా అసిమ్ మునీర్ తన ర్యాంకును కొనసాగిస్తారు. ఆయనకు జీవితకాలం పాటు చట్టపరమైన విచారణల నుంచి పూర్తిస్థాయి రక్షణ కల్పించనున్నారు.

### మాస్కులు కూడా సరిపోని తీవ్రస్థాయిలో ఢిల్లీ కాలుష్యం

**న్యూఢిల్లీ,నవంబరు 13:** దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలో ఉంది. ఇప్పటికే గ్రాప్ 3 స్థాయిని దాటిపోవడంతో పగటిపూట 11 గంటలు దాటుతున్నా మంచుతో రోడ్లన్నీ తడిసిపోతున్నాయి. వాహనాల రాకపోకలు కూడా కనిపించనిస్థాయిలో ఓపక్క మంచుకురుస్తుంటే వాహన కాలుష్యం కూడా పెరిగిపోతోంది. ఈ నెల మొదటి వారంనుంచి కూడా రాజధాని నగరంలో వాయుకాలుష్యం తీవ్రస్థాయిలో పెరిగింది. పొరుగుననే ఉన్న హర్యానా, పంజాబ్‌సరిహద్దుల్లో రైతులు వరిదుబ్బులు కాల్చడంవల్లనే కాలుష్యం పెరుగుతోందని చెప్పినప్పటికీ వాహన కాలుష్యమే అధికంగా ఉందని తెలుస్తోంది. రాజధాని ప్రాంతంలో గాలి నాణ్యత రోజురోజుకూ క్షీణిస్తోంది. కొన్ని రోజులుగా గాలి నాణ్యత సూచిక 400కిపైనే నమోదవుతోంది. దీంతో రాజధాని వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో వాయు కాలుష్యం తీవ్రతపై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. ఢిల్లీలో వాయు కాలుష్య పరిస్థితిని చాలా తీవ్రమైనదిగా అభివర్ణించింది. వాయు కాలుష్య తీవ్రతకు మాస్కులు కూడా సరిపోవని వ్యాఖ్యానించింది.

# 43రోజుల షట్‌డౌన్ ముగింపు!

## ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై ట్రంప్ సంతకం



**వాషింగ్టన్, నవంబరు 13:** అగ్రరాజ్యం అమెరికా ప్రభుత్వం షట్‌డౌన్ సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ముగిసింది. అమెరికా చరిత్రలోనే అత్యధికంగా 43 రోజుల పాటు కొనసాగిన ఈ షట్‌డౌన్‌కు ముగింపు పలుకుతూ.. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం రాత్రి కీలకమైన ప్రభుత్వ ఫండింగ్ బిల్లుపై సంతకం చేశారు. రిపబ్లికన్ల ఆధ్వర్యంలో ఉన్న ప్రతినిధుల సభలో ఈ బిల్లుకు 222, 209 ఓట్ల తేడాతో ఆమోదం లభించిన కొద్ది గంటల్లోనే అధ్యక్షుడు ట్రంప్ సంతకం చేశారు. దీనికి మూడు రోజుల ముందే సెనేట్ కూడా ఆమోదముద్ర వేసింది. సుదీర్ఘ ప్రభుత్వ ప్రతిష్టంభన ముగియడంతో ట్రంప్ వైట్‌హౌస్‌లోని ఓవల్ ఆఫీస్‌లో రిపబ్లికన్ల సమక్షంలో మాట్లాడుతూ మేము ఎన్నటికీ బలవంతపు వసూళ్లకు లొంగిపోమనే స్పష్టమైన సందేశాన్ని పంపిస్తున్నామని వ్యాఖ్యానించారు. ట్రంప్ ప్రకటనతో అక్కడి రిపబ్లికన్ చట్టసభ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఫెడరల్ నిధులకు సంబంధించిన బిల్లుకు సెనేట్‌లో ఆమోదం దక్కకపోవడంతో సెప్టెంబర్ 30వ తేదీ అర్ధరాత్రి నుంచి ప్రభుత్వ షట్‌డౌన్ మొదలైంది. డెమొక్రాట్లు తమ వైఖరిని మార్చుకోకపోవడంతో రిపబ్లికన్లకు కంట్రోల్ ఉన్నా సెనేట్‌లో బిల్లును పాస్ చేయించుకోలేకపోయారు. దీంతో నిరవధికంగా ప్రభుత్వ షట్‌డౌన్ ప్రకటిస్తున్నట్లు వైట్‌హౌస్ తెలియజేసింది. ఈ రికార్డుస్థాయి షట్‌డౌన్ కారణంగా లక్షలాది మంది అమెరికన్ల జీవితాలు సంక్షోభంలో చిక్కుకున్నాయి. షట్‌డౌన్ సమయంలో జీతం లేకుండా పని చేసిన ఫెడరల్ ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొన్నారు. విమానయాన రంగంపై ప్రభావం తీవ్రంగా పడింది.

14-11Pg6exHMNWJQE 10_14-11Pg6exHMNWJQE.qxd 14/Nov/25 12:05 AM Page 1



# పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు తైవాన్ సుముఖం

## సిఎం చంద్రబాబుతో తైవాన్ ప్రతినిధి బృందం భేటీ



**విశాఖ, నవంబరు 13:** తైవాన్ కంపెనీల పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పూర్తి సహకారం అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పెట్టుబడులు, పరిశ్రమలకు అత్యంత అనుకూల రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతున్నామని తైవాన్ ప్రతినిధి బృందానికి సీఎం తెలిపారు. పెట్టుబడుల సదస్సులో భాగంగా భారత్ లో తైపీ ఎకనామిక్ అండ్ కల్చర్ సెంటర్ ప్రతినిధి, రాయబారి ముమిన్ చెన్ నేతృత్వంలోని తైవాన్ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. వివిధ రంగాల్లో వచ్చే ప్రాజెక్టులకు అనుకూలంగా ఏపీలో పారిశ్రామిక కారిడార్లను తీర్చిదిద్దుతున్నామని సీఎం తైవాన్ బృందానికి వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులు, ప్రపంచస్థాయి ప్రమాణాలతో మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తైవాన్ కంపెనీలు ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్లు, గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ, ఈవీ బ్యాటరీ తదితర రంగాల్లో ఏపీతో కలిసి పని చేయాలని సీఎం తైవాన్ కంపెనీలను ఆహ్వానించారు. ఇండో తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నట్టు తైవాన్ ప్రతినిధి బృందం తెలిపింది. అలీజియన్స్ గ్రూప్ రూ.400 కోట్ల వ్యయంతో ఈ పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేసేందుకు సిద్ధమని ముఖ్యమంత్రికి తెలిపింది. పాద రక్షల తయారీ కంపెనీ పౌ చెన్ గ్రూప్ ఫుట్ వేర్ యూనిట్ ను కుప్పంలో ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. ఓర్వకల్లులో ఇమేజ్ సెన్సార్లను ఉత్పత్తి చేసేందుకు తైవాన్ కు చెందిన క్రియేటివ్ సెన్సార్ ఇంక్ సంస్థ ఆసక్తి వ్యక్తం చేసింది. సెమీకండక్టర్ మిషన్ కింద ప్రోత్సాహకాలు అందించేందుకు సహకరించాలని కోరింది. ఓర్వకల్లు సమీపంలోనే ఇజౌల్ ఇండియా జాయింట్ వెంచర్ సంస్థ అడ్వాన్స్ బ్యాటరీ తయారీ యూనిట్ ఏర్పాటుకు కూడా ముందుకు వచ్చింది. 2.2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో 23 గిగావాట్ల సామర్థంతో సాలిడ్ స్టేట్ బ్యాటరీ, కాథోడ్ యాక్టివ్ మెటీరియల్ తయారీ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నట్టు సంస్థ ప్రతిపాదించింది. వీటికి సంబంధించి సీఎం చంద్రబాబు సమక్షంలో తైవాన్ కంపెనీల ప్రతినిధులు ఈడీబీ ఒప్పందాలు చేసుకున్నారు. తైవాన్ కంపెనీలు ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుకు భూములు కేటాయిస్తామని సీఎం స్పష్టం చేశారు. పారిశ్రామిక పార్కులకు వివిధ రహదారులను అనుసంధానిస్తామని పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ, తమిళనాడు రీజియన్లను కలుపుతూ ఈ రహదారి మార్గాలు ఉన్నాయని తైవాన్ ప్రతినిధులకు వివరించారు. ఇండియా సెమీ కండక్టర్ మిషన్ పాలసీలో భాగంగా ప్రోత్సాహకాలకు సంబంధించిన నిర్ణయాలు త్వరలోనే కేంద్రం విడుదల చేస్తుందని ముఖ్యమంత్రి వివరించారు.

# 4 గిగావాట్ల విద్యుదుత్పత్తికి హీరో గ్రూప్ ఎంఒయు

## ఎపిలో రూ.15వేల కోట్ల పెట్టుబడులు - అనకాపల్లి జిల్లాలో టాయ్‌పార్క్ - రామాయపట్నం పోర్టు వద్ద ఫర్నిచర్ క్లస్టర్ సిటీ!



**విశాఖపట్నం, నవంబరు 13:** 4 గిగావాట్ల పునరుద్పాతక విద్యుత్ రంగంలో పెట్టుబడులకు హీరో ఫ్యూచర్ ఎనర్జిస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. రూ.15 వేల కోట్ల వ్యయంతో అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో ఈ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేసేందుకు హీరో ఫ్యూచర్ ఎనర్జిస్ సంస్థ ముందుకు వచ్చింది. ఆ సంస్థ సీఎండీ రాహుల్ ముంజాల్ గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. సీఎం సమక్షంలో ఈ పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలను హీరో ఫ్యూచర్ ఎనర్జిస్ సంస్థ ఈడీబీ ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హీరో ఫ్యూచర్ ఎనర్జిస్ సీఎండీకి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. గ్రీన్ ఎనర్జీ, హైబ్రీడ్ సొల్యూషన్స్ రంగాల్లోనూ పెట్టుబడులతో ముందుకు రావాలని ముఖ్యమంత్రి కోరారు. డెడికేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ పార్క్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరోవైపు రామాయపట్నం వద్ద అత్యాధునిక ఫర్నిచర్ తయారీ ప్లాంట్ ఏర్పాటుకు స్వీడన్ కు చెందిన జూల్ గ్రూప్ ముందుకు వచ్చింది. ఆ సంస్థ ఫౌండర్ సీఈఓ టామ్ ఓలాండర్ ముఖ్యమంత్రితో భేటీ అయ్యారు. రూ.300 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయనున్నామని జూల్ సంస్థ తెలిపింది. నార్వే, స్వీడన్ల నుంచి భారీ దుంగలను దిగుమతి చేసుకుని డోర్లు, విండోలు లాంటి ఉత్పత్తులతో పాటు ప్రీ ఫాబ్రికేషన్ విధానంలో ఇళ్లను కూడా రూపొందిస్తామని జూల్ సీఈఓ టామ్ ఓలాండర్ సీఎం చంద్రబాబుకు వివరించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి రామాయపట్నం పోర్టు సమీపంలో 500 ఎకరాల్లో ఫర్నిచర్ క్లస్టర్ సిటీ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. అమరావతి నగరంతో పాటు రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని సీఎం వెల్లడించారు. అనంతరం ప్రముఖ ఆటబొమ్మల తయారీ సంస్థ పాల్స్ ప్లష్ టాయ్స్ సంస్థ అధ్యక్షుడు అజయ్ సిన్హా ముఖ్యమంత్రిని కలిసి అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద టాయ్ పార్క్ ఏర్పాటుపై చర్చించారు. చైనా తరహాలో ఆట బొమ్మల తయారీకి సంబంధించిన ఎకోసిస్టంను తయారు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని సీఎంకు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం బొమ్మల తయారీలో స్థానికంగా ఉన్న మహిళలకు ఉపాధి కల్పించాలని సీఎం ఆ సంస్థ ప్రతినిధుల్ని కోరారు.



# వేడుకగా అంతర్జాతీయ సాంస్కృతిక నృత్యవాహిని

**తిరుపతి,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** మూడురోజులుపాటు తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయంలో జరిగే అంతర్జాతీయ నృత్యవాహిని గురువారం ఉదయం వేడుకగా ఆరంభమైంది. ప్రపంచ నృత్య సంప్రదాయాల సమ్మేళనం, కళద్వారా ఐక్యతను చాటిచెప్పేలా ఈ కార్యక్రమాలు ఉంటాయి. తిరుపతిలో నృత్యవాహిని అంతర్జాతీయ సాంస్కృతిక మార్పిడి నృత్య మహోత్సవం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో మొదలైంది. ముఖ్యఅతిధిగా వర్సిటీ ఉపకులపతి ఆచార్య వెన్నం ఉమ, మైసూరు విశ్వవిద్యాలయం ఆచార్య కె.శీల శ్రీధర్, వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.రజని, కన్వీనర్ ఆచార్య పి.విజయలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శి డాక్టర్ హిమబిందు హాజరయాయ్యరు. నృత్యం యొక్క ప్రాముఖ్యతను,వివిధ డాన్స్ ఫార్మ్స్,అందరి జీవితాల్లో ఒక భాగంగా మారిందన్నారు. నృత్య వారసత్వాన్ని సంరక్షించడ, పునరుద్ధరించడం, కొత్త నృత్యరూపాయాలను ప్రోత్సహించడం ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

# పరకామణి విచారణలో అనూహ్య ట్విస్ట్ !

## విచారణపేరుతో వేధించకుండా ఆదేశాలివ్వాలని రవికుమార్ హైకోర్టులోపిటిషన్

### - 'పెద్ద'ల పాత్రపై తేల్చేందుకు సిఐడి రంగం సిద్ధం

**తిరుపతి,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణి భవనంలో 2023 ఏప్రిల్‌లో జరిగిన విదేశీ కరెన్సీ చోరీ కేసు వ్యవహారంలో లోతైన దర్యాప్తు చేపట్టిన సిఐడి బృందం విచారణ వేగవంతం చేస్తోంది. ఇప్పటికే దర్యాప్తులో దిగిన సిఐడి అధికారులు ఎనిమిదిరోజుల్లో సిఐడి చీఫ్ రవిశంకర్‌అయ్యన్నార్, ఎస్పీలు, డిఎస్పీలు బృందం అన్ని కోణాల్లో నిందితుడు రవికుమార్‌ను, అతని కుటుంబసభ్యులను, గత పోలీస్ అధికారులు ఇద్దరు సిఐలు, ఒక ఎస్ఐని, విజిలెన్స్ గత విజిఒను ,పరకామణి డిప్యూటీ ఇఒ, సూపరింటెండెంట్, కొందరు ఉద్యోగులను విచారణ చేసింది. విచారణలో పరకామణిలో 920 అమెరికన్ డాలర్లు చోరీ చేయడం, తదుపరి పోలీసులు కేసు నమోదు చేయడం జరిగింది. అయితే నిందిడుతు రవికుమార్‌ను అరెస్ట్ చేయకుండా అప్పట్లో టిటిడి బోర్డు పెద్దలు, టిటిడిలో ఓ కీలక అధికారి, సివిఎస్ఒ, ఓ పోలీస్ అధికారి, కొందరు పోలీసు అధికారులు కలసి 41ఎ నోటీసులు ఇప్పించడం,చివరకు కేసులో లోక్‌అదాలత్‌తో రాజీచేయించడం. పర్యవసానంగా శ్రీవారి కానుకగా 14కోట్ల రూపాయలు విలువైన ఆస్తులను రవికుమార్‌నుండి టిటిడికి ఇప్పించడం జరిగిపోయింది. సిఐడి లోతైన దర్యాప్తులో భాగంగా రవికుమార్‌ఆస్తులు పై నిఘా ఉంచి వాటికి సంబంధించిన దస్తావేజులు,ఆస్తుల రికార్డులను రాబట్టే ప్రయత్నంలో ముందుకు కదులుతున్నారు. ఇదే సమయంలో టిటిడి పరకామణి చోరీ కేసులో సింగిల్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలను డివిజన్ బెంచ్‌లో రవికుమార్ గురువారం సవాల్‌చేశాడు. ఆయన తరపున న్యాయవాది దాఖలు చేసిన అప్పీల్ పిటిషన్‌పై ప్రధనా న్యాయమూర్తి బెంచ్ విచారణ జరిపింది. ఈ అంశంపై దాఖలైన పిటిషన్‌ను పిల్‌తో కలసి విచారణ చేస్తామని ధర్మాసనం తెలిపింది. అయితే లోక్‌అదాలత్‌తో రాజీఅయిన కేసులో మళ్లీ విచారణ పేరుతో పిటిషనర్‌ను ఇబ్బందిపెడుతున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు. విచారణ పేరుతో సిఐడి అధికారులు వేధించకుండా ఆదేశాలు ఇవ్వాలని న్యాయవాది కోరారు.

## నకిలీ మద్యం కేసును సిబిఐకి అప్పగించాలన్న వ్యాజ్యంపై హైకోర్టు విచారణ - కౌంటర్ దాఖలు చేయమని ప్రభుత్వానికి ఆదేశాలు

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** నకిలీ మద్యం కేసును సీబీఐతో విచారణ జరిపించాలని కోరుతూ మాజీ మంత్రి జోగి రమేష్ ఏపీ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై ఇవాళ విచారణ చేపట్టిన హైకోర్టు ఈ నెల 26 లోపు కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వం,హోం శాఖ,డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. విచారణ సందర్భంగా జోగి రమేష్ తరపున మాజీ అడిషనల్ అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. నకిలీ మద్యం కేసులో సిట్ విచారణ రాష్ట్ర ప్రభుత్వ కనుసన్నల్లో దారి తప్పుతోందని ఆరోపించారు. సిబిఐ విచారణ కోరుతూ పిటీషన్ వేసిన వ్యక్తినే నిందితునిగా అక్రమంగా అరెస్ట్ చేశారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఇరుపక్షాల వాదనలు విన్న హైకోర్టు...సిట్ విచారణ ఎలా జరుగుతోంది? సీబీఐకి కేసు అప్పగించాలా?అనే అంశాలపై కౌంటర్ దాఖలు చేయాలని ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది.



# క్రెడిట్ చోరీ స్కీం చాలా బాగుంది

## మాజీ సిఎం జగన్

**విజయవాడ,నవంబరు 13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సిఎం చంద్రబాబు కథ, స్క్రీన్, ప్లే, దర్శకత్వంలో విజయవంతంగా నడుస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' చాలా బాగుందని వైఎస్ జగన్ విమర్శలు గుప్పించారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదికగా పోస్టు చేశారు. పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వడానికి ఈ 18 నెలల కాలంలో ఒక్క గజం స్థలం కూడా సేకరించలేదని, ఒక్క సెంటు స్థలం కూడా ఎవరికీ ఇవ్వలేదని మండిపడ్డారు. ఇళ్ళ కోసం ఒక్కపైసా కూడా ఖర్చు చేయలేదని, ఒక్కరికి ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయలేదని తెలిపారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలోనే నిర్మాణంలో ఉన్న ఇళ్లను చూపిస్తూ "ఇళ్లన్నీ మేమే కట్టేశాం" అంటూ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తున్న 'క్రెడిట్ చోరీ స్కీం' హేయంగా ఉందని పేర్కొన్నారు. తాము ప్రారంభించామని చెప్పుకుంటున్న 3,00,092 ఇళ్లలో ఒక్క ఇంటిపట్టా కూడా చంద్రబాబు ప్రభుత్వం ఇవ్వలేదని, ఒక్క ఇల్లు కూడా మంజూరు చేయించ లేదని తెలిపారు. ఆ 3,00,092 ఇళ్లలో 1,40,010 ఇళ్లు తమ హయాంలోనే పూర్తయ్యే దశలో ఉన్నవేనని జగన్ పేర్కొన్నారు. మరో 87,380 ఇళ్లు శ్లాబ్ లెవల్ వరకూ గత ప్రభుత్వ హయాంలోనే కట్టించినవేనని తెలిపారు. ఇవికాక అక్టోబరు 12, 2023న ఒకేసారి 7,43,396 ఇళ్లలో ఒకేరోజు గృహప్రవేశాలతో గత ప్రభుత్వం చరిత్ర సృష్టించిందన్నారు.

# స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరు చేసిన ప్రభుత్వం

**విజయవాడ నవంబరు 13,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం పటిష్టాత్మకంగా చేపట్టిన స్త్రీ శక్తి పథకానికి నిధులు మంజూరయ్యాయి. రూ.400 కోట్ల అదనపు నిధులు విడుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించేలా ఏపీ ప్రభుత్వం స్త్రీ శక్తి పథకాన్ని తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఆగస్టు 15 నుంచి ఈ పథకం అందుబాటులోకి వచ్చింది. అప్పటి నుంచి అక్టోబర్ వరకు పథకానికి అయ్యే ఖర్చును ప్రభుత్వం ఆర్టీసికి చెల్లించింది. ఈ మేరకు రవాణాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు. నిధులు విడుదలపై ఆర్టీసి ఉద్యోగ సంఘాలు,కార్మిక పరిషత్ నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసి ఎన్ఎంయూ నేతలు సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

# తిరుమల సమాచారం

## మరింత నాణ్యతతో బియ్యం సరఫరా చేయాలి

### - 60:40 నిష్పత్తిలో రైస్‌మిల్లర్లు బియ్యం సరఫరా - టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి



**తిరుమల,నవంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లోని రైస్‌మిల్లర్లు 60:40 నిష్పత్తిలో రైస్‌మిల్లర్లు బియ్యం సరఫరా చేయాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సూచించారు. రైస్‌మిల్లర్లు సరపరా చేసిన బియ్యం శాంపిల్స్ తీసుకుని ఉడికించిన తరువాత క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం మాత్రమే అన్నప్రసాద వినియోగానికి అనుమతించాలని అన్నప్రసాదం విభాగం అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. మిల్లర్లు కూడా బియ్యం సరఫరాపై నెలవారీ షెడ్యూల్ టిటిడి అధికారులకు అందజేయాలని, తద్వారా అధికారులు భక్తుల అవసరాల మేరకు ప్రణాళికాబద్ధమైన ఏర్పాట్లు చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. అన్నప్రసాదాలకు నాణ్యమైన బియ్యం సరఫరాకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలోని రైస్‌మిల్లర్లతో టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి సమావేశమయ్యారు. తిరుమలలో అన్నప్రసాదాల తయారీకి మరింత నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని కోరారు. ఏపి,తెలంగాణ రైస్‌మిల్లర్ల అసోసియేషన్ పర్యవేక్షణలో నిర్ధేశిత ప్రమాణాలకు అనుగుణంగా టిటిడికి బియ్యం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. దీనివల్ల రుచికరమైన అన్నప్రసాదాలు అందించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. టిటిడిలో ప్రతిరోజూ తిరుమల, తిరుచానూరులో పాటు ఇతరస్థానిక ఆలయాల్లో ప్రసాదాల తయారీకి 20వేల కిలోల బియ్యం వినియోగమవుతుందన్నారు. ప్రతినెలా రైస్‌మిల్లర్లతో వర్చువల్ సమావేశం, మూడునెలలకోసారి నేరుగా సమావేశం నిర్వహించాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. శ్రీవారి సేవకుల ద్వారా ప్రతినెలా అన్నప్రసాదం నాణ్యతపై సర్వేచేసి, భక్తుల అభిప్రాయాలను అనుసరించి బియ్యం నాణ్యత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అన్నప్రసాదం డిప్యూటీ ఇఒ రాజేంద్ర, వేర్‌హౌజ్ డిప్యూటీ ఇఒ పద్మావతి, ప్రొక్యూర్‌మెంట్ విభాగాధిపతి ఉమాశంకర్, శ్రీవారి ఆలయ పోటు ఎఇఒమునిరత్నం, క్యాటరింగ్ ప్రత్యేక అదికారి శాస్త్రి పాల్గొన్నారు.

## శ్రీవారి ఆశీస్సులందరిపై ఉండాలి :బిజెపి చీఫ్ మాధవ్



**తిరుమల,నవంబర్ 13ప్రభాత వార్తప్రతినిధి:** కలియు గప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దివ్యఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, నేత్రదర్శనం అద్బుతంగా జరిగిందని రాష్ట్ర బిజెపి చీఫ్ మాధవ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం, దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందాలని, ప్రజల కోసం అన్ని రాజకీయపార్టీలు కూడా సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. భగవంతుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన తెలిపారు. గురువారం ఉదయం బిజెపి జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, రాష్ట్రనేతలు భానుప్రకాశ్‌రెడ్డి, కోలా ఆనంద్,రమేశ్‌నాయుడుతో కలసి ఆలయం వద్దకు విచ్చేశారు. ఆలయ అధికారులుస్వాగతం పలికారు. ఆలయంలోపల ధ్వజస్తంభానికి నమస్కరించి శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరిపై శ్రీవారి ఆశీస్సులుండాలి : ప్రముఖులు



**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల ప్రజలపై తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులుండాలని స్వామివారిని ప్రార్థించినట్లు ఎంఎల్ఎ విష్ణువర్ధన్‌రాజు,తెలంగాణ ఎంఎల్ఎ సునీతాలక్ష్మారెడ్డిలు తెలిపారు. గురువారం ఉదయం వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## భగవంతుని ఆశీస్సులతో రాష్ట్రం మరింతగా అభివృద్ధిచెందాలి : మంత్రి పార్థసారధి



**తిరుమల,నవంబర్ 13ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రం భగవంతుడు కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అన్ని విధాలా మరింతగా అభివద్ధి చెందాలని వేడుకున్నట్లు రాష్ట్రసమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారధి తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడులక్షల గృహాలకు గృహప్రవేశం చేయడం జరిగిందన్నారు. ఈ గృహవాసుందరినీ భగవంతుడు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాష్ట్రప్రజల సంక్షేమం కోసం పెట్టుబడులు సమకూర్చడం, ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం, ప్రతి ఇంటినుండి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

ఐటి ,విద్యశాఖమంత్రి నారాలోకేశ్ కూడా ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించి మన రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్ళేందుకు కృషి చేస్తున్నారని మంత్రి పార్థసారధి తెలిపారు. గురువారం ఉదయం విఐపి బ్రేక్ దర్శన సమయంలో మంత్రి ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# తెలుగు రాష్ట్రాలనుండి శబరిమలైకి మరికొన్ని ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,నవంబర్ 13, ప్రభాత వార్త:** తెలుగు రాష్ట్రాల నుంచి శబరిమలైకు వెళ్ళే యాత్రికుల సౌకర్యార్థం రైల్వేశాఖ మరికొన్ని ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07113 రైలు ఈనెల 18 నుంచి జనవరి 13 వరకు ప్రతి మంగళవారం చర్లపల్లి నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి చర్లపల్లి వెళ్ళే నంబర్ 07114 రైలు ఈనెల 20 నుంచి జనవరి 15 వరకు ప్రతి గురువారం కొల్లాం నుంచి బయలుదేరుతుంది. ఈరైళ్ళ మార్గమధ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని సికింద్రాబాద్,బేగంపేట్,లింగంపల్లి, శంకరపల్లి, వికారాబాద్, తాండూరు, సేడం, మల్ ఖైడ్ రోడ్, యాద్గీర్,క్రిష్ణా, రాయచూరు, మంత్రాలయం, ఆదోని, గుంతకల్లు, గుత్తి, తాడిపత్రి, ఎర్రగుంట్ల,కడప, రాజంపేట, రేణిగుంట, తిరుపతి, చిత్తూరు లతోపాటు, తమిళనాడు,కేరళ రాష్ట్రంలోని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

నాందేడ్ నుంచి కొల్లాం వెళ్ళే నంబర్ 07111రైలు ఈనెల 20 నుంచి జనవరి 15 వరకు ప్రతి గురువారం నాందేడ్ నుంచి బయలుదేరుతుంది. తిరుగు ప్రయాణంలో కొల్లాం నుంచి నాందేడ్ వెళ్ళే నంబర్ 07112 రైలు ఈనెల 22 నుంచి జనవరి 17 వరకు ప్రతి శనివారం కొల్లాం నుంచి బయలుదేరుతుంది. మార్గమధ్యంలో

ఈ రైళ్లు దక్షిణ మధ్య రైల్వేలోని ముద్ ఖేడ్, ధర్మబాద్, బాసర, నిజామాబాద్, కామారెడ్డి, మెడ్చల్,బోలారం, కాచిగూడ,షాద్ నగర్,జడ్చర్ల, మహబూబ్ నగర్,వనపర్తి రోడ్, గద్వాల,కర్నూలు,డోన్, గుత్తి, తాడిపత్రి,ఎర్రగుంట్ల,కడప,రాజంపేట, రేణిగుంట,తిరుపతి,చిత్తూరు లతోపాటు తమిళనాడు, కేరళ రాష్ట్రాలలోని అన్ని ముఖ్యమైన స్టేషన్లలో నిలుస్తాయి.

# రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మార్చాలనేది ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పయ్యావుల కేశవ్



**విజయవాడ,నవంబరు 13,పభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రాధాన్యతరంగాలకు అవసరమైన అన్ని నిధులను ప్రణాళికాయుతంగా ఏర్పాటు చేసుకోవాలని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వ్యాఖ్యానించారు.ఆయా రంగానికి కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకుంటూ నిర్దేశిత ప్రాజెక్టులను పూర్తి చేసుకుందామన్నారు.రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా మార్చాలనేది ప్రభుత్వ లక్ష్యం.ఇందుకు ఎంత నిధులు అవసరమవుతాయి? కేంద్ర పథకాలు వేటి నుంచి నిధులు సమీకరించే ఆస్కారం ఉందో పక్కా ప్రణాళిక రూపొందించాలని ఉద్యానశాఖ ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాధాన్య ప్రాజెక్టులు,పనులకు ఇంకా ఎన్ని నిధులు కావాలి? ఎలా సమీకరించాలి....అనే అంశాలపై రాష్ట్ర ఆర్థిక శాఖ దృష్టి సారించింది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బుధవారం జలవనరుల శాఖ,పంచాయితీ రాజ్,రాయలసీమ హార్టికల్చర్,రహదారులు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శులు,ప్రత్యేక ప్రధాన కార్యాదర్శులతో వరుస సమీక్షలు నిర్వహించారు. ప్రాధాన్య అంశాలపై ఖర్చులు, చెల్లింపులు, బకాయిలు, నవంబరుతో సహా రాబోయే 5 నెలల్లో ఆయా శాఖలకు ఇంకా ఎన్ని నిధులు అవసరం, ఎలా సమకూర్చుకోవాలి...అనే అంశాలపై ఆర్థిక శాఖ ప్రణాళికకు అనుగుణంగా సమావేశంపై దృష్టిసారించింది. జలవనరుల శాఖలో పోలవరం ప్రాజెక్టుకు తాజాగా ఇచ్చిన రూ.1000 కోట్ల ఖర్చుతో పాటు వెలిగొండ,హంద్రీనీవా,గాలేరు నగరి,పోలవరం ఎడమ కాలువ వంటి వాటికి నిధులు అవసరమవుతాయో ఆర్థిక శాఖ అధికారులను అడిగి మంత్రి తెలుసుకున్నారు. కేంద్రం పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్సుగా నిధులు ఇస్తోంది. వాటిలో 75% ఖర్చు చేస్తే మళ్ళీ ఇచ్చేందుకు వీలుగా కేంద్ర ఆదేశాఆదేశాలున్నాయి. కిందటి ఆర్థిక సంవత్సరం ఇచ్చిన నిధుల్లో ఇంకా రూ.2,177.47 కోట్లు ఖర్చు చేయాలి. వాటిలోని రూ.100 కోట్లకే పోలవరం సింగిల్ నోడల్ ఖాతాకు ఆర్థిక శాఖ బదిలీ చేసింది. ఇందుకు జలవనరుల శాఖ ప్రస్తుతం రూ.1300 కోట్లకు బిల్లులు సిద్దం చేసింది. ఈ చెల్లింపుల ప్రక్రియ పూర్తయితే మరో విడత నిధులకు కేంద్రానికి ప్రతిపాదనలు పంపేందుకు వీలుంటుంది. జలజీవన్ మిషన్ కార్యక్రమాన్ని పొడిగించేందుకు కేంద్రం అంగీకరించినా లిఖితపూర్వక ఆదేశాలు రాలేదు. వైకాపా హయాంలో రూ.4000 కోట్లే ఖర్చు పెట్టారు. ఈ పథకం కింద మరో రూ.23000 కోట్లు అవసరం...నిధుల సమీకరణకు రూ.10 వేల కోట్ల జాతీయ,మౌలిక సదుపాయాల అభివృద్ధి బ్యాంకు నుంచి రూ.10 వేల కోట్లు రుణం తీసుకొచ్చే ప్రతిపాదన కొలిక్కి వస్తోందని పంచాయితీరాజ్ అధికారులు మంత్రి దృష్టికి తీసుకువెళ్ళారు. ఆర్థికశాఖ,రాష్ట్ర ప్రభుత్వం నుంచి అనుమతులు అవసరమని చెప్పారు.గ్రామీణ రహదారులకు రూ.2వేల కోట్లు అవరసరం. ఈ నిధులు ఎలా సమీకరించాలనే చర్చ జరిగింది.


14-11pg7exHMNWJQE 11_14-11pg7exHMNWJQE.qxd 13/Nov/25 10:57 PM Page 1



# సదస్సుకు ముందే భారీగా ఎంఓయులు

## ఒక్క రోజులోనే 5 రంగాల్లో 35 ఎంఓయూలు

- రూ. 3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు
- ఇంధన శాఖలోనే రూ. 2.65 లక్షల కోట్ల పెట్టుబడులకు ముందుకొచ్చిన సంస్థలు
- ఎపిని విడిచి వెళ్లిన కంపెనీలను తిరిగి తెచ్చిన కూటమి ప్రభుత్వం
- పారిశ్రామిక రంగానికి ఎపి ఇస్తున్న సహకారానికి కంపెనీల నుంచి కితాబులు
- ప్రభుత్వం చేపట్టే అన్నక్యాంటీన్లకు విరాళాలు
- వేగమే వేదంగా పెట్టుబడుల సాధనకు కృషి: ముఖ్యమంత్రి
- రోజంతా 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్న సిఎం చంద్రబాబు



విశాఖపట్నం, నవంబరు 13 ప్రభాతవార్త: పెట్టుబడులు ఆకర్షించడంలో రాష్ట్రాన్ని నెంబర్ 1 స్థానంలో నిలపడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ మేరకు వేగమే వేదంగా పెట్టుబడుల సాధనకు కృషి చేస్తున్నామని చెప్పారు. విశాఖపట్నంలో పెట్టుబడుల సదస్సుకు ముందు రోజు గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయే వరకు సుమారు 15కు పైగా సమావేశాల్లో పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన వారితో వరుస భేటీలు నిర్వహించారు. అలాగే తైవాన్, ఇటలీ వంటి దేశాల రాయబారులతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులకున్న అవకాశాలను వివరించారు. ఏయే ప్రాంతంలో ఏయే రంగానికి తాము ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించడంతోపాటు... ఆయా ప్రాంతాల్లో ఉన్న పెట్టుబడులు పెట్టేందుకు అనువైన వాతావరణం ఏ విధంగా ఉంది... అక్కడ కనెక్టివిటీ ఏ విధంగా అభివృద్ధి చేశాం అనే విషయాలను వివిధ పారిశ్రామిక వేత్తలకు ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే తైవాన్, ఇటలీ దేశాలకు చెందిన పరిశ్రమలను ఏపీలో పెట్టుబడులు పెట్టేలా చూడాలని ఆ దేశాల రాయబారులను ముఖ్యమంత్రి కోరారు. ఇక వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు సంస్థలు ముందుకు రావడంతో పాటు... ప్రతిపాదనలతో వచ్చిన కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నారు. ఈ మేరకు రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేలా వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయి. మొత్తంగా 35 ఎంఓయూలను ఒక్క రోజులోనే ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ప్రభుత్వం కుదుర్చుకుంది. ఈ ఎంఓయూలు ద్వారా భారీ పెట్టుబడులు రానున్నాయి.

భాగస్వామ్య సదస్సు ప్రారంభానికి ముందు రోజే ఏకంగా రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు, 1.26 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు కంపెనీలు ముందుకు వచ్చాయి. ఇలా పెట్టుబడులు



పెట్టడానికి ముందుకు వచ్చిన కంపెనీల్లో రెన్యూ పవర్ వంటి ప్రముఖ సంస్థలు గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయి. అప్పటి విధానాలు నచ్చక రాష్ట్రం విడిచి వెళ్లిన సంస్థలను తిరిగి ఏపీకి రప్పించడంలో కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. రెండు రోజుల పాటు జరిగే భాగస్వామ్య సదస్సులో సుమారుగా రూ.10 లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయనే అంచనాలు ఉన్నాయి. అయితే ఆ సదస్సు కంటే ముందే రూ.3.65 లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో ప్రభుత్వం సంతృప్తి వ్యక్తం చేస్తోంది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లకు రూ.1 కోటి విరాళం చెక్కును బాలాజీ యాక్షన్ బిల్డ్ వేర్ సంస్థ ముఖ్యమంత్రికి అందించింది.

### వనరులున్నాయి... కనెక్టివిటీ ఉంది...

భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుస సమావేశాలు నిర్వహించారు. అలాగే ఎంఓయూలు కుదుర్చుకునేందుకు నిర్వహించిన కార్యక్రమంలోనూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "సీఐఐ సదస్సుకు ముందుగానే ఈ స్థాయిలో పెట్టుబడులు రావడం చాలా సంతోషకరం. పెట్టుబడులకు ముందుకు వచ్చిన పారిశ్రామిక వేత్తలకు ధన్యవాదాలు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఏపీలో పరిశ్రమలు స్థాపించడానికి వివిధ సంస్థలు ముందుకు వస్తున్నాయి. గూగుల్, ఆర్సెల్లార్ మిట్టల్, బీపీసీఎల్ వంటి భారీ పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. దేశం చాలా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆ వేగంలో మనం ముందుడాలి. పెట్టుబడులు సాధించాలి. రాష్ట్రాన్ని పెట్టుబడుల్లో ముందుంచాలి అనేది ప్రభుత్వ ప్రయత్నం. గ్రీన్ ఎనర్జీ రంగంలో రాష్ట్రంలో అనేక అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం రూపొందించిన ఎనర్జీ పాలసీ మంచి ఫలితాలను ఇస్తోంది. అందుకే ఇంధన రంగంలో భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చాయి. ఏపీకి 1000 కి.మీ మేర సముద్ర తీరం ఉంది. పోర్టులు, రోడ్లు, రైలు మార్గం వంటి వాటి ద్వారా లాజిస్టిక్స్ రంగానికి ఏపీ కేంద్ర బిందువుగా మారుతుంది. రాష్ట్రంలో అన్ని రంగాల్లో పెట్టుబడులకు అవకాశం ఉంది... దీన్ని వినియోగించుకోవాలని పారిశ్రామిక వేత్తలను కోరుతున్నా. హార్టికల్చర్, అగ్రికల్చర్, ఆక్వా కల్చర్ రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో అవకాశాలు ఉన్నాయి. స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఎలక్ట్రానిక్ సిటీ వంటి వాటిని ఏర్పాటు చేసుకుంటున్నాం. రాష్ట్రంలో పెద్ద ఎత్తున మినరల్ వెల్త్ ఉంది. వీటి విలువను మరింత పెంచగలిగే పరిశ్రమలు తెస్తున్నాం. ఒక కుటుంబం ఒక వ్యాపార వేత్త అనే నినాదంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఆలోచనలతో వచ్చే వారికి అవకాశాలు కల్పిస్తాం. ఒప్పందం చేసుకున్న ప్రతి సంస్థకు భూములు కేటాయిస్తున్నాం. పారిశ్రామిక వేత్తలు వేగంగా పనులు గ్రౌండ్ చేయడానికి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంతో వెళ్తున్నాం. మా ప్రభుత్వం నుంచి అనుమతులు సహా ఏ విషయంలోనూ జాప్యం ఉండదు" అని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### పెట్టుబడుల వెల్లువ... ఉద్యోగాల కల్పన...

పెట్టుబడుల సదస్సు ప్రారంభం కంటే ముందు రోజే వివిధ పరిశ్రమలు భారీ ఎత్తున పెట్టుబడులకు సిద్ధమయ్యాయి. రూ.3.65 లక్షల కోట్ల మేర పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. మొత్తంగా 5 రంగాల్లో పెట్టుబడులు రాగా ఒక్క ఇంధన రంగం నుంచే రూ.2,64,787 లక్షల కోట్ల పెట్టుబుడులు వచ్చాయి. ఇంధన శాఖ 7 ఎంఓయూలు కుదుర్చుకుని ఈ పెట్టుబడులను రాబట్టింది. ఇంధన రంగంలో వచ్చిన పెట్టుబడుల ద్వారా 49,400 మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇక మిగిలిన నాలుగు రంగాల్లో పెట్టుబడులు వచ్చిన విధానం పరిశీలిస్తే... 8 ఒప్పందాల ద్వారా ఏపీ సీఆర్డీఏకు రూ.32,300 కోట్లు, 7800మందికి ఉద్యోగాలు రానున్నాయి. 4ఎంఓయూల ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ రంగానికి రూ.2319 కోట్ల పెట్టుబడి, 8166 మందికి ఉద్యోగాలకు అవకాశం ఉంది. 3ఒప్పందాల కుదుర్చుకుని ఐ అండ్ ఐ రంగంలో రూ.12,255 కోట్ల పెట్టుబడులు, 1300మందికి ఉద్యోగాలు కల్పించేందుకు వివిధ సంస్థలు ముందుకు వచ్చాయి. మరో 3 ఎంఓయూల ద్వారా 52,143 కోట్ల పెట్టుబడుల ద్వారా 32,105 మందికి ఉద్యోగాలు వచ్చేలా పరిశ్రమలు వాణిజ్యం రంగం ఆయా సంస్థల నుంచి హామీ పొందింది.

### కంపెనీల వివరాలివి...

రాష్ట్ర ప్రభుత్వంతో ఏయే కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి.. ఎంత మేర పెట్టుబడులు పెట్టనున్నాయి... ఏ మేరకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాయనే వివరాలు ఈ కింది విధంగా ఉన్నాయి.

**ఇంధన రంగం:**
ఎబిసి క్లీన్‌టెక్ ఆక్సిస్ఎనర్జీ వెంచర్స్ రూ.1,10,250 కోట్లు, 13500 మందికి ఉద్యోగాలు
రీన్యూ పవర్ రూ.25000 కోట్లు, 10000 మందికి ఉద్యోగాలు
రీన్యూ ఇఫ్యూయల్స్ రూ. 17000 కోట్లు, 1100 మందికి ఉద్యోగాలు.
రీన్యూ ప్రైవేట్ లిమిటెడ్ రూ.12500 కోట్లు, 3250 మందికి ఉద్యోగాలు
నవయుగ ఇంజనీరింగ్ రూ.23427 కోట్లు, 6300 మందికి ఉద్యోగాలు
చింతా గ్రీన్ ఎనర్జీ రూ.27955 కోట్లు, 6600 మందికి ఉద్యోగాలు
ఫోర్ స్క్వేర్ గ్రీన్ ఎనర్జీ రూ.10205 కోట్లు, 1750 మందికి ఉద్యోగాలు
ఇండోసోల్ రూ.23450 కోట్లు, 6900 మందికి ఉద్యోగాలు
షిర్డీ సాయి రూ.15000 కోట్లు, 15400 మందికి ఉద్యోగాలు

**పరిశ్రమలు- వాణిజ్య రంగం...**
రెన్యూ ఫొటో వాల్ టైక్స్ రూ.5451 కోట్లు, 3600 మందికి ఉద్యోగాలు
ఇండోసోల్ రూ.2200 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
షిర్డీ సాయి రూ.5000 కోట్లు, 5000 మందికి ఉద్యోగాలు
వైజాగ్ ప్రొఫైల్స్ లాజిస్టిక్స్ రూ.6000 కోట్లు, 5250 మందికి ఉద్యోగాలు
స్టీల్ ఎక్స్ఛేంజ్ ఇండియా రూ.4650 కోట్లు, 5400 మందికి ఉద్యోగాలు
విరూపాక్ష ఆర్గానిక్స్ రూ.1189 కోట్లు, 2000 మందికి ఉద్యోగాలు
అనంత్ టెక్నాలజీస్ రూ.1000 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు
ఏటీఆర్ వేర్ హౌసింగ్ రూ.1100 కోట్లు, 6200 మందికి ఉద్యోగాలు
లారస్ ల్యాబ్స్ రూ.1000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
మారుతి ఇస్పాత్ అండ్ పైప్స్ రూ.1000 కోట్లు, 1800 మందికి ఉద్యోగాలు
ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ రూ.1000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
మల్లాది ఫార్మా రూ.353 కోట్లు, 355 మందికి ఉద్యోగాలు
ఈజౌల్ రూ.19000 కోట్లు, 1800 మందికి ఉద్యోగాలు
కోరమండల్ రూ.2000 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
తైవాన్ ఇండస్ట్రియల్ పార్క్స్ రూ.1200 కోట్లు, 10000 మందికి ఉద్యోగాలు
జూల్ రూ.1500 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు

**ఏపీ సీఆర్డీఏ:** మణిపాల్ గ్రూప్ రూ.15000 కోట్లు, 1000 మందికి ఉద్యోగాలు
బెర్జాయ గ్రూప్ రూ.8300 కోట్లు
అమరావతి లైఫ్ సైన్సెస్ రూ.2000 కోట్లు
మైసిటీ రూ.2000 కోట్లు
వివెన్స్ గ్రూప్ రూ.2000 కోట్లు, 5000 మందికి ఉద్యోగాలు
ఫ్యాషన్ ఎంటర్ ప్రెన్యూయర్ ఫండ్ రూ.1200 కోట్లు, 1200 మందికి ఉద్యోగాలు
ఏస్ అర్బన్ డెవలర్స్ రూ.1800 కోట్లు, 600 మందికి ఉద్యోగాలు
ఐ అండ్ ఐ: క్రౌన్ ఎల్ఎన్జీ రూ. 10640 కోట్లు
ఆర్సీ ఆర్టీ రూ.1615 కోట్లు, 1300 మందికి ఉద్యోగాలు

**ఫుడ్ ప్రాసెసింగ్...**
ఉమెన్ ఓవా అగ్రో ఫుడ్ పార్క్ రూ.1440 కోట్లు, 7000 మందికి ఉద్యోగాలు
ఐటీసీ ఫుడ్స్ రూ.400 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు
గాడ్రేజ్ అగ్రో వెట్ రూ.279 కోట్లు, 66 మందికి ఉద్యోగాలు
బిస్లరీ రూ.200 కోట్లు, 500 మందికి ఉద్యోగాలు



ప్లాంటును వ్యతిరేకించాలని సమావేశమైన గ్రామస్తులు

## నగరపాలెంలో బ్రూవరీస్ ప్లాంట్ వద్దు

రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), నవంబరు 13 ప్రభాతవార్త: శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని రణస్థలం పంచాయతీ పరిధిలో నగరపాలేం సమీపంలో బ్రేవరీస్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్న నేపథ్యంలో గురువారం గ్రామస్తులంతా సమావేశమయ్యారు. బ్రేవరీస్ ప్లాంట్ ఏర్పాటును గ్రామస్తులంతా ఏకమై అడ్డుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించుకున్నారు. వ్యవసాయ భూముల్లో ప్లాంటును ఏర్పాటు చేస్తే రైతులంతా తీవ్రంగా నష్టపోతారని, అలాగే ప్లాంటుకు అవసరమైన జలాల సేకరణకై నిర్వాహకులు 250 నుంచి 300అడుగుల లోతు వరకు బోర్లు వేశారని, దీంతో భూగర్భ జలాలు ఇంకి వ్యవసాయానికి నీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కోవల్సి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. ప్లాంటు ఏర్పాటుతో ఈ ప్రాంతంలో భూములన్నీ కలుషితమై వ్యవసాయానికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని ఎట్టి పరిస్థితిలోనూ ప్లాంటు ఏర్పాటుకు ఒప్పుకోవద్దని నిర్ణయించుకున్నారు. ఈ సమావేశంలో కరిమజ్జి మల్లేశ్వరరావు, చందక రమణ, మజ్జి రమేష్, కరిమజ్జి భాస్కరరావులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు. బ్రేవరీస్ ప్లాంట్‌ను వ్యతిరేకిస్తూ నగరప్పాలేం గ్రామస్తులు ఈ ప్లాంటును వారి గ్రామ సమీపంలో ఏర్పాటు చేయవద్దని జిల్లా కలెక్టర్ స్వప్నల్ దినకర్ పుండ్కర్‌కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించారు.

## ఆరోపణలు రుజువు చేయండి



విజయవాడ, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: పవన్ కల్యాణ్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి భూఆక్రమణకు పాల్పడ్డారన్న అభియోగాలను నిరూపించాలని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి డిమాండ్ చేసారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అటవీ భూములు ఆక్రమించారంటూ పవన్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి తూర్పు కనుమల పరిధిలోని మంగళం పేటలో అటవీ భూములను ఆక్రమించారని ఆరోపిస్తూ డిప్యూటీ సీఎం పవన్ హెలికాప్టర్‌లో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోను ఆయన తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. ఈ భూ కబ్జాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమగ్ర విచారణ జరిపించాలని కూడా ఆయన కోరారు. పవన్ కల్యాణ్ ఆరోపణలపై పెద్దిరెడ్డి కుమారుడు, రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. "పవన్ కల్యాణ్ గారూ, గతంలో ఎర్రచందనం విషయంలో మీరు చేసిన వ్యాఖ్యలు గుర్తున్నాయా? ఇప్పుడు హెలికాప్టర్‌లో నుంచి మీరు చూపించిన భూమి మా చట్టబద్ధమైన సొత్తు. ఆ భూమిని మేము 2000 సంవత్సరంలోనే కొనుగోలు చేశాం" అని మిథున్ రెడ్డి స్పష్టం చేశారు. తమపై చేసిన ఆరోపణలు నిరూపించాలని ఆయన డిమాండ్ చేశారు.

## పిపిపి పద్ధతిలో మెడికల్ కాలేజీలొద్దు

విజయవాడ, నవంబరు 13 ప్రభాతవార్త ప్రతినిధి: ఏపీలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పబ్లిక్‌ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) పద్ధతిలో ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నట్లు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తెలిపారు. ఇది పీపీపీ కాదని, పీపీబీ (బిలియనీర్ల ప్రోగ్రామ్) అని ఆయన ఆరోపించారు. మెడికల్ కాలేజీలను నారాయణ కొన్నా, మరెవరు కొనుగోలు చేసినా వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఈ విషయమై తాను హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేశానని తెలిపారు. తన పిల్ హైకోర్టులో కొట్టివేతకు గురికాలేదని, ఒకవేళ అలా జరిగినా సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. "జగన్ నన్ను ఎప్పుడూ ఇబ్బంది పెట్టలేదు, చంద్రబాబు ఇంకా నా ఆశీస్సులు తీసుకోవడం లేదు" అని పాల్ వ్యాఖ్యానించారు.

## బౌండరీలతో బాలక్రిష్ణ విజృంభణ



గుంతకల్లు రైల్వే, నవంబరు 13 ప్రభాత వార్త: అద్భుతమైన తన మెరుపు బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లు విసిరిన బంతులను ఫోర్లు, సిక్స్‌లు బాది స్టేడియం బయటకు పరిగెత్తించాడు బాలక్రిష్ణ. స్థానిక రైల్వే స్పోర్ట్స్ స్టేడియంలో జరుగుతున్న వార్షిక ఇంటర్ డిపార్ట్మెంటల్ క్రీడా పోటీలలో భాగంగా గురువారం సాయంత్రం జరిగిన మూడో రౌండ్ మ్యాచ్‌లో టిఆర్ఎస్ఓ/ రన్నింగ్ జట్టు 97 పరుగులతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టిఆర్ఎస్ఓ/ రన్నింగ్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 217 పరు గుల లక్ష్యాన్ని ప్రత్యర్థి జట్టుపై ఉంచింది. భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన అకౌంట్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 120 పరుగులు చేసింది. మూడు రోజులుగా జరుగుతున్న ఈ పోటీలలో రెండు మ్యాచ్‌లలో గెలుపొంది టిఆర్ఎస్ఓ/ రన్నింగ్ జట్టు ప్రథమ స్థానంలో ఉంది. టిఆర్ఎస్ఓ/ రన్నింగ్ జట్టులో వికెట్ కీపర్ బాలక్రిష్ణ 59 బంతుల్లో 8 సిక్సర్లు, 12 ఫోర్లతో 118 పరుగులు చేసి ఇన్నింగ్స్‌లో రికార్డుగా నిలిచాడు.

## ఐసర్‌లో సైన్స్ అకాడమి సమావేశాలు



శ్రీకాళహస్తి, నవంబరు 13 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి సమీపంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ అండ్ టెక్నాలజీ రిసెర్చ్ విద్యాసంస్థల సారథ్యంలో పాతికేళ్ళ తరువాత విభజన ఆంధ్ర ప్రదేశ్‌లో ప్రతిష్టాత్మకంగా మొదటి సారి నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ అమిత్‌కుమార్ తెలిపారు. 25 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత ఏపిలో ప్రతిష్టాత్మక సైన్స్ అకాడమి సమావేశాలు ఆంధ్ర రాష్ట్రంలో నిర్వహించటం గర్వంగా ఉందన్నారు. ఐసర్ విద్యాసంస్థలో ఈ నెల 14 నుంచి 16 వరకు ఇండియన్ ఆకాడమీ ఆఫ్ సైన్స్ ఆఫ్ సైన్సెస్ 91వ వార్షికోత్సవం నిర్వహించుటకు అవకాశం లభించిందన్నారు. ఈ సమావేశాల ద్వారా సైన్స్ టెక్నాలజీ ఫలాలను సమాజానికి అందించే విధంగా కృషి జరుగుతుందని అమిత్ కుమార్ పత్రా వివరించారు. దేశ విదేశాల నుంచి 150 మంది శాస్త్రవేత్తలు ప్రొఫెసర్లు వస్తున్నారని వివరించారు. దేశ వ్యాప్తంగా సుమారు 1050 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశాల్లో సైన్స్ టెక్నాలజీ, ఎనర్జీ టెక్నాలజీ, మ్యానుఫ్యాక్చరింగ్ అంశాలకు సంబంధించి విస్తృత స్థాయి చర్చలు నిర్వహించి ఆధునిక టెక్నాలజీ విస్తృమైన చర్చలు నిర్వహించి ఆధునిక టెక్నాలజీ పరిశోధనలకు ఈ సమావేశాలు దోహదపడతాయని వివరించారు. ఈ మీడియా సమావేశంలో ఐసర్ రిజిస్ట్రార్ ఇందిర్‌ప్రీతిసింగ్ కోహ్లి, ప్రొఫెసర్లు ఎన్ఏఆర్ఎల్ డైరెక్టర్ అమిత్ కుమార్, ఎస్వి యూనివర్సిటి వైస్ ఛాన్సలర్ నరసింగారావు, తిరుపతి ఐఐటి ప్రొఫెసర్ అరుణ్, ఇతర ప్రొఫెసర్లు రాఘవన్, గోపాల్ రఘునందన్, హేమలత, బలరాం, ఇందిరా ప్రీతి, సిద్ది దత్త పాల్గొన్నారు.

## భార్యను హతమార్చిన భర్త

బెలుగుప్ప, నవంబరు 13 ప్రభాతవార్త: నిండు ప్రాణాన్ని బలి తీసుకున్న సంఘటన బెలుగుప్ప మండల కేంద్రంలో గురువారం సాయంకాలం 4 గంటల సమయంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బెలుగుప్ప మండల కేంద్రానికి చెందిన శాంతితో గుంతకల్లుకు చెందిన వ్యక్తి అంజినేయులు వివాహం చేసుకున్నాడు. వివాహం జరిగిన అప్పటి నుండి భార్య గ్రామమైన బెలుగుప్పలో స్థిరపడి జీవనం సాగిస్తున్నారు. ఆంజినేయులు లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. భార్య శాంతి అదే గ్రామానికి చెందిన వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుందన్న అనుమానంతో అప్పుడే డ్రైవింగ్ నుంచి వచ్చిన భర్త ఆంజినేయులు ఆవేశానికి లోనై గురువారం భార్య శాంతిని కొడవలితో దాడి చేయగా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో భర్త ఆంజినేయులు పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయినట్లు పోలీసులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని ఉరవకొండ సిఐ మహానంది, బెలుగుప్ప ఎస్ఐ జి.శివ, ట్రైనింగ్ ఎస్ఐ జి.మహేష్, పోలీసు సిబ్బంది పరిశీలించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. అతనికి ఒక కొడుకు, కూతురు ఉన్నారు.

## కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించాలి

### రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిపల్ ఆదేశం




ఏలూరు, నవంబరు 13 ప్రభాతవార్త: కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను గుర్తించి నివేదిక సమర్పించాలని రాష్ట్ర అటవీ శాఖ చీఫ్ ప్రిన్సిఫుల్ కన్జర్వేటర్ డా. పి.వి. చలపతిరావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశపుహాలులో రాష్ట్ర అటవీశాఖ అదనపు ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులతో కొల్లేరు అభయారణ్యం, సుప్రీం కోర్ట్ ఏర్పాటుచేసిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యంలో కొన్ని అంశాలపై నివేదికలు కోరిన అంశాలపై అధికారులతో చలపతిరావు సమీక్షించారు. ఈ సందర్భంగా చలపతిరావు మాట్లాడుతూ కొల్లేరు అభయారణ్యం సరిహద్దులను అభయారణ్యం రూపొందించినప్పుడు ఉన్న రికార్డులతో ప్రస్తుతం ఆధునిక లిడార్ సర్వే టెక్నాలజీ ద్వారా గుర్తించి నివేదికలు సమర్పించాలన్నారు. కొల్లేరు అభయారణ్య పరిధిలో జిరాయితీ, డి.ఫారం పట్టా భూములు వివరాలతో పాటు, ఇటీవల కొల్లేరు ప్రాంతంలో పర్యటించిన సుప్రీంకోర్ట్ నియమించిన కేంద్ర సాధికార కమిటీ కొల్లేరు అభయారణ్యంపై కొన్ని అంశాలపై నివేదికలు సమర్పించాల్సిందిగా ఆదేశించిందని, వాటిని సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి వాటిపై నివేదికలను వెంటనే సమర్పించాలని డా.చలపతి రావు అధికారులను ఆదేశించారు. కొల్లేరు ప్రాంతంలో నీటి నిర్వహణకు బాధ్యత వహించే నీటిపారుదల శాఖ కొల్లేరు సరస్సు ప్రాంతం వివరణాత్మక కాంటూర్ మ్యాప్‌లను అందించాలని ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్‌ను డా.చలపతిరావు ఆదేశించారు. ఉప్పుటేరు సరిహద్దులను గుర్తించి నివేదికలు సమర్పించాలని, దీనికరణంగా కొల్లేరుప్రాంతంలో వరదలను నియంత్రించేందుకు ఆక్రమణలపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్లు అభిషేక్ గౌడ, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా అటవీ శాఖాధికారి బి. విజయ, ఏలూరు జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఇరిగేషన్ శాఖ చీఫ్ ఇంజనీర్ శేషుబాబు, ఎస్ఈ దేవప్రకాష్, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, పంచాయతీరాజ్ ఎస్ఈ రమేష్, డిపిఓ అనురాధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాధ్‌బాబు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## శివయ్య సేవలో సినీనటి స్నేహ

శ్రీకాళహస్తి, నవంబరు 13 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురువారం సినీనటి స్నేహ కుటుంబ సభ్యులతో ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతు దోష నివారణ పూజలను జరిపించుకున్నారు. స్నేహకు ప్రోటోకాల్ఎ పిఆర్ఓ రవి దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో స్వాగతం పలికారు. ఆమె ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోవాలని కోరారు. వెంటనే సహస్రలింగేశ్వరుని ఆలయం వద్ద ఏర్పాటుచేసారు. వారికి వేదపండితులు రాహు కేతుదోష నివారణ పూజలు జరిపి స్వామి అమ్మవార్ల అంతరాలయం దర్శనాలు ఏర్పాటు చేసారు. మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం నాయుడు పర్యవేక్షించారు.

## బెజవాడలో మహిళ దారుణ హత్య

విజయవాడ కార్పొరేషన్, నవంబరు 13 ప్రభాతవార్త: బెజవాడలో భార్యాభర్తల మధ్య వివాదం భార్య హత్యకు దారితీసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యారావుపేట, విజయా టాకీస్ వద్ద ఓ ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తున్న సరస్వతిని ఆమె భర్తే కత్తితో దారుణంగా పొడిచి చంపాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భార్యాభర్తల మధ్య కొంత కాలం నుండి వివాదాలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో పగ పెంచుకున్న ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న భర్త విజయపాల్ విజయ్, భార్యాభర్తల మధ్య వివాదాల నేపథ్యంలో తన భార్య సరస్వతిని కత్తితో దారుణంగా పొడిచి చంపాడు. కోర్టులో తన భర్త అయిన విజయ్‌పై అతని భార్య సరస్వతి వివాదాల నేపథ్యంలో పలు కేసులు దాఖలు చేసినట్లు తెలియవచ్చింది. దానిని దృష్టిలో ఉంచుకున్న విజయ్ కసితో ఆమెను తుదముట్టించాలని ఆలోచనకు వచ్చి పథకం ప్రకారం ఆమెను కత్తితో పొడిచి హత్య చేసాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సూర్యారావుపేట సిఐ తెలిపారు.



## ఎసిబి పేరుతో సైబర్ నేరగాళ్ల ఫోన్

### రూ.3 లక్షలు పోగొట్టుకున్న సబ్ రిజిస్ట్రార్



మొగల్తూరు, నవంబరు 13 ప్రభాతవార్త: మొగల్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్‌గా విధులు నిర్వహిస్తున్న సబ్బితీ శ్రీనివాసు ఢిల్లీ ఎసిబి అధికారులు ముసుగులో మోస పోయారు. రాష్ట్రంలో ఇటీవల ఎసిబి ఏకకాలంలో 12 కార్యాలయాలలో ఇటీవల సోదాలు జరిపి కేసులు నమోదు చేశారు. దీనిని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. ఎసిబి అధికారులమని మీ ఆఫీసు నందు మెరుపు దాడి చేయకుండా ఉండాలంటే, రూ.3 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆందోళన చెందిన సబ్ రిజిస్టర్ శ్రీనివాస్, ఎసిబి అధికారులు అంటూ చెప్పిన సైబర్ నేరగాళ్ల ఫోన్ నెంబర్‌కు, ఫోన్ పే ద్వారా రూ.2 లక్షలు పంపారు. అంతటితో ఆగని సైబర్ నెరగాళ్లు మరో లక్ష రూపాయలు డిమాండ్ చేయడంతో అనుమానం వచ్చిన శ్రీనివాస్ ఎసిబి అధికారులను సంప్రదించగా తాము కాదని సమాధానమిచ్చారు. మోసపోయానని తెలుసుకున్న సబ్ రిజిస్టర్ శ్రీనివాస్ గురువారం మొగల్తూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎస్ఐ నాగలక్ష్మి కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎసిబి అంటూ వచ్చే ఫోన్ కాల్స్ నమ్మవద్దు

ఏలూరు, నవంబరు 13 ప్రభాతవార్త: చాట్రాయి మండలంలో "ఎసిబి అధికారుల పేరిట కొంతమంది నకిలీలు ఉద్యోగులకు ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు పత్రికలలో వచ్చిన వార్తలపై ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అవినీతి నిరోధక శాఖ డిఎస్పీ వి.సుబ్బరాజు స్పందించారు. ఇటువంటి నకిలీల ఫోన్ కాల్స్ నమ్మవద్దని, ఎసిబి అధికారులు ఆ విధంగా ఎప్పుడూ ఫోన్ చేయరన్నారు. ఎసిబి అధికారులమంటూ డబ్బులు డిమాండ్ చేస్తూ ఫోన్ కాల్స్ వస్తే వెంటనే అటువంటి సమాచారాన్ని ఎసిబి టోల్ ఫ్రీ నంబర్ (1064) లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సుబ్బరాజు చెప్పారు.

14-11pg10 12 GNT_14-11pg10.qxd 13/Nov/25 11:02 PM Page 1



## కుమామోటో మాస్టర్స్ క్వార్టర్ ఫైనల్స్‌కు లక్ష్య




**న్యూఢిల్లీ:** కుమామోటో మాస్టర్స్ 2025లో లక్ష్య సేన్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో ప్రత్యర్థిని చిత్తు చేసి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నాడు. లక్ష్య సింగపూర్‌కు చెందిన జాసన్ టెహ్‌ను వరుస గేమ్‌లలో ఓడించాడు. పాన్‌లోని కుమామోటో నగరంలో గురువారం జరిగిన కుమామోటో మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్‌లో భారత ఏస్ లక్ష్యసేన్ క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. అతను సింగపూర్‌కు చెందిన జియా హెంగ్ జాస్న్ టెహ్‌ను కేవలం 39 నిమిషాల వరుస గేమ్‌లో 21-13, 21-11 తేడాతో ఓడించి, బిడబ్ల్యూఎఫ్ వరల్డ్ టూర్‌లో వరుసగా రెండో క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. ఆట మధ్యలో విరామం రాకముందే స్కోర్లు 10-10తో సమంగా ఉండటంతో మ్యాచ్ చాలా దగ్గరగా ప్రారంభమైంది, కానీ తర్వాత లక్ష్య తదుపరి 14 పాయింట్లలో 11 పాయింట్లను గెలుచుకుని ఆటను తన ఖాతాలో వేసుకున్నాడు. రెండవ గేమ్‌లో భారత షట్లర్ ప్రారంభం నుండే తన దూకుడు ఆటతో ర్యాలీలపై ఆధిపత్యం చెలాయించడం ప్రారంభించాడు. మరియు హాఫ్ టైం ముగిసే సమయానికి 11-4తో భారీ ఆధిక్యాన్ని సాధించాడు. ఈ నెల 14న జరిగే చివరి 8వ రౌండ్‌లో అతను మాజీ ప్రపంచ ఛాంపియన్ సింగపూర్‌కు చెందిన లోహ్ కీన్ యూతో తలపడతాడు.




## న్యూజిలాండ్‌దే టి20 సిరీస్

### వెస్టిండీస్ 3-1 తేడాతో చిత్తు

**న్యూఢిల్లీ:** ఐదు టి20 సిరీస్‌లో వెస్టిండీస్ పై న్యూజిలాండ్ పై చేయి సాధించింది. దునెడిన్ వేదికగా చివరి ఐదో టి20 మ్యాచ్ గురువారం జరిగింది. ఇందులో 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్ గ్రాండ్ విక్టరీతో 1-3 తేడాతో న్యూజిలాండ్ సిరీస్ కైవసం చేసుకుంది. ఈ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ 18.4 ఓవర్లలో 140 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అద్భుతంగా రాణించిన న్యూజిలాండ్ దుమ్ము లేపింది. కేవలం 15.4 ఓవర్లలో రెండు వికెట్లు మాత్రమే నష్టపోయి 141 పరుగులకు ఆలౌట్ అయింది. జేకబ్ డఫీ 4 వికెట్లు తీసి విండీస్‌ను దెబ్బకొట్టాడు. మరో పేసర్ జిమ్మి నీషమ్ 2, జేమిసన్, బ్రేస్‌వెల్, సోధి, సాంట్నర్ తలో వికెట్ తీశారు. విండీస్ ఇన్నింగ్స్‌లో రోస్టన్ ఛేజ్ (38) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. చివర్లో రొమారియో షెపర్డ్ (36) బ్యాట్ ఝుళిపించలేకపోయి ఉంటే విండీస్ ఈ మాత్రం స్కోర్ కూడా చేయలేకపోయేది. వీరితో పాటు జేసన్ హోల్డర్ (20), రోవ్‌మన్ పావెల్ (11), షాయ్ హోప్ (11) మాత్రమే రెండంకెల స్కోరు చేయగలిగారు. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేధించేందుకు బరిలోకి దిగిన న్యూజిలాండ్ ఆడుతూపాడుతూ విజయతీరాలకు చేరింది. ఓపెనర్లు టిమ్ రాబిన్సన్ (45), డెవాన్ కాన్వే (47 నాటౌట్) రాణించడంతో 15.4 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. కివిస్ గెలుపులో రచిన్ రవీంద్ర (2), చాప్‌మన్ 21 నాటౌట్) కూడా తలో చేయి వేశారు. షెపర్డ్, స్ప్రింగర్‌కు తలో వికెట్ దక్కింది. ఈ సిరీస్‌లో విండిత్ తొలి మ్యాచ్‌లో గెలవగా, న్యూజిలాండ్ 2, 3, 5 టీ20లు గెలిచింది. వర్షం కారణంగా నాలుగో టీ20 రద్దయింది.

ఆట






## దక్షిణాఫ్రికాతో నేడే కీలక సమరం

### అమీ తుమీకి సిద్ధం.. రూట్ మార్చిన టీమిండియా

**న్యూఢిల్లీ:** సౌతాఫ్రికాతో రెండు టెస్ట్‌ల సిరీస్‌కు టీమిండియా సిద్ధమైంది. కోల్‌కతా వేదికగా ఈ నెల 14 నుంచి ప్రారంభం కానున్న తొలి టెస్ట్‌లో ఇరు జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యూటీసీ) 2025-27 సైకిల్‌లో భాగంగా జరుగుతున్న ఈ సిరీస్‌లో విజయమే లక్ష్యంగా ఇరు జట్లు సన్నద్ధమవుతున్నాయి. ఈ సిరీస్‌లో గెలిచిన జట్లకు డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మెరుగవనున్నాయి. అయితే తొలి మ్యాచ్‌కు ర్యాంక్ టర్నర్ వద్దని టీమిండియా మేనేజ్‌మెంట్ కోరినట్లు తెలుస్తోంది. గతేడాది సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో జరిగిన మూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా క్లీన్ స్వీప్‌అయ్యింది. భారత టెస్ట్‌క్రికెట్ చరిత్రలోనే సొంత గడ్డపై క్లీన్‌స్వీప్ కావడం ఇదే తొలిసారి. ఈమూడు టెస్ట్‌ల సిరీస్‌లో టీమిండియా ర్యాంక్ టర్నర్ పిచ్‌లపై ఆడలేకమూల్యం చెల్లించుకుంది. ఈ పరాజయంతో టీమిండియా డబ్ల్యూటీసీ 2025 ఫైనల్‌చేరే అవకాశాలను దెబ్బ తిన్నాయి. గతంలో స్పిన్‌తోనే టీమిండియా విజయాలు సాధించేది. కానీ గత రెండేళ్లుగా భారతబ్యాటర్లు స్పిన్ బౌలింగ్‌ను సమర్థవంతంగా ఎదుర్కో లేకపోతున్నారు. న్యూజిలాండ్ చేతిలో ఎదురైన పరాజయం నేపథ్యంలో టీమిండియా రూటు మార్చింది. పేస్‌తో పాటు కాస్త స్పిన్, బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉండే వికెట్లపై ఆడాలనుకుంటుంది. ఈ క్రమంలోనే తొలి టెస్ట్‌కుసమతూకమైన పిచ్‌ను సిద్ధంచేశారు. సాధారణంగా ఈడెన్ గార్డెన్స్‌లో ఆరంభంలో పిచ్ పేసర్లకు సహకరిస్తోంది. ఆ తర్వాత బ్యాటర్లకు అను కూలంగా మారుతుంది. మ్యాచ్ సాగుతున్నా కొద్దీ స్పిన్నర్లు ప్రభావం చూపిస్తారు. స్పిన్‌పిచ్‌లు సిద్ధం చేసినా తమకే అడ్వాంటేజ్‌గా మారుతుందని సౌతాఫ్రికా భావిస్తోంది. ఇటీవలే పాకిస్థాన్ పర్యటనలో ఆజట్టు 1-1తో రెండు టెస్ట్‌ల సిరీస్‌ను సమం చేసుకుంది. ఆ జట్టు స్పిన్ విభాగం బలంగా ఉంది. ఈ క్రమంలోనే సమతూకమైన పిచ్‌లను సిద్ధం చేసింది. ఇక భారత్ జట్టులో శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), పంత్ (వైస్ కెప్టెన్, వికెట్ కీపర్), యశస్వి జైశ్వాల్, కేఎల్ రాహుల్, సాయిసుదర్శన్, దేవ్‌దత్ పడిక్కల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, నితీశ్ కుమార్ రెడ్డి, సిరాజ్, కుల్‌దీప్ యాదవ్, ఆకాశ్ దీప్ ఉండే ఛాన్స్ ఉంది.

## చైనా ఓపెన్‌లో.. అనహత్ ఓటమి




**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్ స్క్వాష్, పిఎస్ఎ గోల్డ్ ఈవెంట్‌లో మహిళల జాతీయ ఛాంపియన్ భారత్ యువ క్రీడాకారిణి అనాహత్ సింగ్ ఓటమిపాలైంది. ఈజిప్టు ఎనిమిదో సీడ్, ప్రపంచ 15వ ర్యాంకర్ సనా ఇబ్రహీం చేతిలో 11-5, 6-11, 4-11, 7-11 తేడాతో పరాజయం చెంది. సిడ్నీలో గురువారం జరిగిన బోండి ఓపెన్ పిఎస్ఎ ఛాలెంజర్ ఈవెంట్‌లో, టాప్ సీడ్ రతికా సుతంథిర సీలన్ మొదటి రౌండ్‌లో ఆరాధన కస్తూరిరాజను 11-8, 11-3, 11-5తో, క్వార్టర్ ఫైనల్స్‌లో అనంతనా ప్రసెర్ట్రాటనకుల్ (థాయిలాండ్)ను 11-7, 11-3, 11-3తో ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. అంతకు ముందు జరిగిన ఈవెంట్‌లో అనాహత్ విజయంతో శుభారంభం చేయగా, స్వదేశీయులైన వేలవన్ సెంథిల్‌కుమార్, అభయ్ సింగ్ పురుషుల ప్రారంభ రౌండ్‌లో ఓడిపోయారు. ప్రపంచ ర్యాంక్‌లో 38వ స్థానంలో ఉన్న ఢిల్లీ టీనేజర్ అనహత్, పిఎస్ఎ గోల్డ్ ఈవెంట్ రౌండ్ ఆఫ్32లో ఈజిప్ట్‌కు చెందిన మెన్నా హమీద్‌ను 11-6, 11-8, 11-3 తేడాతో ఓడించింది. అభయ్ ఫ్రెంచ్ ప్రపంచ 17వ ర్యాంక్ బాప్టిస్ట్ మసోట్టి చేతిలో 11-8, 11-7, 11-4 తేడాతో ఓడిపోగా, సెంథిల్‌కుమార్ ఉన్నత ర్యాంక్‌లో ఉన్న ఈజిప్షియన్ మొహమ్మద్ అబౌల్‌ఘర్ చేతిలో 8-11, 12-14, 6-11 తేడాతో ఓడిపోయాడు. అంతకుముందు, అనహత్ కెనడియన్ ఓపెన్‌లో బాగా రాణించి, ఈ ఈవెంట్‌లో సెమీఫైనల్‌కు దూసుకెళ్లింది.

### ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో

## ఛాంపియన్‌గా సురేఖ

### మూడు టైటిళ్లతో తొలి ఆర్చర్‌గా రికార్డు

### దీపి-అభిషేక్ మిక్స్‌డ్ ఈవెంట్‌లో స్వర్ణం




**న్యూఢిల్లీ:** భారత్ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ ఆసియా ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో టైటిల్ సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. అలాగే దీపిశిఖ-అభిషేక్ వర్మ ద్వయం మిక్స్‌డ్ ఈవెంట్‌లో స్వర్ణంతో కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఇక జ్యోతి ఈ ఈవెంట్‌లో మూడు వ్యక్తిగత టైటిళ్లను గెలుచుకున్న మొదటి ఆర్చర్‌గా ఆమె నిలిచింది. ఇప్పటికే 2015, 2021లో రెండుసార్లు టైటిళ్లను దక్కించుకుంది. బంగ్లాదేశ్‌లోని ఢాకాలో గురువారం జరిగిన భారత మహిళల కాంపౌండ్ వ్యక్తిగత ఫైనల్లో జ్యోతి ప్రితికా ప్రదీప్‌ను 147-145 తేడాతో ఓడించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ఇది 2015 మరియు 2021లో విజయాల తర్వాత ఆసియా ఛాంపియన్‌షిప్‌లో జ్యోతికి ఇది మూడవ వ్యక్తిగత స్వర్ణం. అంతకుముందు ఆమె చైనీస్ తైపీకి చెందిన సియు చెన్‌ను ఓడించి ఫైనల్‌కు చేరుకుంది.నఇక ఉదయం సెషన్‌లో, భారత కాంపౌండ్ ఆర్చర్లు కూడా తమ మహిళల, మిక్స్‌డ్ టీమ్ టైటిళ్లను నిలబెట్టుకున్నారు. దీపిశిఖ, ప్రితికా ప్రదీప్, జ్యోతి త్రయం మహిళల జట్టు బంగారు పతకంతో రోజును ప్రారంభించి, దక్షిణ కొరియాను 236-234 తేడాతో ఓడించి తమ 2023 కిరీటాన్ని నిలుపుకుంది. ఆ తర్వాత దీపిశిఖ ఖాతాలో మరో స్వర్ణం చేరింది. దీపి అభిషేక్ వర్మతో కలిసి బంగ్లాదేశ్‌పై 153-150 తేడాతో విజయం సాధించి కాంపౌండ్ మిక్స్‌డ్ టీమ్ స్వర్ణాన్ని సాధించింది. అయితే పురుషుల జట్టు ఫైనల్‌లో కజకిస్తాన్ చేతిలో 229-230 తేడాతో ఓడిపోయి, ఒక్క పాయింట్ తేడాతో స్వర్ణ పతకం సాధించకపోవడంతో భారతదేశం హ్యాట్రిక్ పూర్తి చేయలేకపోయింది.

## ఒక్కరోజులోనే రూ.2290 పెరిగిన బంగారం!


### కిలో వెండి రూ.1.73 లక్షలు!




**న్యూఢిల్లీ, నవంబరు 13:** అమెరికాలో షట్‌డౌన్‌కు తెరపడటం, ఫండ్‌రేట్లు తగ్గుతున్న క్రమంలో డాలరుతో రూపాయి క్షీణత వంటివి బంగారం రేట్లపై ప్రభావం చూపిస్తున్నాయి. గురువారం బులియన్ మార్కెట్‌లో పదిగ్రాముల 24 కేరట్ల బంగారం 1,27,800కు చేరింది. 2290 రూపాయలు పెరిగినట్లు కనిపిస్తోంది. అలాగే 22 క్యారెట్ల బంగారం 2100 పెరిగి 1,17,150కి చేరుకుంటే 18 క్యారెట్ల బంగారం 1720 రూపాయలు పెరిగి 95,850కి చేరింది. ఇక అంతర్జాతీయ మార్కెట్లలో అయితే ఔన్స్ బంగారం ధరలు 4200 నుంచి 4210కి చేరింది. రానున్న కాలంలో 4800కి సైతం పెరిగే అవకాశం ఉందని బులియన్ ట్రేడర్లు చెపుతున్నారు. బంగారం తరహాలోనే వెండి ధరలు కూడా రికార్డుస్థాయికి చేరాయి. గురువారం వెండిధరలు కిలో ఒక్కింటికి పదివేలు పెరిగి 1.72 లక్షలకు చేరుకుంది. పదిగ్రాముల వెండిధరలు వెయ్యిరూపాయలు పెరిగి 17,200కి చేరింది. హైదరాబాద్‌లో కిలో వెండి రూ.1.73 లక్షలుగా కొనసాగింది. ఇప్పటికే బంగారం ఔన్స్ ఒక్కింటికి 4150 డాలర్లుక్రాస్ అయిందని, అలాగే వెండి కూడా ఔన్స్ ఒక్కింటికి 52 డాలర్లను క్రాస్‌చేసినట్లు నిపుణులు చెపుతున్నారు. గడచిన మూడురోజులుగా వెండి మార్కెట్‌లో ధరలు పెరుగుతూనే ఉన్నాయి. దక్షిణాదిమార్కెట్‌లోనే 1.73 లక్షలకు చేరింది.

## డాలర్ వర్సెస్ రూపాయి 88.68

**న్యూఢిల్లీ,నవంబరు 13:** డాలరుతో రూపాయి మారకం విలువలు ఆరు పైసలు క్షీణించి రూ.88.68గా నిలిచాయి. ఫండ్ మార్కెట్లనుంచి ఎక్కువ విత్‌డ్రాచేసుకోవడం వల్ల క్షీణత మరింతపెరిగిందని నిపుణుల అంచనా. అలాగే స్థానిక దిగుమతిదారులు, చమురు కంపెనీలు, ఎగుమతి దారులకు ఎక్కువ డాలర్లు అవసరం పడటం చెల్లింపులు డాలర్లలోనే చేయడంతో అమెరికా కరెన్సీ శక్తివంతం అయింది. విదేశీ ట్రేడర్లు అంచనాలప్రకారం ముడిచమురుధరలు తగ్గడంతో దిగుమతులు పెరిగి చెల్లింపులు డాలర్లలోనే చేయాల్సి వచ్చిందని చెపుతున్నారు. అలాగే భారత్ అమెరికాలమధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు కూడా రూపాయి క్షీణతపై ప్రభావం చూపిస్తున్నాయి. ఇంటర్‌బ్యాంకు విదేశీ కరెన్సీ ఎక్స్ఛేంజి కౌంటర్లలో రూపాయి డాలరుకు 88.66గా నడిచింది. ఇంట్రాడేలో 88.63వరకూ వెళ్లి ఒకదశలో 88.73 రూపాయలకు పడిపోయింది. చివరకు ట్రేడింగ్ ముగిసేనాటికి 88.68 రూపాయలుగా కనిపించింది. ముందు రోజు రూపాయి 12 పైసలు క్షీణించి 88.62గా కొనసాగినసంగతి తెలిసిందే. రానున్న కాలంలో రూపాయి 88.40 నుంచి 89వరకూ కొనసాగవచ్చని షేర్‌ఖాన్ మిరాయ్ అసెట్ పరిశోధకులు అనూజ్‌చైదరి తెలిపారు. ఇక బ్రెంట్ ముడిచమురు కూడా 0.29శాతం క్షీణించి 99.20 రూపాయలుగా ఉంది. 43 రోజుల షట్‌డౌన్‌కు తెరపడటంతో కొంతమేర ముడిచమురుధరలు పెరిగాయి. అదే ఫ్యూచర్‌ట్రేడింగ్‌లో బ్యారెల్‌కు 62.58 డాలర్లుగా నమోదయింది.




## ఎంట్రీ లెవెల్‌ప్లాన్‌ను నిలిపివేసిన ఎయిర్‌టెల్!

**ముంబయి, నవంబరు 13:** దేశీయంగా రెండో అతిపెద్ద టెల్కో ఎయిర్‌టెల్ తన ప్రీపెయిడ్ టారిఫ్ ప్లాన్లలో మార్పులు చేసింది. సంస్థ రూ.189ప్లాను పూర్తిగా నిలిపివేసి షాక్ ఇచ్చింది. ఈప్లాన్ స్థానంలో రూ.199 విలువైన కొత్త ప్లాన్‌ని ఎంట్రీ లెవల్ ఆఫర్‌గా ప్రకటించింది. ఈ ప్యాక్‌లో వినియోగదారులకు అపరిమిత వాయిస్ కాలింగ్ సౌకర్యంతో పాటు ఎస్ఎంఎస్ బెనిఫిట్స్‌కూడా లభిస్తాయి. మునుపటి రూ.189 ప్లాన్ 21 రోజుల వ్యాలిడిటీతో అందించేది. అందులో వన్ జీబీ మొబైల్‌డేటా, 300 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత లోకల్, ఎస్‌టీడీ, రోమింగ్ కాల్స్ సౌకర్యం ఉండేది. ఇక కొత్త రూ.199 ప్లాన్‌లో 28 రోజుల వ్యాలిడిటీ లభిస్తుంది. ఈ ప్లాన్ ప్రధానంగా తక్కువగా ఇంటర్‌నెట్ ఉపయోగించే కస్టమర్లను దృష్టిలో ఉంచుకుని రూపొందించింది.

ఇందులో రోజుకు 100 ఎస్ఎంఎస్‌లు, అపరిమిత కాలింగ్ సౌకర్యం, మొత్తం 2 జీబీ మొబైల్ డేటా అందివ్వనున్నది. డేటా లిమిట్ పూర్తయిన తర్వాత ప్రతీ ఎంబీకి రూ.0.5 చొప్పున అదనంగా ఛార్జ్‌వర్తిస్తుంది. ఆతర్వాత అందుబాటులో ఉన్న ప్లాన్ ధర రూ.219. ఇటీవలి కాలంలో టెలికాం రంగంలో ధరల పెరుగుదల నేపథ్యంలో ఎయిర్‌టెల్ ఈ మార్పులను తీసుకువచ్చింది.

## లాభాల్లోనే ముగిసిన స్టాక్ మార్కెట్లు!

### మెటల్, రియాల్టీ, ఫార్మాల షేర్ల ర్యాలీ



**ముంబయి, నవంబరు 13:** దేశీయ ఈక్విటీ సూచీలు గురువారం సానుకూల ధోరణుల్లోనే ముగిసాయి. వరుసగా నాలుగో రోజు కూడా లాభాల్లోనే ముగిసాయి. రిటైల్ ద్రవ్యోల్బణం 0.25 శాతానికి దిగిరావడం ట్రేడర్లకు కలిసొచ్చింది. అమెరికా భారత్‌ల మధ్య ట్రేడ్‌డీల్ కొలిక్కి వచ్చేస్తోందన్న వార్తలు ఇందుకు దోహదం చేసాయి. అలాగే బీహార్‌పై ఎన్డీయే ఎగ్జిట్‌పోల్స్ కూడా కొంతమార్కెట్లకు ఊతం ఇచ్చాయి. నిఫ్టీ 25,850 మార్కువద్ద సెటిల్ అయింది. మెటల్ రియాల్టీ,ఫార్మా షేర్లు మద్దతిస్తే పిఎస్‌యు బ్యాంకు, మీడియా, ఐటిరంగాలషేర్లు క్షీణించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 12.16పాయింట్లుపెరిగి 84,478.67 పాయింట్లవద్ద స్థిరపడింది. నిఫ్టీ 50సూచీ 3.35 పాయింట్లు పెరిగి 25,870.15 పాయింట్లవద్ద స్థిరపడినట్లు గణాంకాలు చెపుతున్నాయి. నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1.51 శాతం,నిఫ్టీ 1.151 శాతం చొప్పున పెరిగామి. బిఎస్ఇ మిడ్‌క్యాప్ సూచీ 0.34 శాతం, స్మాల్‌క్యాప్‌సూచీ 0.30శాతం చొప్పున క్షీణించాయి. బిఎస్ఇలో 1844 కంపెనీల షేర్లు లాభాల్లో ర్యాలీతీస్తే 2382 షేర్లు క్షీణించాయి. 154 కంపెనీల షేర్లుస్థిరంగాఉన్నాయి. నిఫ్టీలో మెటల్‌సూచీ లాభపడింది. హిందూస్థాన్ జింక్ 2.8శాతం, హిందాల్కో 2.26శాం, వేదాంత 1.77శాతం, జిందాల్ స్టెయిన్‌లెస్ 1.61 శాతం, వెల్‌స్పన్ కార్ప్ 1,.6శాతం, జిందాల్ స్టీల్ 0.79శాతం, నేషనల్ అల్యూమినియం కంపెనీ 0.67శాతం సెయిల్ 0.56శాతం, జెఎస్‌డబ్ల్యుస్టీల్ 0.3శాతం, ఎన్ఎండిసి 0.3శాతం చొప్పున పెరిగాయి. ఇక పోగా ల్లాయిడ్స్ మెటల్స్ అండ్ ఎనర్జీ 3.37శాతం, ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ 1.7శాతం, టాటా స్టీల్ 0.97శాతం దిగువన ముగిసాయి. యూరోపియన్ స్టాక్స్ లాభాల్లోనే ముగిసాయి. ఆసియా మార్కెట్లు కూడా ప్రభుత్వ షట్‌డౌన్ ముగియడంతో భారీ లాభాలతో కదలాడాయి. వాల్‌స్ట్రీట్‌లో డౌజోన్స్ పారిశ్రామిక సగటు రికార్డుస్థాయికి చేరింది. ఎస్‌అండ్‌పి 500 కూడా నిలకడగా ముగిస్తే నాస్‌డాక్ కాంపోజిట్ 0.26శాతం క్షీణించింది.

## ఎగుమతిదారుల కోసం 500 కోట్ల డాలర్ల రిలీఫ్ ప్యాకేజి!

**న్యూఢిల్లీ, నవంబరు 13:** అమెరికా సుంకాల భారం పడుతున్న ఎగుమతి దారులను ఆదుకునేందుకుగాను భారత్ 500 కోట్ల డాలర్ల రిలీఫ్ ప్యాకేజిని కేటాయించింది. ప్రస్తుతం నడుస్తున్న వాణిజ్య ఆంక్షలు, ఒప్పందం కొలిక్కి రాకపోవడం వంటి వాటితో అమెరికా ఎగుమతులపై ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొంటున్న సంగతి తెలిసిందే. ఇందుకోసం ఎలాంటి సెక్యూరిటీ లేని రుణాలను 2.3 బిలియన్ డాలర్లవరకూ కేటాయించాల నిర్ణయించింది. అదనంగా మరో మూడు బిలియన్ డాలర్లు ఆరేళ్ల పాటు ఎగుమతిదారులకు అందిస్తుంది. వారికి ఆర్థికసాయం, ఎగుమతులు క్రమబద్ధీకరించడం, లాజిస్టిక్ నెట్‌వర్క్ పటిష్టం చేయడానికి ఈ నిధులు ఉపయోగించుకుంటాయి.

భారత్ ఎగుమతులు లక్షకోట్ల డాలర్ల లక్ష్యానికి అనుగుణంగానే ఎగుమ తులను మరింతగా ప్రోత్సహించేందుకు ఈచర్యలు చేపట్టింది. సుంకాలు విధించిన తర్వాత భారత్‌నుంచి అమెరికాకు ఎగుమ తులు 12శాతం తగ్గిపోయాయి. టెక్స్ టైల్స్, తోళ్లు,పాదరక్షలు, జెమ్స్ జ్యూయె లరీ వంటివి మరింతగా ఒత్తిడికి లోనయ్యాయి. ఈ దశాబ్దం చివరినాటికి లక్ష కోట్ల డాలర్ల ఎగుమతులుచేయాలన్న లక్ష్యం భారత్ వాణిజ్యశాఖపై ఉంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14